

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా. అన్నమయ్య జిల్లా : సంపుటి : 11 సంచిక : 272 గురువారం 01 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar

రబీ పంటల కనీస మద్దతు ధరలు పెంపు

- కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం
- మద్దతు ధర పెంచాక రూ.2,610కు చేరిన క్వింటా గోధుమలు
- దిల్లీలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు
- దిల్లీ ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ఏఐ సాయం తీసుకుంటామన్న అశ్వినీ వైష్ణవ్



రష్యా సైన్యంలో చేరొద్దు.. అది చాలా ప్రమాదకరం!

- భారతీయులకు కేంద్రం తీవ్ర హెచ్చరిక
- డబ్బు ఆశతో ప్రమాదకర మార్గంలో వెళ్లొద్దని సూచన
- పౌరసత్వం వదులుకుని మరీ కొందరు సైన్యంలో చేరుతున్నారని ఆందోళన
- ఇప్పటివరకు 139 మందిని సురక్షితంగా వెనక్కి రప్పించినట్లు వెల్లడి
- మిగిలిన వారిని రప్పించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి





ప్రపంచ శాంతిపైనా ఫోకస్!

- ట్రంప్- మోదీ ఫోన్ సంభాషణ
- వాణిజ్యం నుంచి రక్షణ వరకు కీలక అంశాలపై చర్చ
- ఫోన్‌లో మాట్లాడుకున్న భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
- ద్వైపాక్షిక సహకారం, వాణిజ్య అంశాలపై సమీక్ష
- అంతర్జాతీయ పరిణామాలు, ప్రపంచ శాంతి భద్రతలపైనా చర్చలు!



యువత మార్పు కోరుకుంటోంది

- యువతకు ఉద్యోగాలే తొలి లక్ష్యం
- క్వాంటమ్ నుంచి ఉద్యోగాల వరకు.. ఏపీ భవిష్యత్‌పై లోకేశ్ కీలక వ్యాఖ్యలు
- 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యమన్న మంత్రి లోకేశ్
- డీఎస్సీపై ఆరోపణలను కొట్టివేసిన లోకేశ్
- అమరావతిలో 156 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ ఏర్పాటు ప్రస్తావన
- పెట్టుబడులకు 3ఎస్ విధానం అనుసరిస్తున్నామని వివరణ

అమరావతి

యువతకు ఉద్యోగాల కల్పనే తమ ప్రభుత్వ ప్రధాన ఎజెండా అని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. కొచ్చిలో జరిగిన ఇండి యా టుడే కాంక్లేవ్ సౌత్--2026లో సీనియర్ జర్నలిస్టు, ఇండియా టుడే కన్సల్టింగ్ ఎడిటర్ రాజ్‌దీప్ సర్దేశాయ్‌తో జరిగిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. యువత తమను అడుగుతున్నది ఒక్కటేనని.. మరిన్ని ఉద్యోగాలు కల్పించాలని కోరుకుంటున్నారని లోకేశ్ చెప్పారు. అందుకే ప్రభుత్వం 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. విద్యా పాఠ్యాంశాలను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా- మిగతా3లో

పేదలందరూ ఆనందంగా ఉంటే అదే

నిజమైన అభివృద్ధి



- పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడం స్వర్ణాంధ్ర సాధనకు తొలి మెట్టు
- అలాంటి అభివృద్ధి సాధించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- ప్రతి పేదవారికీ గృహకల్పనతో శాశ్వత భద్రత కల్పించడాన్ని బాధ్యతగా తీసుకున్నాం
- డబుల్ ఇంజిన్ సర్కార్‌తో జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తున్నాం
- "ఇంటిపట్టా అనేది పేద ప్రజల దశాబ్దాల కల

అమరావతి

సంక్షేమం, అభివృద్ధి, సంపద సృష్టి, నిరంతరం జరగాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పెట్టుబడులు తెచ్చి యువతకు ఉపాధి కల్పిస్తున్నామని చెప్పారు. ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నామని పంటలకు నీళ్లు ఇస్తున్నామని తెలిపారు. రాయలసీమ హార్టీకల్చర్ హబ్‌కు రూ.లక్ష కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో ఏర్పాటు చేసిన 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని మాట్లాడారు. అంతకుముందు చంద్రబాబు వేదికపై ఏర్పాటు చేసిన స్టేజ్‌పై నడిచి ప్రజలకు అభివాదం చేశారు. స్టేజ్‌పై సీఎం వెంట మంత్రులు సత్యకుమార్, మనోహర్ ఉన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో - మిగతా3లో



ఎన్నికల సంఘం పనితీరుకు నిరసనగా 2న 'జైల్ భరో'

- అభిజిత్ దిప్కే పిలుపు
- జైల్ భరో ఆందోళన నిరసన కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీలు పాల్గొనాలని దీప్కే విజ్ఞప్తి
- అక్టోబర్ 4న తాక్రే సోదరుల భారీ మార్చ్

సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనలో ఏపీని ఆదర్శంగా నిలపడమే

ప్రభుత్వ లక్ష్యం

- పేదలకు గరిష్ఠ ప్రయోజనం.. పాలనపై సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు
- సంక్షేమ పథకాల కన్వర్జెన్స్‌తో పేదలకు గరిష్ఠ ప్రయోజనం చేకూర్చాలని సీఎం ఆదేశం
- ప్రజాప్రతినిధులు, ఉద్యోగులకు ఐఐఎం, ఐఐటీల్లో శిక్షణ ఇచ్చే అంశంపై పరిశీలన
- పీ4 కార్యక్రమం పర్యవేక్షణకు సోషల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ తరహా వ్యవస్థ ఏర్పాటు
- అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలని సూచన



అమరావతి

రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను సమన్వయం చేయడం ద్వారా పేదలకు గరిష్ఠ ప్రయోజనం చేకూరేలా చూడాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పాలనలో నాణ్యత, పారదర్శకతను పెంపొందించేందుకు ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రజాప్రతినిధులకు కూడా ఐఐఎం, ఐఐటీల వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో శిక్షణ ఇప్పించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. బుధవారం 'పేదల సేవలో - సంక్షేమ కార్యక్ర మాల కన్వర్జెన్స్' అనే అంశంపై మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతి నిధులు, జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన - మిగతా3లో



ఈసీపై 'ఇండియా' కూటమి సమరశంఖం

- దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపు
- అక్టోబర్2 నుంచి 'సేవ్ డెమోక్రసీ' యాత్ర
- సీఈసీ రాజీనామా చేయాలని నేతల డిమాండ్
- ఉద్యమ కార్యాచరణను ఖరారు చేసిన ఇండీ కూటమి
- అక్టోబర్ 6న ఈసీ కార్యాలయం వరకు విపక్ష ఎంపీల ప్రదర్శన
- సర్ ప్రక్రియకు ముందున్న ఓటర్ల జాబితానే పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేసిన కూటమి

ఏపీలో సర్ గడువు పొడిగింపు


అధికారులకు కీలక ఆదేశాలు

అక్టోబర్ 10 వరకు అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం

అక్టోబర్ 16న తుది ఓటర్ల జాబితా ప్రచురణ

అర్హులైన ఏ ఒక్క ఓటరు మిగిలిపోకూడదనే ఈ నిర్ణయం

కొత్త తేదీలపై విస్తృత ప్రచారం చేయాలని అధికారులకు ఆదేశం



అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) కార్యక్రమ గడువును భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మరోసారి పొడిగించింది. తాజా ఉత్తర్వుల ప్రకారం, తుది ఓటర్ల జాబితాను 2026 అక్టోబర్ 16న ప్రచురించనున్నారు. గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ ప్రక్రియ అక్టోబర్ 9న పూర్తి కావాల్సి ఉండగా, తాజాగా మరో వారం పాటు గడువు పెంచడం గమనార్హం. కొత్త షెడ్యూల్ ప్రకారం, ఓటర్ల జాబితాపై అందిన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కార గడువును అక్టోబర్ 10 వరకు పొడిగించారు. ఈ గడువులోగా వచ్చిన అన్ని దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఈసీ ఆదేశించింది. - మిగతా3లో

పేదలందరూ ఆనందంగా ఉంటే అదే నిజమైన అభివృద్ధి



-మొదటిపేజీ తరువాయి

జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తున్నామని చెప్పారు. ఇవాళ 26,401 మందికి పట్టాలు ఇస్తున్నట్లు వివరించారు. ఇటీవల విశాఖలో, మంగళగిరిలో ఇళ్లపట్టాలు ఇచ్చామని అన్నారు. మొత్తం 60 వేల మందికి పట్టాలు ఇచ్చామని, దీని విలువ సుమారు రూ.52 వేల కోట్లని వెల్లడించారు. తద్వారా ఒక్కొక్కరికీ సగటున రూ.50 లక్షల నుంచి రూ.కోటి లబ్ధి చేకూర్చామని వివరించారు.

“ఇంటిపట్టా అనేది పేద ప్రజల దశాబ్దాల కల. ఇంటిపట్టాల కోసం కొందరు 40, 50 ఏళ్లపాటు ఎదురుచూశారు. గతంలో ఎందరో ప్రయత్నాలు చేసినా పట్టాలు మాత్రం ఇవ్వలేదు.707 ఎకరాల్లో ఉన్న స్థలాలకు ఇంటి పట్టాలిస్తున్నాం. వారసత్వంగా వస్తున్న మీ ఇంటిని అమ్ముకోవద్దు. సొంతింట్లో, భద్రంగా ఉండాలనేది ప్రతి పేదవాడి చిరకాల కోరిక. ఇంటిపట్టాల విషయంలో 120 ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపాం. ఇవాళ పేదల ఆత్మగౌరవానికి పట్టాభిషేకం జరుగుతోంది. పేదవాళ్లు ఆనందంగా ఉండటమే నిజమైన అభివృద్ధి.అభ్యంతరం లేని ప్రతిచోటా పేదలకు ఇళ్లపట్టాలు ఇస్తున్నాం. పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడం స్వర్ణాంధ్ర సాధనకు తొలి మెట్టు. పేదలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే మూడు పార్టీలు కలిశాం. గత ప్రభుత్వ పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం. ప్రతి ఒక్కరికీ న్యాయం చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిది. “

‘కొందరు నేతలు మీ భవిష్యత్?తో ఆటలు ఆడుకున్నారు. గత సర్కార్ భూ సర్వే పేరుతో ప్రతి ఊరిలో వివాదాలు సృష్టించింది. మీ ఆస్తులపై, మీ పాస్‌బుక్‌లపై వారి బొమ్మలు వేసుకున్నారు. మేం మాత్రం ప్రభుత్వ రాజముద్రతో పట్టాలు ఇస్తున్నాం. గొడ్డలి పార్టీ ఇంటిపట్టాలు ఇవ్వవద్దని అంటోంది. నేను ఏ పార్టీకీ భయపడను. ఇంటిపట్టాలు ఇస్తూనే ఉంటాం. వైఎస్సార్సీపీ పాలనకు, కూటమి ప్రభుత్వ పాలనకు తేడా గమనించాలని’ చంద్రబాబు పేర్కొన్నారు.

పట్టిసీమ కట్టకుండా వైఎస్సార్సీపీ నేతలు అడ్డుపడ్డారని చంద్రబాబు విమర్శించారు. ఎవరు అడ్డపడినా, ఎన్ని ఇబ్బందులు పెట్టినా పట్టిసీమ పూర్తి చేశామన్నారు. పట్టిసీమతో 50 టీఎంసీల నీరు కృష్ణా డెల్టా, విజయవాడకు ఇచ్చామని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా 75 టీఎంసీల నీరు సముద్రంలోకి పోతున్నాయని తెలిపారు. వచ్చే మార్చి నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని స్పష్టం చేశారు. పోలవరం కుడికాలువ ద్వారా త్వరలోనే నీళ్లు ఇస్తామని అన్నారు. మనం బాగుండాలి, పొరుగువాళ్లు కూడా బాగుండాలని కోరుకుంటామని చెప్పారు. గోదావరి-కావేరి అనుసంధానం జరిగితే దక్షిణాదిలో నీటికి కొరతే ఉండదని చంద్రబాబు వెల్లడించారు.

‘వైకుంఠపురం, చోడవరం బ్యారేజ్‌లు వస్తాయి. ఈ బ్యారేజ్‌లు పూర్తయితే విజయవాడకు తాగునీటి ఇబ్బందే ఉండదు. రైల్వే బ్రిడ్జి, ప్రకాశం బ్యారేజ్ మధ్య మరో వంతెన వస్తుంది. ఒక్క కియా ప్రాజెక్టు అనంతపురం జిల్లాలో అనేక మార్పులు తెచ్చింది. వెలిగొండ ప్రాజెక్టు మార్కాపురం జిల్లాలో మార్పులు తెస్తోంది. అల్లూరి ఎయిర్‌పోర్ట్ విజయనగరం జిల్లా అభివృద్ధికి తోడ్పడుతోంది. అనేక కష్టాలు అధిగమించి వికాసం వైపు అడుగులు వేస్తున్నాం. వచ్చే పాతికేళ్లలో మనం వేసే ప్రతి అడుగూ చాలా కీలకం. స్వర్ణాంధ్ర సాధనలో మాకు ప్రజల మద్దతు కావాలి. ప్రజల జీవితాల్లో వెలుగులు తెచ్చేందుకు కష్టపడతాం. మా ప్రభుత్వ కార్యక్రమాలు చూడాలని, అండగా నిలవాలని’ చంద్రబాబు కోరారు.

“ప్రతి లబ్ధిదారుడికీ ఒకటో తేదీనే పింఛన్ ఇస్తున్నాం. స్త్రీశక్తి కింద మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. మా మహిళల కోసం భవిష్యత్?లో ఏసీ బస్సులే కొంటాం. గత సర్కార్ కరెంట్ ఛార్జీలు పెంచి, పేదలపై భారం వేసింది. మేం వచ్చాక మూడేళ్లుగా కరెంట్ ఛార్జీలు పెంచలేదు. అన్న క్యాంటీన్ ద్వారా రూ.5కే పేదవాడికి భోజనం పెడుతున్నాం. పేదవాడు ఆకలితో ఉండకూడదనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ప్రజల ఖర్చులు తగ్గాలి, ఆదాయం పెరగాలి. పీ-4 విధానం తెచ్చాం, పేదలను దత్తత తీసుకునేలా చేశాం.”

అమరావతికి ఘనమైన చరిత్ర ఉందని చంద్రబాబు వివరించారు. ఇందుకోసం రైతులు భూములు త్యాగం చేశారని గుర్తుచేశారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఎన్నో రకాలుగా అమరావతిని అడ్డుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ‘అమరావతి అన్నారు, విశాఖ అన్నారు, ఇప్పుడు మావిగన్ అంటున్నారని’ మండిపడ్డారు. ఎవరెన్ని కుట్రలు చేసిన రాజధాని అభివృద్ధిని అడ్డుకోలేరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు, తదితరులు పాల్గొన్నారు. అంటున్నారని’ మండిపడ్డారు. ఎవరెన్ని కుట్రలు చేసిన రాజధాని అభివృద్ధిని అడ్డుకోలేరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనలో ఏపీని ఆదర్శంగా నిలపడమే ప్రభుత్వ లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

జూమ్ వేదికగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రతి పేద కుటుంబానికి సగటున 4 నుంచి 5 పథకాలు అందుతున్నాయని, స్త్రీశక్తి, తల్లికి వందనం, దీపం వంటి పథకాలన్నింటినీ సమన్వయం చేసి లబ్ధిదారులకు మరింత అండగా నిలవాలని సూచించారు. పేదరికం, ఆర్థిక అసమానతలు లేని నియోజకవర్గాలను తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేయాలని స్పష్టం చేశారు. పీ4 (ప్రజలు-ప్రభుత్వం-ప్రైవేటు భాగస్వామ్యం) మోడల్ అమలు తీరును నిరంతరం పర్యవేక్షించాలని, ఇందుకోసం సోషల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ తరహా వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రంలో ఇప్పటికే 11 లక్షల బంగారు కుటుంబాలకు మార్గదర్శకులు పీ4 కార్యక్రమం కింద చేయూతనిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. పాలనలో సాంకేతికతను జోడించడం ద్వారా పౌర సేవలను మరింత సులభతరం చేయవచ్చని సీఎం పేర్కొన్నారు. సేవలను సమర్థంగా అందించడం ద్వారా ప్రభుత్వంపై ప్రజల్లో సానుకూల దృక్పథం (పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్) పెరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధులతో పాటు ప్రతి ఉద్యోగికి కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కలెక్టర్లు, సోడల్ అధికారులు క్షేత్రస్థాయిలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని, తమ ప్రభుత్వం పొలిటికల్ గవర్నెన్స్‌కే అత్యంత ప్రాధాన్యమిస్తుందని స్పష్టం చేశారు.

డ్వాక్రా మహిళల ఆర్థిక అభ్యున్నతి కోసం ‘స్వయం బ్రాండ్’ను ప్రోత్సహిస్తున్నామని, మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి వివరించారు. పల్లె పండుగ-3.0 ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఆస్తులు కల్పించబడతాయని, అభివృద్ధి పనుల్లో నాణ్యత, పారదర్శకత తప్పనిసరి అని ఆదేశించారు. ఏటా అక్టోబర్ 2వ తేదీన రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో ‘స్వచ్ఛాంధ్ర అవార్డులు’ ప్రదానం చేయనున్నట్లు ప్రకటించారు. ద్రవ్యోల్బణ భారం ప్రజలపై పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, రైతు బజార్లలో తక్కువ ధరకు ఉల్లిని అందుబాటులోకి తెచ్చామని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనలో ఆంధ్రప్రదేశ్‌ను దేశానికే ఆదర్శంగా నిలపడమే తమ అంతిమ లక్ష్యమని, ఇందుకోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా కృషి చేయాలని సీఎం పిలుపునిచ్చారు.

యువత మార్పు కోరుకుంటోంది

-మొదటిపేజీ తరువాయి

మారుస్తున్నామని, వివిధ రంగాల్లో పెట్టుబడులు తీసుకొచ్చి ఉద్యోగ అవకాశాలు పెంచుతున్నామని చెప్పారు.

జెన్-జీ మార్పు కోరుకుంటోంది

కులం, మతం, ప్రాంతంతో సంబంధం లేకుండా యువతలో కొత్త మార్పు కనిపిస్తోందని లోకేశ్ అన్నారు. వ్యవస్థలో మార్పులు రావాలని కోరుకుంటున్న యువత ఒక వర్గంగా ముందుకు వస్తోందని చెప్పారు. యువతతో కలిసి సమస్యలకు పరిష్కారాలు వెతకడం తనకు ఉత్సాహాన్నిస్తోందన్నారు.

డీఎస్సీపై ఆరోపణలు.. సర్టిఫికెట్లపై క్లారిటీ

ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ పరీక్షను పారదర్శకంగా నిర్వహించామని లోకేశ్ తెలిపారు. క్రీడా కోటాలో ఎంపికైన విద్యార్థులకు సంబంధించిన సర్టిఫికెట్లు గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రులు, ఎమ్మెల్యేలే జారీ చేశారని చెప్పారు. ఈ అంశంపై కోర్టు, సీబీఐ దర్యాప్తు కోరినా.. కోర్టు ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు.

అమరావతిలో 156 బిట్ క్వాంటమ్ కంప్యూటర్

క్వాంటమ్ టెక్నాలజీ ఊహ కాదని.. ఇది నెక్స్ట్ జనరేషన్ టెక్నాలజీ అని లోకేశ్ అన్నారు. తొలి 156 బిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను అమరావతిలో ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. పరిశోధనలు, మెటీరియల్ సైన్స్, క్రయోజెనిక్ టెక్నాలజీ వంటి రంగాల్లో పని చేస్తూ క్వాంటమ్ ఎకోసిస్టమ్‌ను నిర్మించాలనుకుంటున్నామని చెప్పారు.

విద్యా వ్యవస్థలో సమూల మార్పులు

విద్యా వ్యవస్థ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మారాలని లోకేశ్ అన్నారు. గత రెండేళ్లలో 16 వేల మంది ఉపాధ్యాయులను నియమించామని తెలిపారు. ఏఐ నుంచి క్వాంటమ్ వరకు భవిష్యత్ టెక్నాలజీలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. విద్యా వ్యవస్థలో సంస్కరణలకు కనీసం దశాబ్ద కాలం పడుతుందని పేర్కొన్నారు.

పెట్టుబడులకు ‘3ఎస్’ మంత్రం

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు తీసుకొచ్చేందుకు స్పీడ్, సర్వీస్, స్టెబిలిటీ అనే 3ఎస్ విధానాన్ని అనుసరిస్తున్నామని లోకేశ్ చెప్పారు. ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇవ్వడం, వాటి పురోగతిని ఎప్పటికప్పుడు పెట్టుబడిదారులకు తెలియజేయడం, ప్రభుత్వాలు మారినా విధానాల్లో స్థిరత్వం ఉండేలా చూడటం తమ విధానమన్నారు. వ్యవసాయం నుంచి క్వాంటమ్ వరకు 23 క్లస్టర్లలో పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.

ఏపీలో సర్ గడువు పొడిగింపు..

-మొదటిపేజీ తరువాయి

పెండింగ్‌లో ఉన్న విచారణలు (హియరింగ్‌లు), ముఖ్యంగా నో-మ్యాపింగ్, లాజికల్ డిస్క్రిపెన్సీ కేసులు, ఫారం 6, 7, 8 దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా జాబితాలో నమోదు కాకుండా మిగిలిపోకూడదనే లక్ష్యంతో ఈ పొడిగింపు ఇచ్చినట్లు పేర్కొంది. కాగా, 2026 జులై 31న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించిన విషయం తెలిసిందే. మారిన తేదీల వివరాలను గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలకు లిఖితపూర్వకంగా తెలియజేయాలని, మీడియా ద్వారా ప్రజలకు విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఈసీ అధికారులను సూచించింది. ఆంధ్రప్రదేశ్‌తో పాటు మేఘాలయ వంటి ఇతర రాష్ట్రాల్లో కూడా ఓటర్ల జాబితా సవరణ గడువును కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించింది.

10 నెలల ముందే వీఆర్ఎస్


తిరుపతి : ఏపీఎస్ఆర్టీసీలో ప్రభుత్వ అధికారి వీఆర్ఎస్ (స్వచ్ఛంద పదవీ విరమణ) కోసం దరఖాస్తు చేయం ఆసక్తికరంగా మారింది. ఏపీఎస్ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలో ఆపరేషన్స్ విభాగం ఈడీ రాఘవకుమార్ వీఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఆయన మరో 10 నెలల పాటూ సర్వీస్ ఉంది.. కానీ వారం క్రితం ఆయన ఉన్నట్టుండి వీఆర్ఎస్ కోసం దరఖాస్తు చేశారు. గతంల ఆయన సుధీర్ఘంగా స్ట్రాట్స్ డిపార్ట్‌మెంట్‌లో విధులు నిర్వహించారు. కొన్ని నెలల క్రితం రాఘవకుమార్‌కు ప్రమోషన్ దక్కింది.. కడప జోన్ ఆర్టీసీ ఈడీగా కీలక బాధ్యతలు అప్పగించారు. ఇంతలో ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలో ఆపరేషన్స్ విభాగంగా ఈడీగా ఉన్న అధికారి పదవీ విమరణ చేయడంతో.. ఆయన స్థానంలో రాఘవకుమార్ కడప నుంచి బదిలీపై ఆర్టీసీ ప్రధాన కార్యాలయానికి వచ్చి రెండు నెలలుగా పనిచేస్తున్నారురాఘవకుమార్ వీఆర్ఎస్ తీసుకోవడానికి కారణం ఏంటనే చర్చ జరుగుతోంది. రెండు నెలలుగా క్రితం ఆర్టీసీ ప్రధాన కార్యాలయానికి వచ్చిన వ్యక్తి ఇంతలోనే వీఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకోవడం హాట్‌టాపిక్ అవుతోంది. రాఘవకుమార్ మాత్రం వ్యక్తిగత కారణాలతోనే తాను వీఆర్ఎస్ తీసుకుంటున్నట్లు చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఆర్టీసీ ఇంఛార్జ్ ఎండీ ఉన్న రవాణాశాఖ కార్యదర్శి కోన శశిధర్, జాయింట్ ఎండీ శివప్రసాద్ కొత్తగా రాబోతున్న విద్యుత్ బస్సుల అంశంపై ఫోకస్ పెట్టారు. ఈ కొత్త విద్యుత్ బస్సులను ఏయే డిపోలకు కేటాయించాలి.. ఏ రూట్లలో నడపాలనే సమాచారాన్ని ఆపరేషన్స్ విభాగం అందజేయాల్సి ఉంటుంది. ఈ ఆపరేషన్స్ విభాగానికి రాఘవకుమార్ ఈడీగా ఉన్నారు. అయితే ఆయనకు పూర్తి సమాచారం రాలేదని కూడా తెలుస్తోంది. మొత్తం మీద ఆర్టీసీ ఈడీ రాఘవకుమార్ వీఆర్ఎస్ ఎపిసోడ్ ఆసక్తికంగా మారింది.ఏపీలో ఇటీవల తీవ్ర వాయుగుండం ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు మొత్తం 2,405 కి.మీ రోడ్లు దెబ్బతిన్నాయని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. వీటిలో అత్యధికంగా శ్రీకాకుళం జిల్లాలోనే 412 కి.మీ. మేర ధ్వంసమైనట్లు పేర్కొన్నారు. 36 చోట్ల రోడ్లు కోతకు గురికాగా, 9 చోట్ల గండ్లు పడ్డాయన్నారు. ఆయా ప్రాంతాల్లో తాత్కాలికంగా పునరుద్ధరణ పనులు చేశామన్నారు. వాటి వెనుక ఉన్న రికార్డులు ఏమిటి.. అనే అంశాల మీద పోలీసులు వివరాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది.. ఒకవేళ ఆ పత్రాలు నకిలీవి అయితే.. అప్పుడు ఏం చర్యలు తీసుకోవాలో కూడా పోలీసులు ఆలోచిస్తున్నారు..

అన్నాబత్తునికి బిగిస్తున్న ఉచ్చు



గుంటూరు : మాయ.. మంత్రం.. తంత్రం.. ఈ మూడు పదాలను ఆయన పాటించారు. బ్రహ్మాండంగా కోట్లు కొట్టేశారు. లేనిది ఉన్నట్టుగా భ్రమ కల్పించారు. మొత్తానికి మాయ చేసారు. కాకపోతే రోజులన్నీ ఒకే విధంగా ఉండవు కదా. అధికారంలో ఉన్నారు కాబట్టి అప్పట్లో ఎలా చేసినా చెల్లుబాటయింది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అలాంటి అవకాశం కూడా లేదు. మొత్తంగా చూస్తే చేసిన మోసం.. సాగించిన వ్యవహారం అన్ని కళ్ళ ముందు కనిపిస్తున్నాయి.వైసీపీ మాజీ ఎమ్మెల్యే అన్నా బత్తుని శివకుమార్ కు సంబంధించిన వ్యవహారంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ఆయన మెడకు ఉచ్చు గట్టిగానే బిగిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే భూమికి సంబంధించిన వ్యవహారంలో పత్రాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా ఆయన రుణం తీసుకున్నట్టుగా చెబుతున్న ఏపీజే ఇంపెక్స్ అనే కంపెనీకి సంబంధించిన వ్యవహారాల విషయంలో కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నట్టు సమాచారం.విజయవాడ నగరంలో ఐకెఎఫ్ అనే ఫైనాన్స్ సంస్థ ఫిర్యాదు ఇచ్చిన నేపథ్యంలో తెనాలి ఒకటో పట్టణ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ నేపథ్యంలో కంపెనీకి సంబంధించిన చిరునామాలను పరిశీలించగా అక్కడ కంపెనీ కార్యాలయం బోర్డు.. ఇతర కార్యకలాపాలకు సంబంధించిన ఆనవాళ్లు కనిపించలేదని విషయాన్ని పోలీసులు గుర్తించిన సమాచారం. పోలీసుల దర్యాప్తులో భాగంగా ఏపీజే ఇంపెక్స్ పేరుతో సుమారు మూడు కోట్ల రుణాన్ని శివకుమార్ 2019లో తీసుకున్నారు. రుణం పొందిన తర్వాత బ్యాంకు ఖాతాలలో జరిగిన లావాదేవీలు.. ఇతర అంశాలను అధికారులు పరిశీలిస్తున్నారు. లోన్ తీసుకున్న తర్వాత కంపెనీ పేరుతో శివకుమార్ వ్యాపార కార్యకలాపాలు సాగించలేదా.. కేవలం డబ్బు పొందడానికి మాత్రమే కంపెనీ పేరును ఉపయోగించారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు తెలుస్తోంది.. అయితే ఈ అంశాలకు సంబంధించి తృది నిర్ధారణ ఇంకా రావాల్సి ఉంది. అయితే ఈ కంపెనీ ద్వారా ఎటువంటి కార్యకలాపాలు సాగించారు.. రుణం ఎలా తీసుకున్నారు.. దానికి ఎటువంటి పత్రాలు సమర్పించారు.. అనే విషయాలు దర్యాప్తు పూర్తయిన తర్వాత వెలుగులోకి వచ్చే అవకాశం ఉందిఈ కేసులో కంపెనీ నిర్వహణ.. లోన్ తీసుకోవడానికి సమర్పించిన పత్రాల వంటి వాటి మీద పోలీసులు దృష్టి సారించినట్టు తెలుస్తోంది. గతంలో భూమికి సంబంధించిన సర్వే వివరాలు.. ఎన్ కంబరెన్స్ సర్టిఫికెట్లు.. వంటి పత్రాల మీద అనుమానాలు వ్యక్తమయ్యాయి. అయితే వాటిని ఎవరు జారీ చేశారు.. ఎటువంటి ఆధారాలతో వాటిని ధ్రువీకరించారు.. సంబంధిత అధికారులు వాటి మీద సంతకాలు ఎలా పెట్టారు.. వంటి అంశాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. దర్యాప్తులో భాగంగా తెనాలి పురపాలకం.. కొత్తపేట సబ్ రిజిస్టార్ కార్యాలయాల్లో అధికారులు రికార్డులు పరిశీలిస్తున్నారు.ప్రధానంగా ఏపీజే ఇంపెక్స్ కంపెనీ మీదనే ఇక్కడ ప్రశ్నలు వినిపిస్తున్నా. రిజిస్ట్రేషన్ చేసిన సమయంలో పేర్కొన్న కంపెనీ చిరునామా.. కార్యాలయం చేస్తున్న కార్యకలాపాలు.. బ్యాంకు ద్వారా సాగించిన లావాదేవీలు.. ఆడిట్ వ్యవహారాలు.. లోన్ తీసుకున్నప్పుడు సమర్పించిన ఆస్తి పత్రాలు.. ఇలా అన్ని అంశాలను పోలీసులు పరిశీలిస్తున్నారు.. ఒకవేళ పత్రాలలో పొందుపరచిన చిరునామాలలో కంపెనీ గనుక కార్యకలాపాలు సాగించలేదని తీరితే ఈ అంశం అత్యంత కీలకంగా మారుతుంది.కంపెనీ.. రుణం మంజూరు వంటి వాటికి పత్రాలు జారీ చేసిన నేపథ్యంలో వాటికి ప్రభుత్వ ధృవీకరణలు ఉన్నాయా.. ఎటువంటి వాటిని అమలు చేశారు.. వాటి వెనుక ఉన్న రికార్డులు ఏమిటి.. అనే అంశాల మీద పోలీసులు వివరాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది.. ఒకవేళ ఆ పత్రాలు నకిలీవి అయితే.. అప్పుడు ఏం చర్యలు తీసుకోవాలో కూడా పోలీసులు ఆలోచిస్తున్నారు..

లోకల్ బాడీ ఎన్నికలు యధాతధం



విజయవాడ : స్థానిక ఎన్నికలపై ఎన్నికల సంఘం ఒక క్లారిటీ ఇచ్చింది. ఎన్నికలు ఇంకో రెండు నెలలు ఆలస్యం అవుతాయనే వార్తలను ఖండించింది. పుకార్లను నమ్మొద్దని ప్రజలను కోరింది. స్థానిక ఎన్నికలకు సంబంధించి ఏ సమాచారమైన మీడియా సమావేశం ద్వారా వెల్లడిస్తామని పేర్కొంది. సోషల్ మీడియాలో వస్తున్న సమాచారాన్ని నమ్మే ముందు.. సంబంధిత అధికారిక వెబ్‌సైట్‌లో ఉన్న వివరాలతో ధ్రువీకరించుకోవాలని సూచించింది. అలాగే స్థానిక ఎన్నికలపై పుకార్లు సృష్టించినా, ఫార్వార్డ్ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.ఏపీ స్థానిక ఎన్నికలపై ఎన్నికల సంఘం కీలక ప్రకటన చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ మరో రెండు నెలలు ఆలస్యం అవుతుందనే వార్తలను ఖండించింది. ఈ పుకార్లలో ఎలాంటి వాస్తవం లేదని రాష్ట్ర ఎన్నికల సంఘం ఒక అధికారిక ప్రకటనలో స్పష్టం చేసింది. ఎన్నికల ఆలస్యంపై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని కొట్టిపారేసింది. ఇందులో ఏ మాత్రం నిజం లేదని తేల్చి చెప్పింది. ఈ ఫేక్ వార్తలను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దని తెలిపింది. ఓటర్ల జాబితాలు, రిజర్వేషన్ల కోర్టు కేసులపై క్లారిటీ వచ్చాకే ప్రక్రియ ప్రారంభమవుతుందనే ప్రచారంలో నిజం లేదని ఏపీ ఎస్ఈసీ వెల్లడించింది. స్థానిక ఎన్నికలపై కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుదు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని, ఇలాంటి కల్పిత సమాచారాన్ని ఇతరులకు పంపించ వద్దని ఎన్నికల సంఘం కోరింది.ఏపీ స్థానిక ఎన్నికల సమాచారాన్ని మీడియా సమావేశాల ద్వారా వెల్లడిస్తామని ఎన్నికల సంఘం స్పష్టంగా చెప్పింది. ఎన్నికల కమిషన్ పేరుతో కల్పిత, తప్పుదారి పట్టించే లేదా అనధికారిక సమాచారాన్ని పుట్టించినా, ఫార్వార్డ్ చేసినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని కూడా హెచ్చరించింది. సోషల్ మీడియా, వాట్సాప్‌ల ద్వారా వచ్చే మెసెజ్‌లను నమ్మే ముందు ఎస్ఈసీ అధికారిక వెబ్‌సైట్, అధికారిక ప్రకటనల ద్వారా సమాచారాన్ని ధ్రువీకరించుకోవాలని సూచించింది.ఏపీలో మండల ప్రజా పరిషత్‌లు, జిల్లా ప్రజా పరిషత్‌ల ఐదేళ్ల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రాష్ట్రంలో 123 పట్టణ స్థానిక సంస్థలకు మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించినట్టు తెలుస్తుంది. అయితే ఎన్నికల తేదీ, పూర్తి షెడ్యూల్ ఇంకా అధికారికంగా వెలువడ లేదు. కానీ ఇప్పటికే పట్టణాలు, పల్లెల్లో ఈ ఎన్నికల హడావిడి కనిపిస్తుంది. రాజకీయ పార్టీలు కూడా స్థానిక ఎన్నికల కోసం సన్నాహాలు చేసుకుంటున్నాయి. కాగా గత 2021 మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ గెలుపొందింది. కార్పొరేషన్ వార్డుల లెక్కలోనూ ఆ పార్టీ ఆధిపత్యం సాధించింది. మరి 2026 స్థానిక ఎన్నికల్లో ఎవరిదీ పై చేయిగా ఉండబోతుందనే అంశం ఆసక్తికరంగా మారింది.

కమల్ అమృత్ వాణి-272



సమయే యః ప్రబోధేత అవసరం స వినిర్మితమ్।
సుప్తచేతసి లోకే?స్మిన్ జాగ్రతో లభతే ఫలమ్ ॥

తాత్పర్యం. అవకాశం ఎప్పుడూ ముందుగానే ప్రకటించుకుని రాదు.కొన్నిసార్లు సాధారణమైన సందర్భంలోనే ఒక గొప్ప అవకాశం దాగి ఉంటుంది.దాన్ని గుర్తించడానికి అప్రమత్తమైన మనసు అవసరం.ఇతరులు గమనించని చిన్న అవకాశాన్నిసృజనాత్మకంగా ఉపయోగించగలిగినవాడే ముందుకు సాగుతాడు.అవకాశం కోసం ఎదురు చూడటం మాత్రమే కాదు,మన ప్రయత్నంతో అవకాశాలను సృష్టించుకోవడం కూడా ముఖ్యం.జాగరూకతతో చూసిన జీవితంలో సాధారణ క్షణాలే అసాధారణ అవకాశాలుగా మారుతాయి.

✍కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

పులివెందుల మున్సిపాలిటీ సమస్యలు పరిష్కరించండి

-మున్సిపాలిటీలో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తం
-చెత్త సేకరణ వాహనాల నిర్వహణ సక్రమంగా జరగకపోవడం
-పలు ప్రాంతాల్లో చెత్త పేరుకుపోతున్న పరిస్థితి
-కుక్కలు, పందుల స్వైరవిహారం ప్రజలు తీవ్ర ఇబ్బందులు
-ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులపై మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి
-నిర్ణీత గడువులో ఫిర్యాదులకు పరిష్కారం చూపాలి
-ఆర్డీవోకు వైఎస్సార్‌సీపీ నేతల వినతి

పులివెందుల,కదిలించే వార్త సెప్టెంబర్ 30:





పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న పారిశుద్ధ్యం, మంచినీరు, వీధి దీపాలు, డ్రైనేజీ తదితర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం పులివెందుల రెవెన్యూ డివిజనల్ అధికారి/మున్సిపల్ ప్రత్యేక అధికారికి వినతిపత్రని, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా అధ్యక్షుడు హల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, మాజీ గ్రూప్ ఆఫ్ టెంపుల్ చైర్మన్ సుదికర్, మాజీ అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, మాజీ మున్సిపల్ కో ఆప్షన్ చంద్రమౌళి, వైసిపి మున్సిపల్ విభాగం అధ్యక్షుడు కొంగనపల్లి రవికుమార్, వైసిపి నాయకులు కొంగనపల్లి మురళి,లు కలిసి సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో చిన్నయ్యతో వైసిపి నాయకులు సమస్యలు వివరిస్తూ,గత కొంతకాలంగా మున్సిపాలిటీలో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని, చెత్త సేకరణ వాహనాల నిర్వహణ సక్రమంగా జరగకపోవడంతో వలు ప్రాంతాల్లో చెత్త పేరుకుపోతున్న పరిస్థితి ఉందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అలాగే కుక్కలు, వందుల స్వైరవిహారం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కుక్కల దాడులతో ప్రజలు గాయపడుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో బోర్లలో నీటిమట్టం తగ్గడం, మోటార్లు కాలిపోవడం తదితర కారణాలతో తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని తెలిపారు. వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే పనిచేయని వీధి దీపాలను వెంటనే మరమ్మతు చేయడంతో పాటు అవసరమైన అదేవిధంగా పలు కాలనీల్లో డ్రైనేజీ, యూజీడీ సమస్యలను పరిష్కరించి, దోమల నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులపై మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత గడువులో పరిష్కారం చూపే విధంగా ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించిన పెండింగ్ పనులు, మౌలిక సదుపాయాల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని విజ్ఞప్తి చేశారు. "పులివెందుల ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలైన తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, డ్రైనేజీ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలి" అని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

రైతన్నకు కొత్త భరోసా.. హార్టికల్చర్ హబ్‌తో అభివృద్ధికి సరికొత్త బాట

-హార్టికల్చర్ హబ్ ద్వారా వేర్‌హౌస్‌లు, కోల్డ్ స్టోరేజీల వ్యవస్థను పటిష్టం
-సాగునీటి ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి రైతులకు అంకితం చేస్తా
-సూక్ష్మ సేద్యం కింద రైతులకు 90% వరకు సబ్సిడీతో డ్రిప్, స్ప్రింక్లర్లు
- ప్రతి ఇంటికీ తాగునీరు అందించే పథకానికి ముఖ్యమంత్రి 450 కోట్లు మంజూరు

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 30





ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాయలసీమను 'రైజింగ్ రాయలసీమ'గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి సవిత పేర్కొన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న రాయలసీమ హార్టికల్చర్ హబ్‌ను సుమారు 1,00,000 కోట్ల భారీ వ్యయంతో ప్రారంభిస్తున్నారు. ఈ నిధుల్లో వరల్డ్ బ్యాంక్ ద్వారా 30,000 కోట్లు, కేంద్ర ప్రభుత్వం నుంచి 10,000 కోట్లు, ప్రైవేట్ భాగస్వామ్యం ద్వారా ?60,000 కోట్లు సమీకరిస్తున్నారు. ఇందులో ?26,000 కోట్లతో రాయలసీమలోని 22 అసంపూర్తి సాగునీటి ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి రైతులకు అంకితం చేస్తారు. హంద్రీ-నీవా (HNSS), పోలవరం, వెలుగొండ ప్రాజెక్టుల ద్వారా రా హార్టికల్చర్ హబ్ ద్వారా వేర్‌హౌస్‌లు, కోల్డ్ స్టోరేజీల వ్యవస్థను పటిష్టం చేయనున్నారు. సూక్ష్మ సేద్యం కింద రైతులకు 90% వరకు సబ్సిడీతో డ్రిప్, స్ప్రింక్లర్లు అందిస్తున్నారు. ఫామ్ పాండ్స్ నిర్మాణానికి వ్యక్తిగత రైతులకు 50%, కమ్యూనిటీ రైతులకు 75% సబ్సిడీ కల్పిస్తున్నారు. పులివెందుల నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ తాగునీరు అందించే పథకానికి ముఖ్యమంత్రి 450 కోట్లు మంజూరు చేశారు. స్థానికంగా పండే అరటి, చీనీ పండ్ల రవాణాకు ప్రత్యేక రైలు సౌకర్యం కల్పించడంతో పాటు, "లింగాల బనానా" పేరిట ప్రత్యేక బ్రాండ్ సృష్టించి విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. హార్టికల్చర్ హబ్ నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ రైతులు స్వచ్ఛందంగా పులివెందులలో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. పింఛన్ల పెంపు (4,000, దివ్యాంగులకు 6,000, బెడ్‌రిడెన్ వారికి 15,000), తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం, దీవం-2 ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ వంటి ఎన్నికల హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోంది. ఈ కార్యక్రమంలో టిడిపి పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ బీటెక్ రవి మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్ యాదవ్, బ్రాహ్మణపల్లి వెంకటరామిరెడ్డి టిడిపి శ్రేణులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

టీబీ--కుష్ఠువ్యాధులపై అవగాహనతోనే నియంత్రణ సాధ్యం





పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 30

పులివెందుల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల పులివెందులలో ఎన్ఎస్ఎస్ మరియు ఆర్ ఆర్ సి ఆధ్వర్యంలో బుధవారం వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ యు శ్రీనిత ఆధ్వర్యంలో కుష్ఠ వ్యాధి టిబి పై ప్రజల్లో క్షయవ్యాధి (టీబీ), కుష్ఠువ్యాధి (లెప్రసీ)పై అవగాహన పెంచేందుకు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సూపర్వైజర్ సుబ్బారెడ్డి,టీబి సూపర్వైజర్ భాగ్యలక్ష్మి వీటిపై అవగాహన కల్పిస్తూ టీబీకి దీర్ఘకాలిక దగ్గు, జ్వరం, రాత్రిపూట చెమటలు, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపించవచ్చు. ఇలాంటి లక్షణాలు ఎక్కువకాలం కొనసాగితే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని ఆరోగ్య నివుణులు సలహా పాటించాలని,సకాలంలో గుర్తించి పూర్తి చికిత్స తీసుకుంటే టీబీ నయమయ్యే అవకాశం ఉంది అని తెలియజేశారు కుష్ఠువ్యాధి కూడా చికిత్స చేయగల వ్యాధి. భారతదేశంలోని జాతీయ కుష్ఠువ్యాధి నిర్మూలన కార్యక్రమం (చీజ్రూ) ద్వారా వ్యాధి నిర్ధారణ, చికిత్స, వికలాంగత నివారణ, పునరావాస సేవలు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా అందుబాటులో ఉన్నాయి. టీబీ, కుష్ఠువ్యాధి బాధితుల పట్ల వివక్ష చూపకుండా వారికి కుటుంబం, సమాజం నుంచి సహకారం అందించాలని నిపుణులు సూచిస్తున్నారు. అవగాహన, సకాలంలో గుర్తింపు, పూర్తి చికిత్స---వ్యాధుల నియంత్రణకు కీలకం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రవళిక ఇతర అధ్యాపకులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ కళాశాలలో 'ఎంబెడెడ్ సిస్టమ్స్,ఐఓటీ 'పై వర్క్‌షాప్



పులివెందుల కదిలించే వార్తు సెప్టెంబరు 30:

పులివెందులలోని జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (అటానమస్) ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో బుధవారం "ఎంబెడెడ్ సిస్టమ్స్ అండ్ ఐఓటీ యూజింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (Embedded Systems and IoT using Artificial Intelligence)" అనే అంశంపై ఒకరోజు వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమ కన్వీనర్, ఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎన్. చంద్రమోహన్ రెడ్డి, కోఆర్డినేటర్ ప్రొఫెసర్ షేక్ తాజ్ మహబూబ్ పర్యవేక్షణలో ఈ సదస్సు జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ముఖ్యంగా హ్యాండ్స్-ఆన్ ప్రాక్టికల్ సెషన్ల ద్వారా ఐఓటీ పరికరాల అనుసంధానం, సెన్సార్ల పనితీరు, ఏఐ ఆధారిత స్మార్ట్ అప్లికేషన్ల రూపకల్పనపై విద్యార్థులకు ప్రత్యక్ష శిక్షణ అందించారు. ఈ సందర్భంగా కన్వీనర్ ప్రొఫెసర్ ఎన్. చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ, మారుతున్న పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి ఇటువంటి వర్క్‌షాప్‌లు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ షేక్ తాజ్ మహబూబ్ మాట్లాడుతూ, తరగతి గదిలో నేర్చుకునే సిద్ధాంతాలకు తోడుగా ఇలాంటి ప్రాక్టికల్ శిక్షణ విద్యార్థులను భావి పరిశోధనలు, ప్రాజెక్టుల వైపు ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ వర్క్‌షాప్‌కు వివిధ ఇంజినీరింగ్ కళాశాలల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు, అధ్యాపకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఘనంగా 'అంగన్‌వాడీ ఉత్సవాలు'

-పౌష్టికాహార పథకాలపై తల్లులకు విస్తృత అవగాహన



పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 30:-

పులివెందులలోని శ్రీరామహాల్ రోడ్డు 2 అంగన్‌వాడీ కేంద్రంలో 'అంగన్‌వాడీ ఉత్సవాలు' ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బి.రాజ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై,సచివాలయ,ఆరోగ్య సిబ్బందితో కలిసి ప్రభుత్వ పథకాలపై తల్లులకు అవగాహన కల్పించారు.?ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ ప్రభుత్వం గర్భిణులు,బాలింతలకు నెలకు బియ్యం, రాగిపిండి,పప్పు, నూనె,పాలు, గుడ్లు,చిక్కీలతో కూడిన పోషకాహారాన్ని ప్రతినెలా రెండు విడతల్లో ఇంటికే అందజేస్తున్నట్లు తెలిపారు.7 నెలల నుంచి 3 ఏళ్ల చిన్నారులకు బాలామృతం,గుడ్లు,పాలు వంపిణీ చేస్తున్నామని,3 నుండి 6 ఏళ్ల పిల్లలకు ప్రీ-స్కూల్ విద్యతో పాటు రోజూ గుడ్డు,పాలు,వేడి భోజనం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.?పిల్లల ఎత్తు,బరువులను పరిశీలించి పోషకాహార లోపం ఉంటే 'నవచేతన' యాప్ ద్వారా ఆస్పత్రులకు రెఫర్ చేస్తున్నామని వెల్లడించారు.పీఎంఎంవీవై కింద అర్హులైన తల్లులకు రూ. 5,000/- నుండి రూ. 6,000/- వరకు ఆర్థిక సాయం అందుతుందని తెలిపారు. అనంతరం కేంద్రంలోని ఇండక్షన్ స్టవ్,సామగ్రిని పరిశీలించి, తల్లులందరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, బాల పరిమళ ఆయా విజయలక్ష్మి ఏఎన్ఎం రజియా తదితరులు పాల్గొన్నారు

హార్టికల్చర్ హబ్‌కు సంఘీభావంగా పులివెందులలో భారీ ట్రాక్టర్ల ర్యాలీ









పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 30

రాయలసీమ ప్రాంతంలో ఉద్యాన రంగానికి కొత్త దిశానిర్దేశం చేసే 'రాయలసీమ హార్టికల్చర్ హబ్' శంకుస్థాపన కార్యక్రమం అక్టోబర్ 2న మదనపల్లెలో జరగనున్న నేపథ్యంలో, ఆ కార్యక్రమానికి సంఘీభావంగా పులివెందులలో బుధవారం భారీ ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో వందలాది మంది రైతులు ట్రాక్టర్లతో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, కడప జిల్లా ఇంచార్జ్ మంత్రి సవిత , కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించగా, వందలాది ట్రాక్టర్లు వరుసగా కదిలాయి. పులివెందుల టీడీపీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ పార్నపల్లె రింగ్ రోడ్డు -- పూల అంగళ్లు -- పడగొట్టిన బస్టాండ్ మీదుగా మినీ సెక్రటేరియట్ వరకు కొనసాగింది. రైతుల ప్రయోజనాలకు, ఉద్యాన వంటల అభివృద్ధికి, ఆధునిక మార్కెటింగ్ సదుపాయాల విస్తరణకు 'రాయలసీమ హార్టికల్చర్ హబ్' కీలకంగా నిలుస్తుందనే ఆకాంక్షతో రైతులు ఈ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు....

పవిత్రమైన పాపాఘ్ని నదిని కాపాడుదాం

-పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డిలి

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 30

కడప జిల్లా వేంపల్లి మండలంలో పాపాఘ్ని నది తీర ప్రాంతాలు ఆక్రమనకు గురవుతున్నాయని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఈ నేపథ్యంలో బుధవారం పులివెందులలో ఆర్డిఓ చిన్నయ్య ని కలిసి ఆక్రమణకు గురైన పాపాఘ్ని నదిని కాపాడాలని వినతిపత్రం అందించారు. పాపాగ్ని నదీ తీర ప్రాంతంలో కొందరు వ్యక్తులు అక్రమంగా పంటలు సాగు చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. వేంపల్లి నుండి గాలివీడు వరకు , వేంపల్లి నుండి కమలాపురం వరకు పంటలు సాగు చేస్తున్నారని దీంతో పాపాఘ్ని నది కుంటలా కనిపిస్తోందని ఆయన చెప్పారు. గతంలో కూడా ఈ నది ఆక్రమణకు గురైందని అప్పట్లో వరదల కారణంగా నదీ తీర ప్రాంతాలు కొట్టుకుపోయాయని అయినా కూడా తిరిగి కొందరు అక్రమార్కులు పాపాఘ్ని నదిలో ఫైర్లు సాగు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పంటలకు రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడడం వల్ల స్వచ్ఛమైన పాపాఘ్ని నది కలుషితం అవుతుందని ,అలాగే బోర్లు నదిలో ఎక్కడ అంటే అక్కడ వేయడం వల్ల భూగర్భ జలం తగ్గే ప్రమాధం ఉంధి, మోటర్ల కోసం కరెంట్ తీగలు ఎర్రు అంతా లాగారు ఆ కరెంట్ తీగలు తగిలి జంతువులు,మనుషులకు ప్రమాదం జరిగే అవకాశం ఉంధి అని చెప్పారు. పాపాఘ్ని నది ఎంతో పవిత్రమైనదని, దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఆయన చెప్పారు. సంబంధిత అధికారులు వెంటనే సర్వే నిర్వహించి చర్యలు తీసుకుని పాపాఘ్ని నదిని కాపాడాలన్నారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందిస్తానని చెప్పారు. అయినప్పటికీ కూడా చర్యలు లేకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల టౌన్ అధ్యక్షులు బోనాల ఖాదర్ వల్లి, వేంపల్లి మండల అధ్యక్షులు రామకృష్ణ ,జిల్లా ప్రధాన కార్యదర్శి వేమయ్య, కిస్సాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,కిస్సాన్ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బద్రినాథ్, వేముల మండలధ్యక్షులు వెంకటేష్,టౌన్ మహిళా నాయకులు అనూష,బాబు, బషీర్ మండల నాయకులు నరేంద్ర, ఆంజనేయులు నాయక్ ,శ్యామ్ , ఇతర కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు




అయ్యప్ప మాలధారణలు- పంచామృత అభిషేకాలు

-ప్రత్యేక అలంకారంలో మణికంఠ నాథుడు

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 30

పులివెందుల పట్టణ పరిధిలోని పార్నపల్లి రోడ్డు కోతి సమాధి వద్ద కొలువై ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం ఉదయాస్తమాన ఆలయ వ్యవస్థావకులు గురు స్వామి వెంకట్రామరెడ్డి ఆధ్వర్యంలో మాలధారణలు అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు తదితర పూజ కైంకర్యాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా గురుస్వామి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రానున్న కార్తీక మాసాన్ని పురస్కరించుకుని భక్తులు అయ్యప్ప స్వామి మాల ధారణ ధరించే అయ్యప్ప భక్తులకు కావలసినటువంటి అన్ని సదుపాయ కార్యక్రమాలను ఇప్పటికే భక్తుల సహాయ సహకారాలతో సర్వం ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా ఆలయంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు అయ్యప్ప భక్తులు వస్తురూపమైన ధన రూపేనా సహకరించి స్వామివారి అనుగ్రహం పొందాలని పిలుపునిచ్చారు. రానున్న ఈ కార్తీకమాసం మొదలుకొని అయ్యప్ప స్వామి మాలధారణలు పెద్ద సంఖ్యలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై అవగాహన

-క్యాన్సర్ నివారణపై సూచనలు.. విద్యార్థులకు కంటి పరీక్షలు

వేంపల్లె సెప్టెంబరు 30 (కదిలించే వార్త):





తాళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏపీ ఆర్ స్కూల్ మైనార్టీ గర్ల్స్‌లో బుధవారం విద్యార్థినులకు హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 14--15 సంవత్సరాల వయసున్న బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ ప్రాధాన్యతను వైద్య సిబ్బంది వివరించారు. అర్హులైన విద్యార్థినులు వ్యాక్సిన్ తీసుకునేలా తల్లిదండ్రులు, విద్యార్థుల్లో అవగాహన కల్పించాలని సూచించారు.అదేవిధంగా జాతీయ అంధత్వ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి సమస్యలను గుర్తించి అవసరమైన విద్యార్థులకు మందులు, కంటి అద్దాలు ఉచితంగా అందించేందుకు చర్యలు చేపట్టారు. స్కూల్ హెల్త్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఆప్తాల్మిక్ ఆఫీసర్ కె.శరత్‌బాబు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుగుణమ్మ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జి.వెంకటరత్నం, సూపర్వైజర్లు కె.అంకయ్య, ఏ.తౌలిసమ్మ, ఎంపీహెచ్ఏ (ఎఫ్) పి.నాగస్వర్ణ, ఆశా కార్యకర్త కె.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా బోర్డు కార్యాలయం ఏపీలో ఏర్పాటు చేయాలి

-శ్రీశైలం సమీపానికి తరలించాలి.. డాక్టర్ తులసిరెడ్డి డిమాండ్

వేంపల్లె సెప్టెంబరు 30 (కదిలించే వార్త):.





కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) ప్రధాన కార్యాలయాన్ని హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు, శ్రీశైలం రిజర్వాయర్‌కు సమీప ప్రాంతానికి తరలించాలని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం వేంపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం--2014లోని సెక్షన్ 85(2) ప్రకారం గోదావరి నది యాజమాన్య బోర్డు ప్రధాన కార్యాలయం తెలంగాణలో, కృష్ణా నది యాజమాన్య బోర్డు ప్రధాన కార్యాలయం ఆంధ్రప్రదేశ్‌లో ఉండాలని నిబంధన ఉందని ఆయన పేర్కొన్నారు. ఇదే చట్టంలోని సెక్షన్ 85(1) ప్రకారం రెండు బోర్డులను నియమిత తేదీ నుంచి 60 రోజుల్లో ఏర్పాటు చేయాలని పేర్కొన్నట్లు అధికారిక చట్ట పత్రంలో ఉంది.అయితే 2014 మే 28న కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌లో కృష్ణా నది యాజమాన్య బోర్డు ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌లో ఉంటుందని పేర్కొన్నట్లు కేఆర్ఎంబీ అధికారిక వార్షిక నివేదికలో నమోదై ఉంది.కృష్ణా నదిపై ఆంధ్రప్రదేశ్‌లో శ్రీశైలం, పులిచింతల రిజర్వాయర్లు, ప్రకాశం బ్యారేజీ ఉన్నాయని తులసిరెడ్డి తెలిపారు. శ్రీశైలం ఆధారంగా తెలుగు గంగ, గాలేరు--నగరి, హంద్రీ--నీవా, వెలిగొండ తదితర ప్రాజెక్టులు ఉన్నాయని పేర్కొన్నారు. కృష్ణా నదిపై ప్రాజెక్టుల పరిపాలన, నియంత్రణ, నిర్వహణ, నిర్వహణ కార్యకలాపాల్లో కేఆర్ఎంబీకి చట్టబద్ధమైన బాధ్యతలు ఉన్నాయని తెలిపారు.బోర్డు తన విధులను సమర్థంగా నిర్వహించేందుకు శ్రీశైలం రిజర్వాయర్‌కు సమీపంగా కార్యాలయం ఏర్పాటు చేయాలని తులసిరెడ్డి సూచించారు. శ్రీశైలం, కర్నూలు లేదా నంద్యాలలో కార్యాలయం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.కృష్ణా జలాల నిర్వహణకు సంబంధించిన నిర్ణయాల్లో రాయలసీమ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. కృష్ణా నది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్‌కు తరలించే చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

సమాజాభివృద్ధిలో అంగన్వాడీల పాత్ర కీలకం

-చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్యపై ప్రత్యేక దృష్టి అవసరం: బీజేపీ నేత రామచంద్రారెడ్డి

చక్రాయపేట, సెప్టెంబరు 30 (కదిలించే వార్త):



సమాజాభివృద్ధిలో అంగన్వాడీ కార్యకర్తల పాత్ర కీలకమని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.రామచంద్రారెడ్డి అన్నారు. చక్రాయపేటలోని శ్రీ వెంకటేశ్వర, రాచరాయ కళ్యాణ మండపంలో నిర్వహించిన అంగన్వాడీ ఉత్సవాల్లో ఆయన బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లను ఘనంగా సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడీ ఉత్సవాల ద్వారా చిన్నారులు, తల్లులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఒకే వేదికపైకి వచ్చి బాలల సమగ్ర అభివృద్ధిపై అవగాహన పెంపొందించుకోవడం ముఖ్యమన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'మిషన్ సక్షమ్ అంగన్వాడీ అండ్ పోషణ్ 2.0'లో పోషకాహారంతో పాటు చిన్నారుల ప్రాథమిక బాల్య విద్యకు ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో తల్లులు, చిన్నారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరువ చేయడంలో అంగన్వాడీ కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఆరోగ్య వరీక్షలు, టీకాలు, పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్య వంటి సేవలను అందిస్తూ బాలల ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు వారు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు.'ఆరోగ్యవంతమైన బాల్యం--బలమైన భారతదేశం' లక్ష్యంతో అంగన్వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి కేంద్రంలో పరిశుభ్రమైన వాతావరణం, నాణ్యమైన పోషకాహారం, మెరుగైన ప్రీ-స్కూల్ విద్య, తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు అందేలా సమాజం కూడా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశా వర్కర్లు అందిస్తున్న సేవలను గుర్తించి వారిని ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. బాలల ఆరోగ్యం, పోషణ, విద్యపై తీసుకునే ప్రతి చర్య దేశ భవిష్యత్తుకు పెట్టుబడిగా నిలుస్తుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీమతి సునీత, సూపర్‌వైజర్లు భారతి, సురభి, ప్రభుత్వ వైద్యుడు షేలే నాయక్, బీజేపీ సీనియర్ నాయకుడు లక్ష్మిరెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రంగారెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు రాజారెడ్డి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ రథానికి పొడి చెత్త ఇవ్వండి.. దీపావళి బహుమతులు గెలవండి

-ఎంపీడీఓ పి.శ్రీనివాసరెడ్డి పిలుపు

సింహాద్రిపురం కదిలించే వార్త సెప్టెంబర్ 30:



గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం,వర్యావరణాన్ని పరిరక్షించడమే లక్ష్యంగా దీపావళి పండుగను పురస్కరించుకుని ప్రత్యేక లక్కీ డ్రా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సింహాద్రిపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) పి.శ్రీనివాసరెడ్డి తెలిపారు.?ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రతి కుటుంబం నుంచి 10 కేజీలకు పైగా పొడి చెత్తను స్వచ్ఛ రథానికి అందజేసిన వారికి ఒక ఉచిత లక్కీ డ్రా టోకెన్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.ప్లాస్టిక్ బాటిళ్లు,కవర్లు,పాల ప్యాకెట్ల కవర్లు,ప్యాకింగ్ కవర్లు,గాజు సీసాలు,న్యూస్ పేపర్లు, పుస్తకాలు, అట్టలు, నూనె డబ్బాలు,ఎలక్ట్రానిక్ వ్యర్థాలు (ఈ-వేస్ట్) తదితర పాత పొడి వ్యర్థాలను స్వచ్ఛ రథం ద్వారా సేకరిస్తారు.ఇందుకు తగిన నిత్యావసర సరుకులతో పాటు లక్కీ డ్రా టోకెన్ అందజేస్తారన్నారు.?లక్కీ డ్రా లో ?మొదటి బహుమతి మిక్సీ గ్రైండర్,?రెండవ బహుమతి రైస్ కుక్కర్,?మూడవ బహుమతి డిన్నర్ సెట్ ?దీపావళి సందర్భంగా డ్రా తీసి విజేతలకు ఈ బహుమతులను అందజేస్తామని తెలిపారు.ఇంటింటికీ చెత్త సేకరణ ప్రక్రియపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి నేరుగా ప్రజల మొబైల్ ఫోన్లకు ఐవిఆర్ఎస్ (ఆటోమేటెడ్ ఫోన్ కాల్) సర్వే కాల్ వస్తుందని ఎంపీడీఓ వెల్లడించారు.ఆ కాల్‌ను తప్పనిసరిగా లిఫ్ట్ చేసి, '1' అంకెను నొక్కి తమ సానుకూల స్పందనను తెలియజేయాలని మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

ఏపీ ఎన్జీవోస్ సంఘంలో సభ్యత్వం నమోదు విజ్ఞప్తి

-ఎన్నికలు విజయవంతంగా నిర్వహించుటకు తోడ్పాటు అందించండి

-పులివెందుల తాలూకా ఏపీ ఎన్జీవోస్ ప్రతినిధులు

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 30





పులివెందుల తాలూకా ఏపీ ఎన్జీవోస్ సంఘం నందు సభ్యత్వం నమోదు కొరకు ఆహ్వానం పలుకుతున్నామని, జనవరిలో జరిగే ఏపీ ఎన్జీవోస్ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు తోడ్పాటునందించాలని ఏపీ ఎన్జీవోస్ పులివెందుల అధ్యక్షులు జగన్నాథరెడ్డి మరియు ట్రెజరర్ రామ గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల తాలూకా ఏపీ ఎన్జీవోస్ సంఘము కార్యవర్గ సభ్యుల పదవీకాలం 5-1-2027 న సంవత్సరంతో ముగుస్తున్నందున తిరిగి ఎన్నికలు జరిపించుట కొరకు మరియు రాష్ట్ర ఏపీ ఎన్జీవోస్ అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ జనరల్ సెక్రెటరీ డి వి రమణ సమర్థవంతమైన నాయకత్వంలో సంఘాన్ని బలోపేతం చేసేందుకు మరియు నడిపించుటకు పులివెందుల తాలూకా ఏపీ ఎన్ జీవోస్ అధ్యక్షులు జగన్నాథరెడ్డి మరియు ట్రెజరర్ శ్రీరామ గంగాధర రెడ్డి యాదవ్ నేతృత్వంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమైనది కావున పులివెందుల తాలూకా ఉద్యోగులందరూ రాబోయే ఎన్నికలలో ఓటును సద్వినియోగం చేసుకునేందుకు గానుతమ యొక్క సభ్యత్వ రుసుము ప్రతి ఒక్కరికి 300 రూపాయలుగా నిర్ణయించి ముందుకు వెళ్తున్నామని, ఈ సభ్యత్వ కార్యక్రమాలు పులివెందుల తాలూకా ఏపీ ఎన్జీవోస్ అధ్యక్షులు గజ్జల జగన్నాథరెడ్డి మరియు ట్రెజరర్ రామగంగాధర్ రెడ్డి యాదవ్ సమక్షంలో కొనసాగుతున్నాయని, ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకొని తమ యొక్క సభ్యత్వాన్ని కొనసాగించుటకుగాను జగన్నాథ్ రెడ్డి మరియు రామ గంగాధర్ రెడ్డి యాదవ్ దగ్గర తమ సభ్యత్వం నమోదు చేయించుకొని రసీదు పొందవలసిందిగా విజ్ఞప్తి చేశారు. కొందరు వ్యక్తులు తమపై తప్పుడు ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని అటువంటి బురదజల్లే కార్యక్రమాలు సరికావని మరియు ఎన్నికలు ఎప్పుడు జరిగిన ప్రజాస్వామ్య బద్ధంగా సజావుగా నిష్పర్షగా నిష్పక్షపాతంగా జరగాలన్నది మా యొక్క ఉద్దేశం కాబట్టి పులివెందుల తాలూకాలు ఉన్నటువంటి ఉద్యోగస్తులందరూ ఈ ఓటరు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో విధిగా పాల్గొని ఎన్నికలు ఎవరి ఆధ్వర్యంలో జరిగినా గెలుపు ఓటములను నిర్ణయించేది మాత్రం పులివెందుల ఉద్యోగులేనని అధ్యక్షులు గజ్జల జగన్నాథరెడ్డి మరియు ట్రెజరర్ రామ గంగాధర్ రెడ్డి యాదవ్ స్పష్టం చేశారు.

సంపూర్ణ గృహ పట్టా హక్కులు కల్పించాలి

-వైఎన్ మదినాపురం, పక్కిరపల్లె కాలనీలకు క్రమబద్ధీకరణ పట్టాలు ఇవ్వాలని వినతి



వేంపల్లె సెప్టెంబరు 30 (కదిలించే వార్త):

వేంపల్లె మండలంలోని వైఎన్ మదినాపురం, పక్కిరపల్లె కాలనీలకు సంపూర్ణ గృహ పట్టా హక్కులు కల్పించాలని కాలనీవాసులు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇళ్ల క్రమబద్ధీకరణ పట్టాల కార్యక్రమంలో భాగంగా 2004, 2005 సంవత్సరాల్లో నిర్మించిన ఇళ్ల లేఔట్లను కూడా క్రమబద్ధీకరించి పట్టాలు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు.అయితే రెవెన్యూ శాఖ రూపొందించిన జాబితాలో వైఎన్ మదినాపురం, పక్కిరపల్లె గ్రామాల పేర్లు లేకపోవడంతో ఈ విషయాన్ని జిల్లా వైసీపీ యువజన విభాగం ఉపాధ్యక్షుడు రహంతుల్లా ఖాన్ మాజీ జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం వేంపల్లి తహసీల్దార్‌ను కలిసి సమస్యను వివరించారు.2004, 2005 సంవత్సరాల కాలంలోనే ఆయా కాలనీలు నిర్మించబడ్డాయని, ప్రభుత్వం చేపడుతున్న క్రమబద్ధీకరణ ప్రక్రియలో వాటిని కూడా చేర్చి సంపూర్ణ గృహ పట్టా హక్కులు కల్పించాలని తహసీల్దార్‌ను కోరారు. దీనిపై తహసీల్దార్ స్పందిస్తూ సమస్యను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రహంతుల్లా ఖాన్, మాజీ వార్డు సభ్యుడు కదిరుల్లా, అబ్దుల్ రహిమాన్, నూర్‌భాషా, ఆయా కాలనీలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

త్రిబుల్ ఐటీలో మొక్కలు నాటే కార్యక్రమం

-పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన

వేంపల్లె సెప్టెంబరు 30 (కదిలించే వార్త):



రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్‌జీయూకేటీ)--ఆర్‌కే వ్యాలీ క్యాంపస్‌లో పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్--1, సీఈఏ సంయుక్త ఆధ్వర్యంలో సివిల్ ఇంజినీరింగ్ విభాగం సమీపంలో బుధవారం మొక్కలు నాటడంతో పాటు పరిసరాలను శుభ్రం చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ డాక్టర్ జి.వెంకటేష్ మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులతో కలిసి పరిసరాల్లోని చెత్తాచెదారాన్ని తొలగించి పరిశుభ్రత పనులు చేపట్టారు.ఈ సందర్భంగా డాక్టర్ జి.వెంకటేష్ మాట్లాడుతూ క్యాంపస్‌ను పచ్చదనంతో, పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వాములు కావాలని సూచించారు.కార్యక్రమంలో సివిల్ ఇంజినీరింగ్ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, సీఈఏ సభ్యులు పాల్గొన్నారు.

వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం షాపుల వేలం

-8 షాపులకు నెలకు రూ.2.09 లక్షల ఆదాయం.. గతం కంటే రూ.34,986 పెరుగుదల

వేంపల్లె సెప్టెంబరు 30 (కదిలించే వార్త):



వేంపల్లె పట్టణంలోని శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం షాపింగ్ కాంప్లెక్స్‌లోని ఎనిమిది షాపు గదులకు బుధవారం బహిరంగ వేలం నిర్వహించారు. దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పీవీ రమణ సమక్షంలో ఉదయం 10 గంటలకు జరిగిన వేలంలో ఎనిమిది షాపులకు కలిపి నెలకు రూ.2,09,900 ఆదాయం సమకూరినట్లు దేవస్థాన అధికారులు తెలిపారు.గత నెలలో ఎనిమిది షాపుల ద్వారా నెలకు రూ.1,74,914 ఆదాయం రాగా, తాజా వేలంతో రూ.34,986 అదనపు ఆదాయం సమకూరింది. దీంతో షాపింగ్ కాంప్లెక్స్ ద్వారా దేవస్థానానికి వచ్చే నెలవారీ ఆదాయం పెరిగింది.వేలం ప్రక్రియను పర్యవేక్షించేందుకు విచ్చేసిన కొండ గంగమ్మ దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఎం.మారుతిప్రసాద్ సమక్షంలో వేలం నిర్వహించారు. దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పీవీ రమణ, సభ్యులు సునీల్, వరాలు, రవణమ్మ, వేంపల్లి పోలీస్ సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.దేవస్థానం కార్యనిర్వహణ అధికారి కె.సుబాష్ ఆధ్వర్యంలో వేలం ప్రక్రియ కొనసాగింది.

ఆర్‌కే వ్యాలీలో యోగ, మానసిక ఆరోగ్యంపై అవగాహన

-ఒత్తిడి నియంత్రణ, ఏకాగ్రత పెంపుపై విద్యార్థులకు అవగాహన

వేంపల్లె సెప్టెంబరు 30 (కదిలించే వార్త):



రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్‌జీయూకేటీ)--ఆర్‌కే వ్యాలీ క్యాంపస్‌లోని సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో యోగ, మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్--1, సివిల్ ఇంజినీరింగ్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.విద్యార్థులు, నిబ్బందిలో సంపూర్ణ ఆరోగ్యం, ఒత్తిడి నిర్వహణ, మానసిక స్థైర్యాన్ని పెంపొందించడమే కార్యక్రమం ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. దైనందిన జీవితంలో ఏకాగ్రత, మానసిక ప్రశాంతతను కాపాడుకునేందుకు ఉపయోగపడే ప్రాణాయామం, యోగాసనాలు, మైండ్‌ఫుల్‌నెస్ పద్ధతులపై అవగాహన కల్పించారు.కార్యక్రమానికి డీన్ ఆఫ్ అకాడమిక్స్, ఎన్ఎస్ఎస్ యూనిట్--1 ప్రోగ్రామ్ ఆఫీసర్ డి.రమేష్ కైలాస్, డీన్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్ డాక్టర్ జి.వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. యోగ విద్యార్థులు వివిధ యోగాసనాలను ప్రదర్శించగా, అధ్యాపకులు, విద్యార్థులు ఆసక్తిగా వీక్షించి కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఒత్తిడిని ఎదుర్కొనే మార్గాలపై ఇంటరాక్టివ్ ప్రశ్నోత్తర కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తూ మానసిక ప్రశాంతత, ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగ, ధ్యానం వంటి సాధనల ప్రాధాన్యతను వివరించారు.కార్యక్రమం ముగింపులో ఎన్ఎస్ఎస్ యూనిట్--1, సీఈఏ విద్యార్థి సమన్వయకర్తలు వందన సమర్పించారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

డిప్యూటీ ఎంపీడీవో కి పదవి విరమణ సన్మానం



పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 30

పులివెందుల మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ వార్డు సచివాలయం డివ్యూటీ ఎంపీడీవో జి ఉమా మహేశ్వరి పదవీ విరమణ సందర్భంగా ఎంపిడిఓ కార్యాల యంలోని సభా భవనం నందు ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని మేడమును ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అధ్యక్షులుగా ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు అలాగే గజమాలతో సచివాలయ సిబ్బంది ఘనంగా సత్కరించడం జరిగినది.

దివ్యాంగులకు గృహోపకరణాలు, ఆర్థిక సాయం పంపిణీ.

-యువ సేవాతత్పరుడు కిరణ్ కుమార్

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 30



ప్రముఖ వ్యాపారవేత్త కొర్రపాటి కిరణ్ కుమార్ 43వ జన్మదినోత్సవ సందర్భంగా పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో గల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటుచేసిన ఒకకార్యక్రమంలో ఆయన తండ్రి, విశ్రాంత ఆర్టీసీఉద్యోగి కొర్రపాటి ప్రభాకర్ ఆధ్వర్యంలో కిరణ్ జన్మదిన కేక్ కట్ చేసి దివ్యాంగులకు అందించారు. ఈసందర్భంగా దివ్యాంగుల టైలరింగ్ శిక్షణ కేంద్రానికి ఆర్థికసాయం అందించారు. అనంతరం కిరణ్ సహకారంతో 30 మంది దివ్యాంగులకు కొర్రపాటి ప్రభాకర్ చేతుల మీదుగా గృహోపకరణాలైన స్టీల్ క్యారియర్లు పంపిణీ చేశారు. అనంతరం వికలాంగులకు స్వీట్లు, పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఆర్టీసీ అధికారి కొర్రపాటి ప్రభాకర్, సంఘసేవకులు గండ్లూరు భాస్కర్ రెడ్డి, వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, టైలరింగ్ ట్రైనింగ్ టీచర్ మల్లేశ్వరి, సంఘ కార్యవర్గసభ్యులు హరికృష్ణ, శివాజీ రాజారెడ్డి, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా అంగనవాడి మహోత్సవం



సింహాద్రిపురం కదిలించే వార్త సెప్టెంబర్ 30

సింహాద్రిపురం మండల పరిధిలోని అంగన్వాడి సెంటర్లలో ఘనంగా అంగనవాడి మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం, సింహాద్రిపురం మండలం అగ్రహారం అంకాలమ్మ గూడూరు బలవనూరు, తదితర అంగనవాడి సెంటర్ల నందు ఐసిడిఎస్ అధికారి వెంకటలక్ష్మి, రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శేషు భూషణ్ రెడ్డి, పులివెందుల తాలూకా అంగన్వాడీల ఇన్చార్జ్ కేతిరెడ్డి తిరుపాల్రెడ్డి, బిజెపి జిల్లా కిషన్ మోర్చా ఉపాధ్యక్షుడు కే లక్ష్మీనారాయణ రెడ్డి,అంగన్వాడీ టీచర్లు, ఆయాలు వారి పిల్లల తల్లిదండ్రులు పిల్లలు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేసి ఉన్నారు. అంగడి వాడి పిల్లలకు వాటి ఏక విశిష్టత గురించి విశ్లేషించి చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

రేషన్ కార్డులోని ప్రతి ఒక్కరూ ఈ-కేవైసీ చేయించుకోవాలి

-తహసీల్దార్ దేవరాజు

కదిలించే వార్త సెప్టెంబర్ 30:ధర్మవరం:

జిల్లా పౌరసరఫరాల అధికారి వంశీకృష్ణ రెడ్డి, ఆర్డీవో రామభూపాల్ రెడ్డి, తహసీల్దార్ దేవరాజు, సీఎస్‌డీటీ ఇన్‌చార్జ్ రమణ బాబు సూచనలు, పర్యవేక్షణలో ధర్మవరం మండలంలోని రేషన్ కార్డుదారులకు ఈ-కేవైసీ, మొబైల్ నంబర్ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నారు. ధర్మవరం మండల పరిధిలోని రేషన్ కార్డుల్లో నమోదైన ప్రతి కుటుంబ సభ్యుడు తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించుకోవాలని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు ఈ-కేవైసీ పూర్తి చేసుకోని వారు సంబంధిత రేషన్ షాపుకు వెళ్లి ఈ-పీఓఎస్ ద్వారా ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అర్హులైన ప్రతి రేషన్ కార్డుదారునికి రేషన్ అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రక్రియను చేపడుతున్నందున, అర్హులైన ప్రతి సభ్యుడు తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని అధికారులు తెలిపారు. ధర్మవరం మండల ఈ-కేవైసీ ప్రగతి వివరాల ప్రకారం మొత్తం యూనిట్లు 1,64,896 కాగా, ఇప్పటివరకు 1,56,414 యూనిట్లకు ఈ-కేవైసీ పూర్తయింది. ఐదు సంవత్సరాల లోపు వయస్సు కారణంగా 4,352 యూనిట్లకు మినహాయింపు ఉంది. ఇంకా 4,130 యూనిట్లకు ఈ-కేవైసీ పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా, ప్రతి రేషన్ కార్డుకు ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ నంబర్‌ను ఈ-పీఓఎస్‌లో నమోదు/అప్‌డేట్ చేయించుకోవాలని అధికారులు సూచించారు. మొబైల్ నంబర్ నమోదు ప్రగతిలో మొత్తం 54,689 మొబైల్ నంబర్లు అవసరం కాగా, ఇప్పటివరకు 23,964 నమోదు/అప్‌డేట్ పూర్తయ్యాయి. ఇంకా 30,725 పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. కావున ఈ-కేవైసీ పూర్తి కాని రేషన్ కార్డుదారులు, ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ నంబర్ నమోదు/అప్‌డేట్ చేయించుకోని వారు సంబంధిత రేషన్ షాపుకు వెళ్లి ఈ-పీఓఎస్‌లో ఈ-కేవైసీతో పాటు మొబైల్ నంబర్‌ను తప్పనిసరిగా నమోదు/అప్‌డేట్ చేయించుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమాన్ని సంబంధిత రేషన్ డీలర్లు సకాలంలో పూర్తి చేసేలా అధికారులు సూచనలు జారీ చేసి, పురోగతిని పర్యవేక్షిస్తున్నారు. రేషన్ కార్డుదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఈ-కేవైసీ, మొబైల్ నంబర్ నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసుకుని ప్రభుత్వ రేషన్ పంపిణీ సేవలను సక్రమంగా పొందాలని అధికారులు తెలిపారు.

సునీల్ యాదవ్ వ్యాఖ్యలపై పోలీసులకు వైసీపీ నేతల ఫిర్యాదు

-వైఎస్ కుటుంబంపై వ్యక్తిగత దూషణలు, అసత్య ఆరోపణలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



పులివెందుల, కదిలించే వార్త సెప్టెంబర్ 30:

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైఎస్ కుటుంబ సభ్యులపై వ్యక్తిగత దూషణలు, నిరాధార ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేసిన సునీల్ యాదవ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ వైసీపీ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, మాజీ కౌన్సిలర్ రాజశేఖర్, చంద్రమౌళి, వెంగళ రాయుడు,ఓ రసూల్ లు పులివెందుల పోలీస్ స్టేషన్లో పురుషోత్తం రాజుకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు పులివెందుల పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు వలు విషయాలను పోలీసులకు వివరిస్తూ ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలో సునీల్ యాదవ్ చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉండటంతో పాటు వ్యక్తుల గౌరవానికి భంగం కలిగించే విధంగా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. గన్‌మెన్ పొందాలనే అత్యుత్సాహంతో వ్యక్తిగత దూషణలు, అసత్య ఆరోపణలు, నిరాధార వ్యాఖ్యలు చేస్తూ వైఎస్ కుటుంబ సభ్యులు, వైసీపీ నాయకుల ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తున్నారని వైసీపీ నాయకులు ఆరోపించారు. ఇలాంటి వ్యాఖ్యలను చట్టపరంగా ఎదుర్కొంటామని వారు స్పష్టం చేశారు. గతంలో కూడా వలువురిపై తప్పుడు ఆరోపణలు, నిరాధార ఫిర్యాదులు చేస్తూ పోలీసు వ్యవస్థను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేశారని వారు ఆరోపించారు. అలాగే, ల్యాండ్ సెటిల్‌మెంట్లు, గుత్తనిధుల తప్పకాలు, వజ్రాల వేట వంటి కార్యకలాపాలకు సంబంధించిన ఆరోపణలు గతంలో తనపై ఉన్నాయని పేర్కొంటూ, ప్రస్తుతం గన్‌మెన్ పొందాలనే ఉద్దేశంతో సోషల్ మీడియాలో బాధ్యతారహితమైన వ్యాఖ్యలు చేస్తున్నారని వారు ఆరోపించారు. ఈఆరోపణలన్నింటినీ పోలీసులు స్వతంత్రంగా పరిశీలించి, వాస్తవాలను నిర్ధారించిన అనంతరం చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని వైసీపీ నాయకులు కోరారు. వైరల్ అవుతున్న వీడియోను పరిశీలించి, అందులోని వ్యాఖ్యలపై సమగ్ర విచారణ జరిపి, వర్తించే చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సంబంధిత వీడియో లింక్‌ను కూడా పోలీసులకు అందజేశారు.

వెదురుకుప్పం ఉన్నత పాఠశాల మైదానంలో విద్యుత్ స్తంభాల తొలగింపుకు మోహన్ మురళి వినతి



చిత్తూరు రూరల్ కదిలించే వార్త 30 సెప్టెంబర్

వేదురుకుప్పం జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో విద్యార్థులకు ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ పోల్స్ ను తొలగించి, మైదానం వెలువల ఏర్పాటు చేయాలని వేదురుకుప్పం టీడీపీ నేత,మాజీ ఎంపీటీసీ మోహన్ మురళి విద్యుత్ శాఖ ఏడి మరియు ఏఈ మరియు అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈరోజు అధికారులను నేరుగా గ్రౌండ్ కు పిలిపించి, అక్కడ ఉన్న పోల్స్ వల్ల కలిగే ప్రమాదాన్ని వివరించారు. విద్యార్థులు ఆటలు ఆడుతున్న సమయంలో విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, కావున వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు సానుకూలంగా స్పందించి త్వరలోనే పోల్స్ మార్పుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ వరప్రసాద్ నాగిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రతిబింబించే విధంగా స్థానిక సంస్థల ఎన్నికలు కొనసాగాలి

-అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

-పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్

పులివెందుల అర్బన్ సెప్టెంబర్ 30:

పులివెందుల డివిజన్ పరిధిలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను (మున్సిపాలిటీ,జెడ్పీటీసీ, ఎంపీటీసీ,సర్పంచ్) అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు,రాజకీయ నాయకులు పోలీసులకు సహకరించాలని డీఎస్పీ మురళీ నాయక్ పిలుపునిచ్చారు.బుధవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ ?రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రెవెన్యూ అధికారులు ఓటర్ల జాబితా సవరణ వంటి ప్రక్రియలు కొనసాగిస్తుండగా,పోలీస్ శాఖ తరఫున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.పులివెందుల సబ్-డివిజన్ పరిధిలోని పులివెందుల (141),వేంపల్లి (80), చక్రాయపేట(63), లింగాల (52),సింహాద్రిపురం (47),వేముల (32), తొండూరు (27),ఆర్కే వ్యాలీ (3)లలో కలిపి మొత్తం 445 మందిపై నిరంతర నిఘా ఉంచామని తెలిపారు. వీరిలో ఇప్పటికే 225 మందిని బైండోవర్ చేశామని, మిగిలిన వారిపై కూడా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.గత మూడేళ్లలో జరిగిన 52 ఎన్నికల సంబంధిత కేసులలో 192 మంది నిందితులు ఉండగా, వారిలో ఇప్పటికే 60 మందిని బైండోవర్ చేశామని వివరించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారు, ఘర్షణలు,దాడుల కేసుల్లో ఉన్నవారు కలిపి మొత్తం 2,500 మందిని బైండోవర్ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు.ఇప్పటివరకు 133 కేసులు నమోదు చేసి 634 మందిని బైండోవర్ చేసినట్లు వెల్లడించారు. ఎంఆర్వో లేదా ఆర్డీవో కోర్టుల్లో బైండోవర్ అయిన వ్యక్తులు ఎవరైనా ఆరు నెలల కాలంలో మళ్లీ నేరాలకు,గొడవలకు పాల్పడితే భారీగా జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.ఇటీవల లోవట్నూతల ఘటనలో బైండోవర్ నిబంధన ఉల్లంఘించిన వ్యక్తికి రూ.50,000 పెనాల్టీ విధించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసే వారిపై చట్టపరంగా కఠిన



చర్యలు తప్పవని,ప్రతి ఒక్కరూ సంయమనం పాటించి ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేందుకు సహకరించాలని డీఎస్పీ కోరారు

పెద్దరంగాపురం తాగునీటి పైపులైన్ లీకేజీకి చర్యలు

-నగరిగుట్టలో యూజీడీ, మురుగునీటి సమస్యల పరిష్కారానికి పరిశీలన

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 30

పులివెందుల పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న తాగునీరు, యూజీడీ మరియు మురుగునీటి సమస్యల పరిష్కారానికి వైఎస్సార్‌సీపీ నాయకులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం, పెద్దరంగాపురం ప్రాంతంలో తాగునీటి పైపులైన్‌లో ఏర్పడిన లీకేజీ కారణంగా వృథాగా పోతున్న నీటిని పరిశీలించి, సమస్యను వెంటనే పరిష్కరించేలా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే నగరిగుట్ట క్రిస్టియన్ లైన్‌లో యూజీడీ వ్యవస్థ, మురుగునీటి నిర్వహణకు సంబంధించిన సమస్యలను పరిశీలించారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకుని, మురుగునీరు రోడ్లపై నిలిచిపోకుండా శాశ్వత పరిష్కారం కోసం అవసరమైన



చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. ప్రజలకు తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాల్లో ఇబ్బందులు లేకుండా నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తామని నాయకులు తెలిపారు. ఈ



కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు హాల్ గంగాధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు పార్నపల్లి కిషోర్, వైఎస్సార్‌సీపీ నేతలు రాజుల పురుషోత్తం రెడ్డి, రామలక్ష్మణ రెడ్డి, మాజీ కౌన్సిలర్ డేని, బ్యాటరీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారికి గజ, సింహ వాహనాల విరాళం పీ వీ లక్ష్మీ రెడ్డి .దివ్య రెడ్డి

తిరుపతి రూరల్ కదిలించే వార్త 30 సెప్టెంబర్

చంద్రగిరి నియోజకవర్గంలో శ్రీనివాస మంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయానికి బంగారు పూత పూసిన గజ వాహనం, సింహ వాహనాలను దాతలు విరాళంగా సమర్పించారు. బుధవారం ఉదయం ఆలయ వాహన మండపం వద్ద ఈ వాహనాలను దాతలు ఆలయ అధికారులకు అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన శ్రీమతి పి.వి. లక్ష్మీ రెడ్డి సింహ వాహనాన్ని, శ్రీమతి పి.వి. దివ్య ప్రియాంక గజ వాహనాన్ని ఆలయ స్పెషల్ గ్రేడ్ డివ్యూటీ ఈవో శ్రీ వరలక్ష్మికి అందజేశారు. సుమారు రూ. 40 లక్షల విలువైన బంగారు పూత పూసిన ఈ రెండు వాహనాలను దాతలు సమర్పించారు. ఈ రెండు వాహనాలను స్వామి వారి బ్రహ్మోత్సవాలలో ఉపయోగించనున్నారు. ఈ సందర్భంగా వాహన మండపంలో గజ వాహనం, సింహ వాహనాలకు ఆలయ అర్చకులు పసుపు, కుంకుమ, పుష్పమాలలు సమర్పించి ప్రత్యేక పూజలు, వేద మంత్రోచ్ఛారణలతో వైభవంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. స్వామివారి సేవకు వాహనాలను



సమర్పించడం పట్ల దాతలు భక్తి, ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం దాతలకు శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారి దర్శనం కల్పించి, స్వామివారి ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను ఆలయ అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రీ గోపినాథ్, సూపరింటెండెంట్ శ్రీ రాజ్ కుమార్, ఆలయ అర్చకులు శ్రీ బాలాజీ దీక్షితులు, శ్రీ నారాయణ చార్యులు, ఇతర అర్చకులు,



ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.ూ

ప్రగతి పదంలో దూసుకెల్లనన్న, చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గం

-హర్షం వ్యక్తం చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు

చిత్తూరు కదిలించే వార్త 30 సెప్టెంబర్

చిత్తూరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, రూపురేఖలను మార్చే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'పల్లె పండుగ 3.0' విప్లవాత్మకమైన మార్పులకు నాంది పలుకుతుందని చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. అదే సమయంలో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గం ప్రగతి పదంలో దూసుకెల్లనున్నదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రికార్డు స్థాయిలో నిధులు కేటాయించి పల్లెల్లో ప్రగతి వండుగను తీసుకురావడం అభినందనీయమన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'పల్లె పండుగ 3.0' ప్రారంభించిన నేపథ్యంలో బుధవారం ఓ ప్రకటనలో స్పందించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు..ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దూర దృష్టిని కొనియాడారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పల్లెల్లో రోడ్లు దెబ్బతిని, డ్రైనేజీ వ్యవస్థలు లేక అస్తవ్యస్తంగా మారిన గ్రామాలను మళ్లీ ప్రగతి పథంలో నడిపించేందుకు ఈ కార్యక్రమం అద్భుతంగా ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 11,085 కోట్ల భారీ వ్యయంతో 15,500 కిలోమీటర్ల సీసీ, బీటీ రోడ్లు, 22,000 మినీ గోకులాలు, 1,000 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడం గ్రామసీమలపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు.

-చిత్తూరు పరిధిలో పనుల వేగవంతం

"చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామానికి ఈ వథకం ద్వారా లబ్ధి చేకూరనుంది. మన పల్లెల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు, ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయడం ద్వారా కూలీలకు పెద్ద ఎత్తున ఉపాధి లభిస్తుంది. పాడి రైతులకు మినీ గోకులాల ఏర్పాటు, ఉద్యానవనాల అభివృద్ధి ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం కానుంది.చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలందరూ భాగస్వాములై ఈ పల్లె పండుగ అభివృద్ధి పనులను నాణ్యతతో,నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా పర్యవేక్షించాలి" అని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పిలుపునిచ్చారు. గ్రామాల్లో సువరిపాలన అందిస్తూ, పల్లెలను ప్రగతి తోటలుగా తీర్చిదిద్దుతున్న కూటమి ప్రభుత్వానికి ఆయన నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



కృత్రిమ గర్భధారణతో పాడి రైతులకు ఎంతో మేలు

-నాణ్యమైన పశు సంతతికి శాస్త్రీయ విధానం

రాయచోటి కదిలించే వార్త సెప్టెంబర్ 30:

పాడి పశువుల పెంపకంలో కృత్రిమ గర్భధారణ విధానం రైతులకు ఎంతో మేలు చేస్తుందని గ్రామ వెటర్నరీ అసిస్టెంట్ ఆంజనేయులు తెలిపారు. వీరబల్లె మండలంలోని తాటిగుంటపల్లి పంచాయతీ పిచ్చిగుంట్లవల్లి వద్ద పిచ్చమ్మ అనే మహిళా రైతు వద్ద ఉన్న అవుకు కృత్రిమ గర్భధారణ లో రెండు దూడలు పుట్టిన సందర్భంగా గురువారం అక్కడికి చేరుకొని అవి దూలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పాడి రైతులతో మాట్లాడుతూ మండలంలోని తాటికుంటపల్లె పంచాయతీ పిచ్చికుంటవల్లె కు చెందిన రైతు అమ్మనే అమ్మ హెచ్ఎఫ్ ఆవుకు కృత్రిమ గర్భధారణ వలన ఒకేసారి రెండు ఫిమేల్ దూడలు పుట్టాయి అన్నారు.మంచి జాతి ఎద్దుల నుంచి సేకరించిన నాణ్యమైన వీర్యాన్ని శాస్త్రీయ పద్ధతిలో ఆవులు, గేదెలకు కృత్రిమ గర్భధారణ చేయడం ద్వారా మెరుగైన సంతతిని పొందవచ్చన్నారు.దీంతో పాడి రైతులు భవిష్యత్తులో అధిక పాల ఉత్పత్తి కలిగిన పశువులను పెంచుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.పాడి పశువుల్లో మెరుగైన జాతి లక్షణాలను అభివృద్ధి చేయడంతో పాటు అధిక పాల దిగుబడికి దోహదపడే పశు సంతతిని పొందేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పశువు ఎదకు వచ్చిన సమయాన్ని రైతులు గుర్తించడం చాలా ముఖ్యమని, సరైన సమయంలో కృత్రిమ గర్భధారణ చేయిస్తే గర్భధారణకు అనుకూల పరిస్థితులు ఏర్పడతాయని చెప్పారు. పశువులకు సమతుల్యమైన దాణా, పచ్చిమేత, ఖనిజ లవణాలు అందించడంతో పాటు పశువైద్యుల సూచనలు పాటించాలని సూచించారు.

పాడి పశువుల ఆరోగ్యంపై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, కృత్రిమ గర్భధారణ వంటి శాస్త్రీయ వద్ధతులను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. తద్వారా పశుపోషణను మరింత లాభదాయకంగా మార్చుకోవచ్చని తెలిపారు.

-కృత్రిమ గర్భధారణతో ఒకే ఈతలో రెండు ఆడ దూడలు

రైతు ఇంట ఆనందం కృత్రిమ గర్భధారణ ద్వారా హెచ్ఎఫ్ ఆవుకు ఒకే ఈతలో రెండు ఆడ దూడలు జన్మించడంతో రైతు ఆనందం



వ్యక్తం చేశారు. ఆరోగ్యంగా ఉన్న రెండు దూడలను చూసి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. పాడి రైతులకు కృత్రిమ గర్భధారణ ద్వారా నాణ్యమైన పశు సంపదను అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని రైతు తెలిపారు.

అక్టోబర్ 2న మదనపల్లెలో సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ పర్యటన నేపథ్యంలో భద్రత ఏర్పాట్లు పరిశీలిస్తున్న కర్నూల్ రేంజ్ కర్నూల్ రేంజ్ డి ఐ జి కోయ ప్రవీణ్ కుమార్

కదిలించే వార్త సెప్టెంబర్ 30

అక్టోబర్ 2న మదనపల్లెలో సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ మరియు ప్రముఖులు వర్యటించనున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్ గారు పర్యవేక్షించారు. జిల్లా కలెక్టర్ శ్రీ నిశాంత్ కుమార్ ఐఏఎస్, జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారితో కలిసి కొండామారిపల్లి హెలిప్యాడ్, బీకే పల్లి సభావేదిక ప్రాంతాల్లో బందోబస్తు, రూట్ మ్యాప్ ఏర్పాట్లను ఆయన అణువణువూ పరిశీలించారు. వీఐపీల భద్రతలో ఎలాంటి లోపాలకు తావివ్వకూడదని, సభకు వచ్చే ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్, పార్కింగ్ ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని అధికారులను డీఐజీ గారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ మరియు ఇతర అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలి

-కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి

కడప, సెప్టెంబర్ 30: కదిలించే వార్త

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి డిమాండ్ చేశారు. బుధవారం కడప నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ శ్రేణులు కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌కు వ్యతిరేకంగా నిరసన చేపట్టాయి. ఈ సందర్భంగా విజయ జ్యోతి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలని, 2025 జూన్ తర్వాత చేపట్టిన ఓటర్ల జాబితా సవరణను రద్దు చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో 44 లక్షల



ఓట్లు తొలగించారన్నది అన్యాయమని ఆరోపించారు. 2024 ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎన్నికల కమిషనర్, ప్రధాని, కేంద్ర హోంమంత్రి దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గాల కోఆర్డినేటర్లు బండి జకరయ్య, ధ్రువకుమార్ రెడ్డి, ఇర్ఫాన్ భాష, శివమోహన్ రెడ్డి, డీసీసీ నాయకులు దాసరి శ్రీనివాసులు, కోటపాటి లక్ష్మయ్య, పాల్ సుధాకర్, యూత్ కాంగ్రెస్ నాయకులు నందిమండలం వెంకటసుబ్బయ్య, విజయ్ కుమార్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుభాన్ బి, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఆసిఫ్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

షాహిన్ జూనియర్ కళాశాలపై విచారణ జరపాలి

-ఆర్ఎస్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొండంనాటి ప్రశాంత్

కడప, సెప్టెంబర్ 30: కదిలించే వార్త

కడప నగరంలోని షాహిన్ జూనియర్ కళాశాలలో రాత్రి 8 గంటల వరకు "స్టడీ అవర్" నిర్వహిస్తున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించాలని ఆర్ఎస్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొండంనాటి ప్రశాంత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కడప జిల్లా ప్రాంతీయ ఇంటర్మీడియట్ అధికారి (ఆర్ఐఓ)కు వినతిపత్రం సమర్పించారు. విద్యార్థుల ఆరోగ్యం, విశ్రాంతి, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కళాశాల నిర్వహణ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే కళాశాల హాస్టల్‌కు అవసరమైన అనుమతులు, భద్రతా ప్రమాణాలు, వసతి ఏర్పాట్లను అధికారులు పరిశీలించాలని, నిబంధనల ఉల్లంఘనలు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్యంపై తక్షణమే విచారణ చేపట్టి వాస్తవాలను వెల్లడించాలని ప్రశాంత్ కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర, జిల్లా ఉపాధ్యక్షుడు జస్వంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



టీడీపీలోకి భారీగా చేరికలు

-మంత్రి సోదరుడు డాక్టర్ లక్ష్మీప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో చేరికలు

-పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలి

-సమన్వయంతో ముందుకు సాగాలి

రాయచోటి కదిలించే వార్త సెప్టెంబర్ 30

లక్కిరెడ్డిపల్లి మండలం లక్కిరెడ్డిపల్లిలో వైకాపాకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన వారికి డాక్టర్ లక్ష్మీప్రసాద్‌రెడ్డి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పార్టీలోకి కొత్తగా వచ్చిన వారిని ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమన్వయంతో కలుపుకొని ముందుకు సాగాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ గ్రామస్థాయి నుంచి తెలుగుదేశం పార్టీని మరింత పటిష్టం చేయాలని దిశానిర్దేశం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి గ్రామంలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి టీడీపీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. నూతనంగా చేరిన వారితో కలిసి పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు యనమల మదన్‌మోహన్, మార్కెట్‌యార్డు చైర్మన్ డాక్టర్ ఎస్.ఎం.డి. షఫీ నాయక్, మాజీ ఎంపీపీలు ఉమాపతి రెడ్డి, అంబాబతిన రెడ్డయ్య , క్లస్టర్ ఇంచార్జ్ జయరాములు, సింగిల్ విండ్ అధ్యక్షులు దేవానంద రెడ్డి, గంగమ్మ



తల్లి దేవస్థానంచైర్మన్ సోడి వెంకటేశ్వర యాదవ్ ,కాంట్రాక్టర్ వెంకటరామరాజు, పాపయ్య, సుధీర్, మాజీ ఎంపిటిసిలు, సర్పంచులు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాట్సాప్ గ్రూపులో 1024 మంది సభ్యులు

-అతి తక్కువ కాలంలోనే టీడీపీ వాట్సాప్ గ్రూపుల్లో ప్రత్యేక గుర్తింపు

వేంపల్లె సెప్టెంబరు 30 (కదిలించే వార్త):

వేంపల్లె మండలం టీడీపీ యువ నాయకుడు దేవర్ల చంద్రశేఖర్‌రెడ్డి అభిమానులు అల్తాఫ్ (తాళ్లపల్లి), షేక్ అహ్మద్ అలీ (టీడీపీ సేట్) మంగ దొడ్డి గంగాధర, గగ్గుటూరు భాష,ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'దేవర్ల చంద్రశేఖర్‌రెడ్డి దిల్‌మాంగే యువసేన' వాట్సాప్ గ్రూపులో అతి తక్కువ కాలంలోనే 1024 మంది సభ్యులు చేరారు. ఈ సందర్భంగా దేవర్ల చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో అభిమానులు ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.వేంపల్లి మండలంలో టీడీపీకి సంబంధించిన వాట్సాప్ గ్రూపుల్లో తక్కువ వ్యవధిలోనే ఈ గ్రూపు 1024 మంది సభ్యులతో ప్రత్యేక గుర్తింపు పొందిందని అభిమానులు పేర్కొన్నారు. ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలు, మంచి చెడులను తెలుసుకుంటూ ముందుకు



సాగుతున్న ఈ గ్రూపు సభ్యుల మన్ననలు పొందుతోందన్నారు.ఇదే స్ఫూర్తితో ప్రజలతో మరింతగా మమేకమై వారి కష్టనష్టాల్లో తనవంతు సహాయం అందిస్తూ గ్రూపు మరింత విజయవంతంగా ముందుకు సాగాలని అభిమానులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దేవర్ల చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి



అభిమానులు, టీడీపీ కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు.కార్యక్రమంలో అల్తాఫ్, అహ్మద్ అలీ (సేట్), గంగాధర్, గగుటూరి భాష, చిన్న తాజ్, తక్కళ్ల షరీఫ్, శివ, గంగాధర్‌రెడ్డి, హర్షద్‌తో పాటు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సమిష్టి కృషితో సమన్వయంతో ముందుకు వెళ్దాం





-పదవులు మారిన పరిస్థితులు మారిన కార్యకర్తలే పార్టీకి అండ

-పార్టీ శ్రేణులకు ఎంపీ అవినాష్ రెడ్డి దిశా నిర్దేశం

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 30

రానున్న మున్సిపల్ మరియు స్థానిక సంస్థలు ఎన్నికలకు నాయకులు మరియు కార్యకర్తలు సమిష్టి కృషితో సమన్వయంతో పని చేయాలని, పదవులు మారిన పరిస్థితులు మారిన పార్టీకి అండ కార్యకర్తలేనని జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పులివెందులలోని వైయస్సార్ ఆడిటోరియం నందు తన నివాసం వద్ద సింహాద్రిపురం మండలం నేతలు సింహాద్రిపురంలో మరియు కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించి రానున్న ఎన్నికలకు సంబంధించి శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తూ కూటమి ప్రభుత్వం అమలు కాని హామీలను ఆచరణలో పెట్టే ప్రయత్నంలో అబాసపాలవుతుందని సంక్షేమ పథకాల అమలులో చిత్తశుద్ధి లోపించి ప్రజలకు అరకొర ప్రయోజనాలు కల్పిస్తున్నారని, అన్ని విధాలుగా పసుపు శ్రేణులకు ప్రయోజనం కల్పించే విధంగా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వీటన్నింటిని ప్రజలలోకి తీసుకువెళ్లి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు అంతకుముందు తన నివాసం నందు తనను కలిసినటువంటి పార్టీ నాయకులను, శ్రేణులను మరియు ప్రజలను పలకరిస్తూ ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించే ప్రయత్నం చేశారు. పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని నాయకులకు కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని శ్రేణులకు భరోసా కల్పించారు.వేంపల్లి మాజీ జడ్పిటిసి రవికుమార్ తో కలిసి ఎంపీ తో మర్యాదపూర్వకంగా కలిసి వివిధ అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల వైకాపా నాయకులు దేవి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి,హృషీ కేశవరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ్మోహన్ మరియు ఇతర వైకాపా శ్రేణులు నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు

సైబర్ భద్రత, మహిళలు--చిన్నారుల భద్రతపై ప్రజలకు అవగాహన

-దొంగతనాల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి

-పులివెందుల అర్బన్ సి.ఐ పురుషోత్తం రాజులి

పులివెందుల క్రైమ్ కదిలించే వార్త సెప్టెంబర్ 30

జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు బుధవారం పులివెందుల అర్బన్ సి.ఐ పురుషోత్తం రాజు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో కలిసి ప్రజలతో సమావేశం నిర్వహించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, మహిళలు మరియు చిన్నారుల భద్రత, దొంగతనాల నివారణ, రహదారి భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్ల మోసపూరిత ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, అనుమానాస్పద లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత మరియు బ్యాంకింగ్ వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. మహిళలు, చిన్నారులకు సంబంధించిన సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అలాగే



దొంగతనాల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రహదారి భద్రతకు సహకరించాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు

టీటీడీకి స్టూవ్ లు విరాళం. కృతి వాసన్



తిరుమల కదిలించే వార్త 30 సెప్టెంబర్

తిరుమలలో తమిళనాడు రాష్ట్రానికి చెందిన పుష్కర్ ప్రాపర్టీస్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కృతి వాసన్ తిరుమల శ్రీవారి ఆలయ పోటులో వడల తయారీకి అవసరమైన 4 పెద్ద స్టూవ్ లను బుధవారం విరాళంగా అందించారు. ఈ మేరకు దాత తరఫున ఆ సంస్థ ప్రతినిధి శ్రీ మురళీ తిరుమలలోని పిండిమర వద్ద శ్రీవారి ఆలయ పోటు ఏఈవో శ్రీ మునిరత్నం కు స్టూవ్ లను అందజేశారు.

ఎన్టీఆర్ విగ్రహం వద్ద సర్కిల్ ఏర్పాటు చేయాలి

-పాడవైన డివైడర్ తొలగించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి: ఎమ్మెల్సీ

భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

వేంపల్లె సెప్టెంబరు 30 (కదిలించే వార్త):



వేంపల్లె పట్టణంలోని పులివెందుల రోడ్డులో ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఉన్న పాడవైన డివైడర్‌ను తొలగించి సర్కిల్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి ఆర్అండ్‌బీ అధికారులను కోరారు. మంగళవారం కడప కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా అభివృద్ధి సమీక్ష కమిటీ (డీఆర్‌సీ) సమావేశంలో ఆర్అండ్‌బీ శాఖపై జరిగిన సమీక్షలో ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.రాయచోటి, గండి, ఐఐఐటీ వైపు నుంచి కడపకు వెళ్లే వాహనదారులు ఎన్టీఆర్ విగ్రహం వద్ద మార్గం విషయంలో అయోమయానికి గురవుతున్నారని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజల భద్రత దృష్ట్యా సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్సీ సూచనపై ఆర్అండ్‌బీ ఎస్ఈ చంద్రశేఖర్ స్పందిస్తూ సమస్యను పరిశీలించి త్వరితగతిన సర్కిల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వాహనదారులకు ఇబ్బందులు లేకుండా రహదారి భద్రతను మెరుగుపరిచేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.

సీఎం సభకు భోజన ఏర్పాట్ల పరిశీలించిన తెలుగుదేశం పార్టీ నాయకులు మౌర్య రెడ్డి



రాయచోటి కదిలించే వార్త సెప్టెంబర్ 30

చిన్నమండెం మండలం కేసాపురం సమీపంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సభకు హాజరయ్యే నాయకులు, కార్యకర్తల కోసం ఏర్పాటు చేయనున్న భోజన ఏర్పాట్ల స్థలాన్ని మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి మేనల్లుడు మౌర్య రెడ్డి పరిశీలించారు. సీఎం సభకు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలిరానున్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా భోజన ఏర్పాట్లకు అనువైన ప్రదేశం, వసతులు, ఇతర అవసరాలపై సంబంధిత నిర్వాహకులతో మౌర్య రెడ్డి చర్చించారు. సభకు వచ్చే ప్రతి ఒక్కరికీ సౌకర్యవంతంగా ఉండేలా ఏర్పాట్లు పక్కాగా చేయాలని సూచించారుఓ ఎం సభను విజయవంతం చేసే దిశగా ప్రతి ఏర్పాటును సమన్వయంతో ముందుకు తీసుకెళ్తున్నారు.

ఉర్దూ హై స్కూల్ బుచ్చర్ స్ట్రీట్ విద్యార్థులు రాష్ట్రస్థాయి కి ఎంపిక

-పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ షకీరా బేగం

కడప సెప్టెంబర్:30 కదిలించే వార్త



కడప పట్టణంలో మున్సిపల్ కార్పొరేషన్ ఉర్దూ బుచ్చర్ స్ట్రీట్ విద్యార్థులు రాష్ట్రస్థాయి కి టెన్నిస్ అండర్- 19 లో షేక్ మస్తాన్ వల్లీ, ఘూట్కా అండర్ -17 లో షేక్ , ఫ్యూజన్ రాష్ట్ర స్థాయికి ఎంపికైనందుకు ఆనందం వ్యక్తం చేశారు చదువుతో పాటు క్రీడలలో కూడా మంచిగా రాణించాలి జాతీయ స్థాయిలో ఆడాలని మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని పాఠశాల పి.ఈటి ప్రసాద్ ను ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో సికిందర్, జమీల్, నాయిబ్ రసూల్, నజీబ్ చాంద్ బాషా, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రధానాధికారి రాజీనామా చేయాలి: షేక్ మక్బూల్ భాష

కడప సెప్టెంబర్ 30 కదిలించే వార్త



ఆంధ్రప్రదేశ్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియలో భారీగా ఓటర్లను అనర్హులుగా గుర్తించడంపై రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు షేక్ మక్బూల్ భాష ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ పేరుతో ఓటర్ల తొలగింపు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లో 44.28 లక్షల మంది ఓటర్లకు నోటీసులు జారీ కాగా, 1.68 లక్షల మందిని అనర్హులుగా గుర్తించినట్లు అధికారులు వెల్లడించారని తెలిపారు. రాయలసీమలో అనంతపురం, తిరుపతి, అన్నమయ్య, శ్రీ సత్యసాయి, వైఎస్సార్, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పెద్ద సంఖ్యలో ఓటర్లు ప్రభావితమయ్యారని పేర్కొన్నారు. ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న పరిణామాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు

కడప 64వ డివిజన్‌లో 'ఇంటింటా స్వదేశీ' కార్యక్రమం

-64వ డివిజన్ ఇంచార్జి చాగలమర్రి ఓబులేష్



కడప సెప్టెంబర్ 30 కదిలించే వార్త

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు, బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు కడప నగరంలోని 64వ డివిజన్‌లో 'ఇంటింటా స్వదేశీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. డివిజన్ ఇన్‌చార్జి చాగలమర్రి ఓబులేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి స్వదేశీ వస్తువుల వినియోగం వల్ల దేశానికి కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటికి స్వదేశీ వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించే కరపత్రాలు, స్టిక్కర్లను అందజేశారు. స్థానికంగా తయారయ్యే వస్తువులను వినియోగించడం ద్వారా దేశీయ ఉత్పత్తులకు ప్రోత్సాహం లభించడంతో పాటు, దేశ ఆర్థిక వ్యవస్థకు మేలు జరుగుతుందని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చిన్నపురెడ్డి, 10వ బూత్ కమిటీ అధ్యక్షులు గూడూరు నాగసుబ్బయ్య, 10వ బూత్ కమిటీ ప్రధాన కార్యదర్శి గుర్రం ప్రతాప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ా

గౌరవ ప్రభుత్వ విప్ మరియు గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డా. వి.ఎం. థామస్ గారి రేపటి కార్యక్రమ వివర ములు

చిత్తూరు రూరల్ కదిలించే వార్త 30 సెప్టెంబర్



గంగాధ నెల్లూరు నియోజవర్గం పెనుమూరు మండలం చా ర్వణ గారి పల్లి హరిజనవాడలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ వంపిణీ కార్యక్రమం. ఉదయం 1.30 గంటలకు దీజ కాలనీ, పెనుమూరు పెనుమూరు మండలం కార్యక్రమం: పల్లె వండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా జజ రోడ్డు భూమి పూజ కార్యక్రమం. మధ్యాహ్నం 2 గంటలకు :జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెనుమూరు పెనుమూరు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెనుమూరులో ఎడీ-G RAM-G వధకంలో భాగంగా నిర్మించిన జూవీూఖచీణ బౌూూ ప్రహరి గోడప్రారంభోత్సవ కార్యక్రమం. 2.30 గంటలకు MPDO కార్యాలయం పెను మూరు పెనుమూరు మండలం జీడి నెల్లూరు ఐసిడిఎస్ పరిధిలోని పెనుమూరు మండలం అంగనవాడి ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లకు యూనిఫాం చీరల పంపిణీ కార్యక్రమం. మధ్యాహ్నం 3 గంటలకు AMC కార్యాలయం పెనుమూరు మండలం ప్రజా సమస్యల పరిష్కార వేదికూGRSకార్యక్రమం పై తెలిపిన కార్యక్రమాలకు నియోజక AMC కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు సంబంధిత అధికారులు పాల్గొనవలసిందిగా మనవి ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులందరూ పాల్గొని కార్యక్రమాన్ని కవర్ చేయవలసిందిగా కోరడమైనది

మాజీ ఎమ్మెల్సీ, తో టీడీపీ పేర్ల పార్థసారథి మర్యాదపూర్వక కలయిక



వేముల కదిలించే వార్త సెప్టెంబర్ 30

కడప జిల్లాకు స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులుగా నియమితులైన మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర సీడాప్ చైర్మన్ గుణపాటి దీపక్ రెడ్డి ని టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ పేర్ల పార్థసారథి రెడ్డి,మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు

మున్సిపల్ ఎన్నికలపై జనసేన పార్టీ నాయకులు సమీక్ష సమావేశం

-మున్సిపల్ ఎన్నికలపై సమిష్టిగా కృషి చేయాలి జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ కోఆర్డినేటర్ రాజోలు ఎమ్మెల్యే దేవా వరప్రసాద్




చిరాయచోటి కదిలించే వార్త సెప్టెంబర్ 30

నియోజకవర్గంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సమావేశానికి పార్లమెంట్ కోఆర్డినేటర్, రాజోలు ఎమ్మెల్యే శ్రీ దేవా వరప్రసాద్ హాజరయ్యారు. రాజోలు ఎమ్మెల్యే ను జనసేన పార్టీ నాయకులు కొట్టే రాఘవ రాయల్ పూలమాల శాలవతో సత్కరించిన సత్కరించారు. కూటమి పొత్తులో భాగంగా జనసేన పార్టీ కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు పోటీ చేయనున్న ప్రాంతాల్లోని క్షేత్రస్థాయి పరిస్థితులు, స్థానిక సమన్వయం, ఎన్నికల సన్నద్ధత తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. అనంతరం పోటీ చేయనున్న వార్డుల్లోని రాజకీయ పరిస్థితులను పరిశీలించి, స్థానిక నాయకులు, ఆశావహ అభ్యర్థులు, కార్యకర్తల అభిప్రాయాలను స్వీకరించారు. ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి జనసేన పార్టీ నాయకులందరూ కలిసికట్టుగా అవసరమైన కార్యాచరణపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాము శ్రీనివాసులు కొట్టే రాఘవ రాయల్,సతీష్ రాయల్ తదితరులు పాల్గొన్నారు

జర్నలిస్టులపై దాడులపై ప్రత్యేక కమిటీ పునరుద్ధరణ

కదిలించే వార్త సెప్టెంబర్ 30


GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT
General Administration (I&PR) Department – Re-constitution of the High Power Committee to look into the cases of attacks and assaults on Journalists – Orders - Issued.
GENERAL ADMINISTRATION (I&PR) DEPARTMENT
G.O.RT.No. 1913 Dated: 30-09-2026
Read the following:-
1. G.O.Ms.No.16, General Administration (I&PR) Dept., dated: 01.02.2018.
2. G.O.Ms.No.58, General Administration (I&PR) Dept., dated: 21.03.2018.
3. From the Director, I&PR, Vijayawada, Lr.No.3900/MR/2026, dated: 03.08.2026.
....
ORDER:
In the circumstances stated by the Director, I&PR., A.P., in the reference 3rd read above, Government after careful examination, hereby issue orders for re-constitution of the High Power Committee to look into the cases of Attacks and Assaults on Journalists with the following members for a period of two (02) years.

a)	The Minister for Home	Chairman
b)	Minister for Information & Public Relations	Vice-Chairman
c)	Principal Secretary to Govt., Home Department	Member
d)	Principal Secretary to Govt., G.A (Poll) Dept.	Member
e)	Ex-Officio Secretary to Govt., GA (I&PR) Dept.,	Member
f)	Inspector General of Police (Law & Order)	Member
g)	Representatives of recognized print Journalist Unions of Andhra Pradesh: 1. A.P. Union of Working Journalist 2. A.P. Working Journalist Federation 3. A.P. Journalist Forum.	3 (Three) Member
h)	One representative of management of Big Daily Newspapers/ Periodicals as nominated by the Government.	Member
i)	Representative of the Small and Medium daily newspapers Association, A.P.	Member
j)	Representative of A.P. Electronic Media Journalist Association	Member
k)	Representative of Photographers Association	Member
l)	Director, I&PR Department	Member-Convenor
m)	Director, I&PR Dept., may appoint one member on co-option as Ex. Officio member based on the need and importance	Ex. Officio Member

జర్నలిస్టులపై జరిగే దాడులు, దౌర్జన్యాల కేసులను పరిశీలించేందుకు ఏర్పాటు చేసిన హైపవర్ కమిటీని ఏపీ ప్రభుత్వం పునరుద్ధరిస్తూ ఈరోజు ఉత్తర్వులు జారీచేసింది. ఈ కమిటీ రెండేళ్ల పాటు కొనసాగనుంది. కమిటీ సభ్యులు హోం మంత్రి -- చైర్మన్. సమాచార ఐ పౌర సంబంధాల శాఖ మంత్రి -- వైస్ చైర్మన్. హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ. సాధారణ పరిపాలన (Poll) శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ. సాధారణ పరిపాలన (I&PR) శాఖ ఎక్స్-ఆఫీషియో సెక్రటరీ. IGP (Law & Order) గుర్తింపు పొందిన జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు. పెద్ద దినపత్రికలు/పీరియాడికల్స్ మేనేజ్‌మెంట్ ప్రతినిధి. చిన్న, మధ్య తరహా దినపత్రికల సంఘం ప్రతినిధి. ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సంఘం ప్రతినిధి. ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రతినిధి. డైరెక్టర్, I&PR -- మెంబర్ కన్వీనర్. అవసరాన్ని బట్టి మరో సభ్యుడిని కో-ఆప్ట్ చేసే అధికారం కూడా డైరెక్టర్, ×ధా=కు కల్పించారు. జర్నలిస్టులపై జరిగే దాడులు, దౌర్జన్యాల కేసులను పరిశీలించి, సంబంధిత అంశాలపై చర్యలకు దోహదపడే విధంగా ఈ కమిటీ వ్యవహరిస్తుంది.

కమలాపురం నలుగురు మట్కా బీటర్లను పట్టుకున్న పోలీసులు

కమలాపురం కదిలించే వార్త సెప్టెంబర్ 30

కమలాపురం నగర పంచాయతీలో నలుగురు మట్కా బీటర్లను పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుండి 7970 రూపాయలు స్వాధీనం వేసుకున్నారు. మట్కా ఆడుతున్న సైదులు రమణారెడ్డి నరసింహారెడ్డి వెంకటేశు వీరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు

మారెమ్మ జాతరలో పాల్గొన్న ఉమామహేశ్వర నాయుడు...



కళ్యాణదుర్గం నియోజకవర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 30 :

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం శెట్టూరు మండలం యాటకల్లు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీఎంపీపీ రాంభీమప్ప, కో-ఆప్షన్ మెంబర్ సురేష్, మాజీ సర్పంచ్ రామదాసప్ప,సత్తి ఆహ్వానం మేరకు మారెమ్మ జాతరకు హాజరైన నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలారి రంగయ్య, కళ్యాణదుర్గం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి మరియు శెట్టూరు మండల పార్టీ కన్వీనర్ హనుమంత రాయుడు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి తలారి సత్యప్ప, కౌన్సిలర్ లక్ష్మణ్,మల్లికార్జున, ధనుంజయ, పవన్, సురేష్,గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అంకాలమ్మ పేటలో లార్వా సర్వే

-సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 30





పర్వాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు, దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా నివారణే లక్ష్యంగా పులివెందుల అర్బన్ పరిధిలోని అంకాలమ్మ పేటలో బుధవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ముమ్మరంగా ఇంటింటా లార్వా సర్వే నిర్వహించారు. సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు శేషగిరి నాయక్, శ్రీమతి రజియా బేగం, ఆశా కార్యకర్త శ్రీమతి లక్ష్మిదేవి పాల్గొని ప్రతి ఇంటినీ క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

-ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ:

ఇళ్లలోని నీటి తొట్టెలు, డ్రమ్ములు, కూలర్లు, పూలకుండీలను పరిశీలించి, లార్వా వృద్ధి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను స్థానికులకు వివరించారు. నిల్వ ఉన్న నీటిపై మూతలు ఉంచాలని, ప్రతి శుక్రవారం "డ్రైడే - డ్రై డే" పాటించి నీటి నిల్వ పాత్రలను శుభ్రపరుచుకోవాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా మాత్రమే దోమల ఉత్పత్తిని అరికట్టవచ్చని, జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని అవగాహన కల్పించారు.

ఎస్ఎంసీ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయి: ఏఐవైఎఫ్

-నిబంధనల ప్రకారమే నిర్వహించాం: ఎంఈఓ తిరుగుబాణం

బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త సెప్టెంబర్ 30





మండల పరిధిలోని పాఠశాలల్లో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఎస్ఎంసీ) చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నికల నిర్వహణపై వివాదం రాజుకుంది. ఒకవైపు అధికారుల నిర్లక్ష్యం వల్ల నిబంధనలు పక్కనబెట్టారని ఏఐవైఎఫ్ ఆరోపిస్తుండగా, ఆ ఆరోపణలన్నీ అవాస్తవాలని, చేతనైతే నిరూపించాలని విద్యాశాఖ అధికారి సవాల్ విసిరారు.

-నిబంధనలకు విరుద్ధంగా ఎన్నికలు: పెద్దల్లపల్లి ప్రభాకర్

బ్రహ్మంగారిమఠం మండలంలోని పలు పాఠశాలల ఎస్ఎంసీ ఎన్నికల్లో ఎంఈఓ తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఏఐవైఎఫ్ కడప జిల్లా కార్యదర్శి పెద్దల్లపల్లి ప్రభాకర్ ఆరోపించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, అర్హులైన వారితో కమిటీలు వేయాల్సి ఉండగా... పాఠశాలతో ఎలాంటి సంబంధం లేని వ్యక్తులకు చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు కట్టబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల అభివృద్ధి, మౌలిక వసతులు, మధ్యాహ్న భోజన పర్యవేక్షణకు కీలకమైన కమిటీల్లో బాహ్య వ్యక్తులను చేర్చడం వల్ల కమిటీల ఉద్దేశమే దెబ్బతింటుందన్నారు. తక్షణమే ఈ ఎన్నికలపై జిల్లా అధికారులతో విచారణ జరిపించి, బాధ్యులైన ఎంఈఓపై చర్యలు తీసుకోవాలని, అక్రమంగా జరిగిన ఎన్నికలను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

-ఆరోపణల్లో నిజం లేదు.. నిరూపించండి: ఎంఈఓ

ఏఐవైఎఫ్ నాయకులు చేస్తున్న ఆరోపణలను మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) బలంగా తిప్పికొట్టారు. తనపై వస్తున్న విమర్శల్లో ఎలాంటి వాస్తవాలు లేవని, ఎన్నికల ప్రక్రియ అంతా ప్రభుత్వ నిబంధనలకు లోబడి పారదర్శకంగానే జరిగిందని స్పష్టం చేశారు. పాఠశాలతో సంబంధం లేని వారికి పదవులు ఇచ్చామనడం కేవలం దుష్ప్రచారమేనని అన్నారు. ఒక స్థాయి అధికారిపై లేనిపోని ఆరోపణలు చేసే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని, ఆరోపణలు చేస్తున్న నాయకులు వాటిని ఆధారాలతో నిరూపించాలని సవాల్ చేశారు. సరైన ఆధారాలు లేకుండా అధికారుల ప్రతిష్టను దిగజార్చేలా మాట్లాడటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

కడప మేయర్ రేసులో మరో నేత.. రాయల్ బాబు

-వైఎస్ జగన్‌ను కలిసి మేయర్ టికెట్ కోసం అభ్యర్థన

కడప సెప్టెంబర్ 30 కదిలించే వార్త



కడప నగరపాలక సంస్థకు త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో మేయర్ అభ్యర్థిత్వం కోసం మరో నేత తెరపైకి వచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్న రాయల్ బాబు మేయర్ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కోరినట్లు సమాచారం. బుధవారం తాడేపల్లిలోని వైఎస్ జగన్ గెస్ట్‌హౌస్‌లో రాయల్ బాబు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన రాజకీయ ప్రస్థానం, పార్టీ కోసం తాను చేసిన కార్యక్రమాలను వివరించినట్లు తెలిసింది. పార్టీ పట్ల ఎంతోకాలంగా విధేయతతో, నమ్మకంతో పనిచేస్తున్నానని, ఇప్పటివరకు ఎలాంటి పదవిని ఆశించకుండా పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేశానని జగన్‌కు వివరించినట్లు సమాచారం. కడప నగరపాలక సంస్థ మేయర్ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని రాయల్ బాబు ఈ సందర్భంగా అభ్యర్థించినట్లు తెలుస్తోంది. తొలినాళ్ల నుంచే వైఎస్ జగన్‌తో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్న రాయల్ బాబు, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ తనదైన శైలిలో పనిచేస్తున్నట్లు ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. ఇప్పటికే వలువురు జిల్లా నాయకులను కలిసి తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని రాయల్ బాబు కోరినట్లు సమాచారం. తాజాగా పార్టీ అధినేత వైఎస్ జగన్‌ను కలిసి తన మనసులోని మాటను నేరుగా వెల్లడించినట్లు తెలిసింది. మేయర్ పదవిపై తన ఆసక్తితో పాటు, పార్టీ కోసం తాను పడిన కష్టాన్ని కూడా ఆయన వివరించినట్లు సమాచారం. రాయల్ బాబు అభ్యర్థనను వైఎస్ జగన్ సానుకూలంగా విన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కడప మేయర్ అభ్యర్థి ఎంపిక కోసం ఇప్పటికే ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు, ఆ కమిటీ నివేదిక ఆధారంగా అభ్యర్థిత్వంపై నిర్ణయం తీసుకుంటామని జగన్ పేర్కొన్నట్లు సమాచారం. మేయర్ అభ్యర్థి ఎంపికలో పార్టీ నిర్ణయమే కీలకం కానుండటంతో కడప నగర రాజకీయాల్లో ప్రస్తుతం రాయల్ బాబు అభ్యర్థిత్వంపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే పలువురు ఆశావహులు మేయర్ టికెట్ కోసం ప్రయత్నాలు సాగిస్తున్న నేపథ్యంలో రాయల్ బాబు కూడా తన అభ్యర్థిత్వాన్ని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.

పులివెందుల మున్సిపాలిటీ సమస్యలు పరిష్కరించండి





-మున్సిపాలిటీలో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తం

-చెత్త సేకరణ వాహనాల నిర్వహణ సక్రమంగా జరగకపోవడం

-పలు ప్రాంతాల్లో చెత్త పేరుకుపోతున్న పరిస్థితి

-కుక్కలు, పందుల స్వైరవిహారం ప్రజలు తీవ్ర ఇబ్బందులు

-ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులపై మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించలి

-నిర్ణీత గడువులో ఫిర్యాదులకు పరిష్కారం చూపలి

-ఆర్డీవోకు వైఎస్సార్‌సీపీ నేతల వినతి

పులివెందుల,కదిలించే వార్త సెప్టెంబర్ 30:

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న పారిశుద్ధ్యం, మంచినీరు, వీధి దీపాలు, డ్రైనేజీ తదితర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం పులివెందుల రెవెన్యూ డివిజనల్ అధికారి/మున్సిపల్ ప్రత్యేక అధికారికి వినతిపత్రని, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల వట్టణ వైకాపా అధ్యక్షుడు హల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, మాజీ గ్రూప్ ఆఫ్ టెంపుల్ చైర్మన్ సుదికర్, మాజీ అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, మాజీ మున్సిపల్ కో ఆప్షన్ చంద్రమౌళి, వైసిపి మున్సిపల్ విభాగం అధ్యక్షుడు కొంగనపల్లి రవికుమార్, వైసిపి నాయకులు కొంగనపల్లి మురళి,లు కలిసి సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో చిన్నయ్యతో వైసిపి నాయకులు సమస్యలు వివరిస్తూ,గత కొంతకాలంగా మున్సిపాలిటీలో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని, చెత్త సేకరణ వాహనాల నిర్వహణ సక్రమంగా జరగకపోవడంతో పలు ప్రాంతాల్లో చెత్త పేరుకుపోతున్న పరిస్థితి ఉందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అలాగే కుక్కలు, పందుల స్వైరవిహారం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కుక్కల దాడులతో ప్రజలు గాయపడుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో బోర్లలో నీటిమట్టం తగ్గడం, మోటార్లు కాలిపోవడం తదితర కారణాలతో తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని తెలిపారు. వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే పనిచేయని వీధి దీపాలను వెంటనే మరమ్మతు చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో కొత్త లైట్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పలు కాలనీల్లో డ్రైనేజీ, యూజీడీ సమస్యలను పరిష్కరించి, దోమల నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులపై మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత గడువులో పరిష్కారం చూపే విధంగా ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించిన పెండింగ్ పనులు, మౌలిక సదుపాయాల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో వర్యటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని విజ్ఞప్తి చేశారు. "పులివెందుల ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలైన తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, డ్రైనేజీ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలి" అని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

న్యాయవాదుల పట్ల పోలీసుల తీరుమార్చుకోవాలి.

-న్యాయవాదులపై పోలీసులు దాడి చేయడం చాలా దుర్మార్గం
-మాట్లాడుతున్న న్యాయవాదుల సంఘ అధ్యక్షులు రవీంద్ర ప్రసాద్
కమలాపురం కదిలించే వార్త సెప్టెంబర్ 30

న్యాయవాల పట్ల పోలీసుల తీరు రోజు రోజుకు మితి మీరి ప్రవర్తిస్తున్నారని కనీసం మర్యాదను కూడ పాంటించకుండ న్యాయవాదుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ అక్రమ కేసులు కూడా బనహించడం దారుణమని కమలాపురం న్యాయవాదుల సంఘం అధ్యక్షులు రవీంద్రప్రసాద్ తెలిపారు మంగళవారం స్థానిక బార్ కౌన్సిల్ కార్యాలయంలో బెజవాడలో జరిగిన న్యాయవాదుల పై దాడిని ఖండిస్తూ ఆయన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవపదమైన వృత్తిలో ఉంటూంన న్యాయవాదులపై పోలీసులు దాడి చేయడం చాలా



దుర్మార్గమైన హేమమైన చర్య అన్నారు న్యాయవాదులపై రౌడీషీటర్ల ధ్రువీకరిస్తూ కేసులు నమోదు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు న్యాయవాదులపై అక్రమం కేసులు బనాయించడం అందుకు నిరసనగా ఆంధ్ర తెలంగాణ రాష్ట్రంలోని న్యాయవాదులందరూ ఏకమై వారి వరిధిలోని కోర్టులలో పోలీసులపై కేసు నమోదు చేయాలని పోరాటం చేయాలన్నారు న్యాయ శాస్త్రం పరంగా రాజ్యాంగం పరంగా న్యాయవాదుల సత్తా ఏమిటో చూపిద్దామన్నారు భవిష్యత్తులో న్యాయవాదులపై పోలీసు వారు దాడులు గాని అక్రమ కేసులు గాని బనాయి ఇస్తే న్యాయవాదులు చూస్తూ ఊరుకోమని న్యాయపరంగా పోలీసులను ఎదుర్కొంటామ న్నారు న్యాయవాదులపై దాడికి నిరసనగా రెండు రోజులపాటు న్యాయవాదులందరు తమ విధులను బహిష్కరిస్తూ ఉద్యమం చేపడతామని తీర్మానం చేశారమన్నారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కొండారెడ్డి నాగభూషణం రెడ్డి వెంకట శివ మహేష్ మమత రాజేశ్వర్ రెడ్డి ఉదయ్ కిరణ్ గురవయ్య నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఎలమశెట్టి తిప్పేస్వామి మృతి...

-నివాళులర్పించిన ఉమామహేశ్వర నాయుడు...



కళ్యాణదుర్గం నియోజకవర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 30 :

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం రూరల్ మండలం పాపంపల్లి గ్రామానికి చెందిన సమాధి రామన్న సోదరుడు ఎలమశెట్టి తిప్పేస్వామి అనారోగ్య కారణాలతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు ఆయన భౌతిక దేహానికి పూలమాలలువేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో

గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌లో కమలాపురం రైతులు పెద్దఎత్తున భాగస్వాములు కావాలి.

-రాయలసీమ రైజింగ్‌కు రైతులే కీలకం.....
- ట్రాక్టర్ ర్యాలీ ప్రారంభించిన టిడిపి రాష్ట్ర నాయకులు పుత్తా, కడప ఆర్డీవో, అగ్రికల్చర్ ఏడి
కమలాపురం కదిలించే వార్త సెప్టెంబరు 30

రాయలసీమను ప్రపంచస్థాయి ఉద్యాన పంటల కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న "రాయలసీమ రైజింగ్--గ్లోబల్ హార్టికల్చర్ హబ్" కార్యక్రమంలో కమలాపురం నియోజకవర్గం రైతులు పెద్దఎత్తున భాగస్వాములు కావాలని టీడీపీ రాష్ట్ర నాయకుల పుత్తా నరసింహారెడ్డి, పిలుపునిచ్చారు. ఉద్యాన వంటల ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్టోబర్ 2న అన్నమయ్య జిల్లా మదనపల్లెలో రాయలసీమ రైజింగ్--గ్లోబల్ హార్టికల్చర్ హబ్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో ముందస్తు ప్రచార కార్యక్రమాల్లో భాగంగా బుధవారం కమలాపురం నగర పంచాయతీలో నిర్వహించిన భారీ ట్రాక్టర్ ర్యాలీని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, కడప ఆర్డీవో, అగ్రికల్చర్ ఏడితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పుత్తా మాట్లాడుతూ రాయలసీమలో ఉద్యాన పంటలకు ఉన్న అపార అవకాశాలను సద్వినియోగం చేసుకుని రైతులు అధిక ఆదాయం పొందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ఆధునిక సాగు పద్ధతులు, మెరుగైన మార్కెటింగ్, వంట అనంతర నిర్వహణ, శీతల గిడ్డంగులు, విలువ ఆధారిత ఉత్పత్తులు, ఎగుమతులకు అవకాశాలను పెంచడం ద్వారా ఉద్యాన రంగాన్ని మరింత అభివృద్ధి



చేయడమే లక్ష్యమన్నారు. గ్లోబల్ హార్టికల్చర్ హబ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో రైతుల భాగస్వామ్యం అత్యంత కీలకమని తెలిపారు. అలాగే గ్లోబల్ హార్టికల్చర్ హబ్ కార్యక్రమంలో కమలాపురం నియోజకవర్గం నుంచి విస్తృత భాగస్వామ్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని 30 ఉద్యానవన క్లస్టర్ల నుంచి సుమారు 3,000 మంది రైతులు అక్టోబర్ 2న మదనపల్లెలో జరిగే కార్యక్రమానికి హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి క్లస్టర్‌కు రెండు బస్సుల చొప్పున ఏర్పాటు చేసి రైతులను సురక్షితంగా మదనపల్లెకు తీసుకెళ్లి తిరిగి స్వస్థలాలకు చేర్చేలా అధికారులు సమన్వయంతో చర్యలు చేపడుతున్నారని తెలిపారు. రైతులకు తాగునీరు, ఆహారం, ఇతర మౌలిక సదుపాయాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు అక్టోబర్ 2న మదనపల్లెలో ముఖ్యమంత్రి పాల్గొనే గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రారంభ కార్యక్రమానికి జిల్లా నుంచి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర నాయకుల పుత్తా



నరసింహారెడ్డి ,కడప ఆర్డీవో మురళి, ఏడి నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. జిల్లాలోని అన్ని ఉద్యానవన క్లస్టర్ల రైతులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. రైతుల్లో అవగాహన, ఉత్సాహం పెంచేందుకు కమలాపురం నియోజకవర్గాల్లో పెద్ద సంఖ్యలో ట్రాక్టర్లతో ర్యాలీ నీ గురించి స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన సూచించారు. గ్లోబల్ హార్టికల్చర్ హబ్ కార్యక్రమం ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సామాజిక మాధ్యమాలు, పత్రికలు, ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రాయలసీమను ప్రపంచ ఉద్యాన పంటల కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యానికి మద్దతు తెలిపారు. ఉద్యాన పంటల సాగు, మార్కెట్ అవకాశాలు, ఆధునిక సాగు విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏవో సరస్వతి, తాహసిల్దార్ శ్రీనివాసరెడ్డి, హార్టికల్చర్ ఏవో , రైతులు,ఉద్యానవన, వ్యవసాయ, ఏపీఎంఐపీ, గ్రామీణాభివృద్ధి తదితర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వరుపుల సుబ్బారావును కలిసిన కూటమి నేతలు

-లింగంపర్తిలో జనసేన నేత నివాసంలో అల్పాహార విందు..
-పార్టీ బలోపేతంపై చర్చ





ఏలేశ్వరం,సెప్టెంబర్ 30 (కదిలించే వార్త) :

కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో ఇటీవల జనసేన పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావును కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మర్యాదపూర్వకంగా కలిశారు. సుబ్బారావు నివాసంలో జరిగిన అల్పాహార విందులో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు వరుపుల సత్యప్రభ, జ్యోతుల నెహ్రూతో పాటు పలువురు కూటమి నాయకులు వరుపుల సుబ్బారావును అభినందించారు.నాయకులను సుబ్బారావు శాలువాలతో సత్కరించి, పూలమాలలతో సన్మానించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమక్షంలో ఇటీవల జనసేన పార్టీలో చేరిన వరుపుల సుబ్బారావు మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు ఆకర్షితుడై జనసేనలో చేరినట్లు తెలిపారు. తనను అభినందించేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో జనసేన శ్రేణులతో కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అభివృద్ధి కొనసాగుతోందని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధించేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, కుడా చైర్మన్ తలాటం సత్య, టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబి, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, తుని జనసేన నేత యనమల కృష్ణుడు, టీడీపీ మండల అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం; ఉమామహేశ్వరి నాయుడు...



కళ్యాణదుర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 30 :

కళ్యాణదుర్గం మండల పరిధిలో ఉన్న ఎంపీటీసీలు పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా ఎంపీటీసీలకు ఎంపీపీ మార్తమ్మ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 30-09-2026 న అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రంలో ఈ కార్యక్రమానికి నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య, కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు, రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి లు ముఖ్య



అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర నాయుడు మాట్లాడుతూ, మొదటిసారి ముఖ్యమంత్రి అయినా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కులం మతం చూడకుండా అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా సంక్షేమాన్ని అందించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చిన వాటిని అమలు పరచడంలో విఫలమైందని విమర్శించారు.ఎన్నికల సమయంలో "నేను శ్రీమంతుడిని, నాకు డబ్బు అవసరం లేదు" అని చెప్పిన MLA సురేంద్రబాబు, ప్రస్తుతం



ఇసుక, కంకర, మద్యం వ్యాపారాలు చేసుకుంటున్నారని తెలియజేశారు.ఆయన వ్యాపారాలే పరమవధిగా చేసుకుంటూ కళ్యాణదుర్గం ప్రాంత రైతుల పాలిట శాపంగా మారారని పేర్కొన్నారు.కళ్యాణదుర్గం నియోజకవర్గంలో వైసీపీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి రానున్న స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అనంతరం పదవీ విరమణ చేస్తున్న ఎంపీటీసీలను ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో విద్యా ప్రమాణాల పెంపునకు ప్రత్యేక దృష్టి

-విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, ఆత్మవిశ్వాసం కల్పించడమే లక్ష్యం
-మంత్రి సత్యకుమార్ చొరవతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు విద్యా వికాసం
-విద్యార్థుల సమగ్ర వికాసానికి సత్యకుమార్ చొరవతో విద్యా వికాసం
-విద్యా వికాసం కేంద్రాలను సందర్శించిన మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు....
ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబరు 30:--

ధర్మవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య, సరైన మార్గదర్శకత్వం అందించడంతో పాటు వారిలో ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకతను పెంపొందించే లక్ష్యంతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ చొరవతో, సంస్కృతి సేవా సమితి సహకారంతో ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'విద్యా వికాసం--విద్యా వాహిని' కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ధర్మవరం పట్టణంలోని మార్కెట్ స్ట్రీట్ ప్రాంతంలో మున్సిపల్ ప్రైమరీ పాఠశాలల విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న భగత్ సింగ్, అల్లూరి విద్యా వికాసం కేంద్రాలను బుధవారం సాయంత్రం హరీష్ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించిన ఆయన, వారి



చదువు, అభ్యసన విధానం, విద్యా కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఆసక్తిగా చదువుకోవాలని, అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు సరైన మార్గదర్శకత్వం అందించాలనే ఉద్దేశంతో విద్యా వికాసం, విద్యా వాహిని కార్యక్రమాలను ప్రారంభించినట్లు తెలిపారు. విద్యార్థుల్లో ప్రాథమిక అభ్యాస సామర్థ్యాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను పెంపొందించేలా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ధర్మవరం అర్బన్,



రూరల్‌తో పాటు బత్తలవల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాల్లో మొత్తం 30 ఉచిత విద్యా వికాసం కేంద్రాలను ఏర్పాటు చేసి 30 మంది స్థానిక ట్యూటర్ల ద్వారా 843 మంది విద్యార్థులకు విద్యా సహాయం అందిస్తున్నట్లు హరీష్ బాబు వివరించారు. అలాగే నియోజకవర్గంలోని 40 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యా వాహిని కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసి, వారికి భవిష్యత్ అవకాశాలపై అవగాహన కల్పించడంతో పాటు ఉన్నత లక్ష్యాలను సాధించేలా ప్రోత్సహించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని హరీష్ బాబు పేర్కొన్నారు.

ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి



గండేపల్లి సెప్టెంబర్ 30 (కదిలించేవార్త):

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన రెండున్నర సంవత్సరాల కాలంలో ప్రజా సంక్షేమం కోసం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలు నాయకులకు గండేపల్లి క్లస్టర్ ఇంచార్జ్ జాస్తి వసంత్ టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి కోర్పు సాయి తేజ్ మాజీ వైస్ ఎంపీపీ కుంచె రాజా పరిమి బాబు అన్నారు.పల్లె పండగలో భాగంగా ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల కాలంలో అమలు చేసిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చింది అందులో భాగంగా బుధవారం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ టిడిపి జిల్లా పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ఆదేశాల మేరకు కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు గండేపల్లి మురారి టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ జాస్తి వసంత్ నాయికంపల్లి సూరంపాలెం జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి కోర్పు సాయి తేజ్ మాజీ వైస్ ఎంపీపీ కుంచే రాజా రామయంపాలెం సీనియర్ నాయకులు పరిమిబాబు సమావేశాలకు హాజరయ్యారు.ముందుగా నియోజవర్గంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముద్రించిన పుస్తకాల్లో ఉన్న పథకాలను కార్యకర్తలకు చదివి వినిపించారు. కార్యకర్తల ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బొల్లంరెడ్డి రామకృష్ణ వెలమాటి కాశి ఇప్పెర్ల సురేష్ పండు అలాగే కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

మహిళా సాధికారత, చిరువ్యాపారుల అభ్యున్నతికే ప్రాధాన్యత

-మెప్మా అధికారులతో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి
-క్యాంప్ కార్యాలయంలో మెప్మా అధికారులతో సమీక్ష
-బళ్లారి బైపాస్ లో రూ.4.50 కోట్లతో చేపట్టిన స్మార్ట్ స్ట్రీట్ ప్రాజెక్టుపై ప్రత్యేక చర్చ
అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 30 :

అనంతపురం నగరంలో చిరువ్యాపారుల జీవనోపాధిని మెరుగువరచడం, మహిళా సాధికారతను పెంపొందించడమే ధ్యేయంగా పని చేయాలని మెప్మా అధికారులకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో మెప్మా అధికారులు భవాని, కాటమయ్య, ఇతర అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగరంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్మార్ట్ స్ట్రీట్, ప్రాజెక్టు పురోగతి, మహిళా సంఘాల ద్వారా నిర్వహించాల్సిన తృప్తి క్యాంటీన్లు, డ్వాక్రా మహిళా పొదుపు సంఘాల ప్రగతిపైనే చర్చించారు. బళ్లారి బైపాస్ లోని అన్నా క్యాంటీన్ వద్ద, ఫ్లైఓవర్ కింద ఉన్న ఖాళీ స్థలంలో రూ. 4.50 కోట్ల వ్యయంతో అత్యాధునిక స్మార్ట్ స్ట్రీట్ ను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. గతంలో అవరిశుభ్రంగా ఉన్న ఈ ప్రాంతాన్ని ఆధునీకరించి, చిరువ్యాపారుల కోసం ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేయనున్నారు. దీనివల్ల ఎంతోమంది వ్యాపారులకు సురక్షితమైన ఉపాధి లభించడమే కాకుండా ఆ మార్గంలో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందన్నారు. ఇక్కడ క్యాంటీన్లు ఏర్పాటు చేసుకునే అంశం మీద మహిళలను ప్రోత్సహించాలని ఆయన సూచించారు. మెప్మా ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళల ద్వారా తృప్తి క్యాంటీన్లు నిర్వహించేలా చూడాలన్నారు. ప్రజలకు అత్యంత తక్కువ ధరలోనే నాణ్యమైన, పరిశుభ్రమైన మరియు రుచికరమైన భోజనం అందించడమే ఈ క్యాంటీన్ల ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని మరికొన్ని ప్రధాన రద్దీ కూడళ్లు, బస్ స్టాండ్ల పరిసర ప్రాంతాలలో వీటిని త్వరితగతిన విస్తరించడానికి వీలుగా స్థలాల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మహిళా స్వయం సహాయక



సంఘాలు ఆర్థికంగా మరింత బలోపేతం కావడానికి బ్యాంక్ లింకేజీ రుణాలు సకాలంలో అందేలా చూడాలని సూచించారు. అర్హులైన ప్రతి మహిళా సంఘానికి ప్రభుత్వ పథకాల ద్వారా గరిష్ట ఆర్థిక తోడ్పాటు అందించాలన్నారు. రుణాలు తీసుకున్న వారు సక్రమంగా చెల్లించే విధంగా చూడాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో ప్రభుత్వ భూములు

గండేపల్లి సెప్టెంబర్ 30 (కదిలించేవార్త):



కాకినాడ జిల్లా గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామం లో 363 సర్వే నంబర్ గల ప్రభుత్వ భూమి, 4 ఎకరాల 38 సెంట్లు గల పంట కాలువ భూమి ని కొందరు వ్యక్తులు కబ్జా చేసి అనుభవించడం జరుగుతుంది,సదరు ఈ సమస్య పై గండేపల్లి తహసీల్దార్ వారికి నెల రోజులు క్రితం పిర్యాదు చేసినప్పటికి వారు దీనిపై నిమ్మకు నేరేతినట్టుగా వ్యవహరిస్తున్నారు,ప్రభుత్వ భూమి పై మాకు హక్కు ఉందని మా వద్ద పత్రాలు ఉన్నాయని కబ్జా దారుడు చెప్పడం గమనార్హం.ఇదే విదంగా మండలంలో చాలా చోట్ల ప్రభుత్వ భూములు ప్రేవేట్ వ్యక్తులు చేతుల్లో ఉన్నట్టు ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి, దీని పై ఉన్నత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని రైతులు కోరుతున్నారు.

భావవరం ఫిల్టర్ వాటర్ ప్లాంట్ పరిశీలించిన తుమ్మలపల్లి రమేష్

-బల్లి ఘటనపై ఆగ్రహం

-ప్లాంట్ నిర్వహణపై అధికారులు జాగ్రత్త బాధ్యతగా వహించాలి





జగ్గంపేట,సెప్టెంబర్ 30 (కదిలించే వార్త) :

జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట మండలం భావారం గ్రామంలోని ఫిల్టర్ వాటర్ ప్లాంట్‌ను జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ బుధవారం పరిశీలించారు.ప్లాంట్‌లో బల్లి పడినట్లు మంగళవారం రాత్రి సమాచారం అందడంతో వెంటనే అక్కడికి చేరుకుని పరిస్థితిని స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా నీటి ట్యాంకులు, ఫిల్టరింగ్ ప్రక్రియ, పరిసరాల పరిశుభ్రత, ప్లాంట్ నిర్వహణ తీరును పరిశీలించారు.శుభ్రత, నిర్వహణ విషయంలో నిర్లక్ష్యం కనిపించడంపై సంబంధిత సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు అందించే తాగునీటి విషయంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.రమేష్ పరిశీలనతో అప్రమత్తమైన అధికారులు డీఈ, ఏఈలు ఫిల్టర్ వాటర్ ప్లాంట్ వద్దకు చేరుకున్నారు. ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందేలా ప్లాంట్ నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని రమేష్ వారికి సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.అనంతరం తుమ్మలపల్లి రమేష్ జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్‌కు ఫోన్ చేసి బల్లి ఘటనతో పాటు ప్లాంట్‌లోని ప్రస్తుత పరిస్థితిని వివరించారు. తాగునీటి భద్రత దృష్ట్యా వాటర్ బెడ్‌పై మెష్‌లు ఏర్పాటు చేసి, బల్లులు, ఇతర కీటకాలు లోపలికి ప్రవేశించకుండా తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ భావారం వాటర్ ప్లాంట్ ద్వారా జగ్గంపేట నియోజకవర్గంలోని రెండు మండలాల ప్రజలకు తాగునీరు అందుతున్నందున, ఇలాంటి కీలకమైన ప్లాంట్ నిర్వహణ సక్రమంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వం ద్వారా జల జీవన్ మిషన్ నిధులను తీసుకువచ్చి గ్రామాల్లో తాగునీటి సౌకర్యాల కల్పనతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతులను ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలంటే అధికారులు వాటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తుమ్మలపల్లి రమేష్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రామవరంలో మెయిన్ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

-కిలోమీటర్ కాలినడకన రోడ్డు పనుల పరిశీలన

-ప్రజల అభ్యర్థనకు అనుగుణంగా రోడ్డు పూర్తి చేయండి

-అధికారులకు ఆదేశం





జగ్గంపేట,సెప్టెంబర్ 30 (కదిలించే వార్త) :

జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో జాతీయ రహదారి నుండి ముత్యాలమ్మ చెరువు వరకు నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు పనులను జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.కిలోమీటర్ మేర కాలినడకన రోడ్డు వెంబడి నడుస్తూ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.రోడ్డు నాణ్యత, కొలతలు, మెటీరియల్ వినియోగంపై అధికారులను ప్రశ్నించారు.గ్రామస్తుల నుంచి వచ్చిన అభ్యర్థనలు , సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని ఆర్ అండ్ బి డీఈ కేఎస్ రాఘవరావు, కాంట్రాక్టర్ కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ప్రజాధనంతో చేసే పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ వడేది లేదని, అంచనాలకు తగ్గట్టుగా పకడ్బందీగా రోడ్డు పూర్తి చేయాలని తేల్చి చెప్పారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.కూటమి ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, రామవరం రోడ్డును త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు అడబాల వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, మాజీ సర్పంచ్ మండపాక చిన్న, జిల్లా విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షుడు మండపాక అప్పన్న దొర, సీనియర్ వార్డు సభ్యులు మండపాక వెంకటేశ్వరరావు(మణికంఠ), జనసేన మండల యువత అధ్యక్షులు మొగిలి గంగాధర్, జనసేన పార్టీ మాజీ ఎంపీటీసీ దొడ్డ శ్రీను టీడీపీ నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బూరుగుపూడి హై స్కూల్ విద్యా కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం - చైర్మన్ గా శెట్టి రామకృష్ణ



జగ్గంపేట, సెప్టెంబర్ 29 (కదిలించే వార్త) :

కిర్లంపూడి మండలం బూరుగుపూడి జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు అన్ని కులాలకు, అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ ఏకగ్రీవంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో చైర్మన్ గా చైర్మన్. శెట్టి రామకృష్ణ,వైస్ చైర్మన్.. బత్తిన రాణి..ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ శెట్టి రామకృష్ణ మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ పెద్దలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. జగ్గంపేట శాసనసభ్యుడు జ్యోతుల నెహ్రూ, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ సహకారంతో పాఠశాలను అన్ని విధాలా అభివృద్ధి చేసి విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన విద్య అందిస్తామని హామీ ఇచ్చారు.నూతనంగా ఎన్నికైన పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా నియమితులైన సందర్భంగా వారందరికీ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కుంచే తాతాజీ, పాఠం శెట్టి రవి ఆధ్వర్యంలో పూలమాలతో సాల్వాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠంశెట్టి నాగేశ్వరరావు(మీసాలు), పాఠం శెట్టి విశ్వనాథం, బాలుకుల చిన్నోడు, పాఠం శెట్టి కొండ రాజులు, బాలుకుల చిన్నోడు, మురసత్తిబాబు,సోమువుచ్చయ్య, బాలిన తాతాజీ, కర్నాకుల వీరబాబు, కుంచే శ్రీనివాస్,జనసేన నాయకులురామిశెట్టి రాజు, ఉలిసి శ్రీనివాస్, కర్నాకుల సత్తిబాబు. పాఠం శెట్టి రాంబాబు పాఠం శెట్టి ప్రెసిడెంట్ గురజాపు సత్తిబాబు కన్ని శీను కూటమి నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



-ఉద్యాన రంగంలో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

..ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

-ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో డ్రోన్ ఫ్లై షోను ప్రారంభించిన

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 30 :

అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కాలేజీ క్రీడా ప్రాంగణంలో బుధవారం రాత్రి నిర్వహించిన "గ్లోబల్ హార్టికల్చర్ హబ్ -- రాయలసీమ రైజింగ్" ఔట్‌రీచ్ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డ్రోన్ ఫ్లై షో ద్వారా ఉద్యాన రంగం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, రాయలసీమ అభివృద్ధి అవకాశాలపై అవగాహన కల్పించే వీడియోను ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తో కలిసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. రాయలసీమ ప్రాంతానికి ఉద్యాన రంగం ఎంతో కీలకమని, రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఉద్యాన పంటల ద్వారా మెరుగైన ఆదాయం సాధించేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. రాయలసీమలో ఉద్యాన పంటలకు ఉన్న అనుకూల వాతావరణం, రైతుల అనుభవం, భౌగోళిక ప్రత్యేకతలను సద్వినియోగం చేసుకుని ఈ ప్రాంతాన్ని "గ్లోబల్ హార్టికల్చర్ హబ్"గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. డ్రోన్లు, ఆధునిక సాగు పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం వంటి వాటిని వ్యవసాయ రంగంలో విస్తృతంగా వినియోగించడం ద్వారా రైతులకు ఖర్చులు తగ్గడంతో పాటు ఉత్పాదకత పెరిగే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులకు మార్కెట్ సదుపాయాలు, విలువ ఆధారిత ఉత్పత్తులు, ఆధునిక సాంకేతికత అందుబాటులోకి వస్తే ఉద్యాన రంగం మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, రాయలసీమ రైతుల అభ్యున్నతికి అవసరమైన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.





మరోసారి నగరంలో దగ్గుపాటి మార్క్ డెవలప్మెంట్



-నగరంలో ఒకే రోజు రూ.2.66కోట్ల అభివృద్ధి పనులకు భూమి పూజ

-టవర్ క్లాక్-రైల్వే స్టేషన్ వరకు రూ.1.12కోట్లతో ఫుట్‌పాత్,

రోడ్డు పనులు ప్రారంభం

-అభివృద్ధి విషయంలో రాజీ లేదు..మాకు వైసీపీతో పోటీనే

కాదన్న దగ్గుపాటి

-పల్లెలతో పాటు పట్టణాల్లోనూ మునుపెన్నడూ లేని విధంగా

ప్రగతి..ఎంపీ అంబికా

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 30 :

అనంతపురం నగరంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మరోసారి రికార్డ్ స్థాయిలో అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఒకే రోజు 2కోట్ల 66లక్షల రూపాయల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవితో కలిసి ఈ పనుల్ని ప్రారంభించారు. టవర్ క్లాక్ నుంచి రైల్వే స్టేషన్ వరకు రూ.1.12కోట్లతో ఫుట్‌పాత్, రోడ్డు పనులు, రాజా, రమణ, రమేష్ థియేటర్ వద్ద 60లక్షలతో శంకుస్థాపన చేశారు. మరో 60లక్షలతో మైనార్టీ కమిటీ హాల్ ను ప్రారంభించారు. అలాగే 41వ డివిజన్ లోని తిరుమల నగర్ లో రూ.8.80లక్షలతో సీసీడ్రైన్, కల్వర్టుకు, 48వ డివిజన్ రజకనగర్ బ్రిడ్జి వద్ద రూ.17లక్షలతో సిసి డ్రైన్, సిసి రోడ్డు పనులు, 48వ డివిజన్ శాంతినగర్ 1వ క్రాస్ లో రూ.20లక్షలతో సీసీరోడ్డు, సీసీ డ్రైన్ కు, 48వ డివిజన్ శాంతినగర్ సర్కిల్లో రూ.40లక్షలతో సీసీ రోడ్డు, 45వ డివిజన్ సునీతనగర్ లో రూ.8.40లక్షలతో సీసీరోడ్డుకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు, స్థానిక కూటమి పార్టీల ముఖ్య నాయకులు, మున్సిపల్ అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ కేవలం 26 నెలల స్వల్ప కాలంలోనే అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో రూ.1300 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశామని వెల్లడించారు. నగరంలో రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతుల సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తున్నామన్నారు. ఇటీవలే రూ.107.71 కోట్లతో తాగునీరు, వేస్ట్ వాటర్ మేనేజ్మెంట్ ప్లాంట్‌ను ప్రారంభించామని, రాబోయే ఆరు నెలల్లోనే దీనిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. అలాగే హైబ్రిడ్ యాన్యుటి మోడల్ (నూమీ) పథకం కింద రూ.50 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించామని.. వచ్చే నెలలో మరో రూ.160 కోట్ల భారీ బడ్జెట్‌తో నగరవ్యాప్తంగా అత్యాధునిక డ్రైనేజీల నిర్మాణం చేపట్టబోతున్నామని చెప్పారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అనంతపురం నగరం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని, ఎక్కడా కనీస అభివృద్ధి పనులు జరగలేదని ఎమ్మెల్యే తీవ్ర విమర్శలు చేశారు. అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, మాకు వైసీపీతో పోలికే లేదన్నారు. మరోవైపు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నాయకత్వంలో అనంతపురం నగరంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అద్భుతమైన ప్రగతి పనులు జరుగుతున్నాయని కొనియాడారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రతి మారుమూల కాలనీని అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, ప్రగతికి కట్టుబడి ఉందనడానికి ఒకే రోజు రాష్ట్రవ్యాప్తంగా పల్లె పండుగ 3.0 పేరుతో 16 వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడమే నిదర్శనం అని పేర్కొన్నారు.





కూటమి ప్రభుత్వ రెండేళ్ల విజయాలు ప్రజల్లోకి

-రావులమ్మ నగర్ లో ప్రత్యేక సంచికలపై కార్యకర్తలకు దిశానిర్దేశం

-గ్రామంలో ప్రచారం నిర్వహణ

జగ్గంపేట,సెప్టెంబర్ 30 (కదిలించేవార్త) :

కాకినాడ జిల్లా జగ్గంపేట పట్టణం రావులమ్మ నగర్ లోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పల్లె వండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో చేవట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన ప్రత్యేక సంచికల ద్వారా ప్రజల్లోకి వెళ్లే ప్రచార కార్యక్రమంపై సమీక్షా సమావేశం జరిగింది. అనంతరం గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రచారం నిర్వహించారు.రాష్ట్ర టీడీపీ సీనియర్ నేత, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎస్వీవీఎన్ అప్పలరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పరిశీలకులుగా కాకినాడ జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి రేఖా బుల్లిరాజు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు, క్లస్టర్ ఇంచార్జ్ దేవరపల్లి మూర్తి, టౌన్ టీడీపీ అధ్యక్షుడు పాండ్రంగి రాంబాబు హాజరై కార్యకర్తలకు ప్రచార సరళిపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి వర్వం కొనసాగుతోందన్నారు. గత రెండేళ్లలో నియోజకవర్గంలో సంక్షేమ పథకాలకు రూ.171.80 కోట్లు, అభివృద్ధి కార్యక్రమాలకు రూ.418.12 కోట్లు, మొత్తంగా రూ.589.92 కోట్ల నిధులు వెచ్చించినట్లు సంచిక ద్వారా ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు.పేదల ఆర్థిక ప్రగతికి బాటలు వేసేలా అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, తల్లికి వందనం, మత్స్యకార భరోసా, దీపం పథకం, ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలతో పాటు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా పేద ఆడపిల్లలకు పెళ్లి కానుకగా ఒక్కొక్కరికి రూ.20 వేలు, గోశాలలకు 181 గడ్డి సమకూర్పు, ఉచిత డీఎస్సీ కోచింగ్ ద్వారా 23 మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు, ఇరిపాక-తిరుమాలి స్టీల్ బ్రిడ్జి నిర్మాణం, ప్రైమరీ స్కూళ్లకు మౌలిక వసతులు, ల్యాప్ టాప్ లు, పుస్తకాల పంపిణీ వంటి 12 రకాల సేవా కార్యక్రమాలను హైలైట్ చేస్తూ ఇంటింటికీ వెళ్లాలని సూచించారు.అలాగే నియోజకవర్గంలో పి 4 కార్యక్రమం కింద జగ్గంపేట మండలంలో గుర్రంపాలెం రోడ్డులో 10 గ్రామాలకు చెందిన 43 మందికి ఉపాధి కల్పన, మల్లిసాల గ్రామంలో 3 అంగన్వాడీ కేంద్రాలకు రూ.10 లక్షలతో ఆధునికీకరణ వంటి అభివృద్ధి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు రాయి సాయి యూనిట్ ఇన్చార్జిలు రీస్ రమణ, గొర్ల వీరబాబు, ఆయిల్ స్వామి, బండారు నాని, వేములకొండ జోగారావు, గెద్దాడ సత్యవేణి, ముక్క పాలు బాబు, వలివెల ఏసుబాబు, పీలా మహేష్, కేను బోయిన చిన్ని, నేదూరి గణేష్, వేములకొండ జోగారావు, కోండ్రోతు శ్రీను, వాకా గోవిందు, నాండ్ల చిరంజీవి, తుమ్మల కిషోర్, సాంబతుల చంద్రశేఖర్ టీడీపీ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తక్షణం అమలు చేయాలి -- సాకే నరేష్

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 30 :

న్యాయవాదులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులు, వేధింపులు మరియు ఇతర భద్రతా సమస్యలను అరికట్టేందుకు న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేకమైన సమగ్ర చట్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం తీసుకురావాలని బీసీ న్యాయవాదుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాకే నరేష్ డిమాండ్ చేశారు. బీసీ న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, న్యాయ వ్యవస్థలో న్యాయవాదులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రజలకు న్యాయం అందించేందుకు న్యాయవాదులు కోర్టుల్లో నిరంతరం సేవలందిస్తున్నారని, బాధితులు, నిందితులు, వివిధ వర్గాల ప్రజల హక్కుల పరిరక్షణ కోసం చట్టపరంగా వాదించడం వారి వృత్తిపరమైన బాధ్యత అని పేర్కొన్నారు. అయితే, తమ వృత్తి నిర్వహణలో భాగంగా కొంతమంది న్యాయవాదులు వ్యక్తిగత బెదిరింపులు, దాడులు, వేధింపులు మరియు తీవ్ర వృత్తిపరమైన ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నారని సాకే నరేష్ అన్నారు. ఇలాంటి వరిస్థితుల్లో న్యాయవాదులకు సమగ్ర చట్టపరమైన రక్షణ కల్పించడం అత్యవసరమని పేర్కొన్నారు. "న్యాయవాదులకు రక్షణ కల్పించడం అంటే కేవలం ఒక వృత్తికి రక్షణ కల్పించడం కాదు. న్యాయం కోసం కోర్టును ఆశ్రయించే ప్రతి పౌరుడి న్యాయ హక్కులను బలోపేతం చేయడం కూడా" అని సాకే నరేష్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదుల సంఘాలతో సంప్రదింపులు జరిపి, న్యాయవాదుల భద్రతకు సంబంధించిన సమగ్ర చట్టాన్ని రూపొందించి తక్షణం అమలు చేయాలని ఆయన కోరారు. ఇటీవల విజయవాడలో న్యాయవాదిపై జరిగిన దాడిని బీసీ న్యాయవాదుల సంఘం తీవ్రంగా ఖండిస్తోందని సాకే నరేష్ తెలిపారు. న్యాయవాదులపై దాడులకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ న్యాయవాదుల సంఘం రాష్ట్ర కార్యదర్శి నారాయణ స్వామి, మల్లేష్, నాగభూషణ, మంజునాథ్, శ్రీనివాసులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు





ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహణ

అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, సెప్టెంబర్ 30 :

అనంతపురము నగరపాలక సంస్థ లో పనిచేస్తున్న వబ్లిక్ హెల్త్ వర్కర్ల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా, కమిషనర్ ఆదేశాల మేరకు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా ఈ రోజు, బుధవారం ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరాలను నిర్వహించడం జరిగింది. నగరంలోని 6 సర్కిళ్ల పరిధిలో ఉన్నఅర్బన్ హెల్త్ సెంటర్లలో ఈ వైద్య ఆరోగ్య శిబిరాలను నిర్వహించారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా. రాజా రవీంద్రనాథ్ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరాల్లో వబ్లిక్ హెల్త్ వర్కర్ల ఆరోగ్య పరిస్థితులను వైద్య సిబ్బంది పరిశీలించి, అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన వైద్య సలహాలు, సూచనలు అందించారు. నగర పరిశుభ్రతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం, సంక్షేమానికి నగరపాలక సంస్థ ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా. రాజా రవీంద్రనాథ్ చౌదరి తెలిపారు. పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే నగరంలో పారిశుధ్య కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 6 సర్కిళ్లకు చెందిన శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సంబంధిత శానిటేషన్ సెక్రటరీలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో గొలుసు దొంగలపై పోలీసుల 'స్పెషల్ ఫోకస్ '

-జిల్లా ఎస్పీ ఆదేశాలతో రంగంలోకి పోలీసులు.. అణువణువూ తనిఖీలు

-ఒంటరిగా వెళ్లే మహిళలు అప్రమత్తంగా ఉండాలి







అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 30 :

జిల్లా వ్యాప్తంగా ఇటీవల చోటుచేసుకుంటున్న గొలుసు దొంగతనాల (చైన్ స్నాచింగ్) ఘటనలపై జిల్లా పోలీస్ యంత్రాంగం తీవ్రంగా స్పందించింది. మహిళల రక్షణే ధ్యేయంగా జిల్లా ఎస్పీ పి. జగదీష్ IPS ఆదేశాల మేరకు పోలీసులు తనిఖీలను, నిఘాను తీవ్రతరం చేశారు. ఒంటరిగా వెళ్లే మహిళలే లక్ష్యంగా దుండగులు స్నాచింగులకు పాల్పడుతున్న నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా మహిళలు కొన్ని ముందస్తు జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

-ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలుి :

మహిళలు రద్దీ లేని సందులు, చీకటిగా ఉండే రహదారుల్లో ఒంటరిగా నడిచేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి. బంగారు గొలుసులు ప్రదర్శితమయ్యేలా వెళ్లకుండా, కొంగు లేదా చున్నీతో కప్పుకోవడం శ్రేయస్కరం . తెలియని వ్యక్తులు ఆ చిరునామా, ఈ చిరునామా అని అడుగుతూ ద్విచక్ర వాహనాలపై వద్దకు వస్తే తగినంత దూరం పాటించాలి. ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్ వెళ్లే మహిళలు గుంపులుగా వెళ్లడం మంచిది. ఇళ్ల ముందు ముగ్గులు వేసే సమయంలో, కూరగాయల కొనుగోలు సమయంలో పరిసరాలను గమనిస్తూ ఉండాలి . అనుమానాస్పదంగా ఎవరైనా వ్యక్తులు లేదా వాహనాలు సంచరిస్తున్నట్లు కనిపిస్తే వెంటనే ఉచిత హెల్ప్‌లైన్ నంబర్ 112 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలి.

-జిల్లావ్యాప్తంగా నిఘా ముమ్మరం

జిల్లా ఎస్పీ జగదీష్ IPS ఆదేశాల మేరకు జిల్లా సరిహద్దులతో పాటు అన్ని ప్రధాన కూడళ్లలో పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు (కార్డన్ సెర్చ్) నిర్వహిస్తున్నారు. రాత్రి వేళల్లో, తెల్లవారుజామున పెట్రోలింగ్‌ను మరింత తీవ్రతరం చేశారు. అనుమానాస్పద వాహనాలు, వ్యక్తుల కదలికలపై సీసీ కెమెరాల ద్వారా కంట్రోల్ రూమ్ నుంచి నిరంతరం నిఘా ఉంచారు. పాత నేరస్తుల కదలికలపై కూడా ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజల భద్రతే తమ మొదటి ప్రాధాన్యమని, నిబంధనలు అతిక్రమించే వారిపై, నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎస్పీ హెచ్చరించారు. ప్రజలు పోలీసులకు సహకరించి, శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు.

అమరావతి ఛాంపియన్‌షిప్ విజేత నెల్లూరు

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 30 :




అనంతపురం: 2వ ఎడిషన్ అమరావతి ఛాంపియన్‌షిప్--2026 ఇంక్లూసివ్ సౌత్ జోన్ ఇంటర్-డిస్ట్రిక్ట్ క్రికెట్ టోర్నమెంట్‌లో నెల్లూరు జట్టు విజేతగా నిలిచింది. అనంతపురంలోని =ణు క్రికెట్ గ్రౌండ్‌లో నిర్వహించిన ఈ పోటీల ముగింపు కార్యక్రమానికి అనంతపురం ఎంపీ శ్రీ అంబికా లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీ, బహుమతులు అందజేశారు.

ుఖ్వ-30/09/2026 మూడవరోజు మ్యాచ్ డిటేల్స్ - మొదటి మ్యాచ్ కర్నూల్ జం నెల్లూరు మ్యాచ్ మధ్య జరిగాయి. ఇందులో నెల్లూరు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. కర్నూలు టీమ్ 129/9 (20). కర్నూలు". తరువాత బాటింగ్ చేసిన నెల్లూరు 131/4 సాధించి నెల్లూరు బ్యాట్స్‌మన్ రాఖీ 50(35)సాధించాడు. నెల్లూరు టీమ్ విజయం సాధించింది - రాఖీ సాధించాడు. ఫైనల్ మ్యాచ్ నెల్లూరు జం కడప మ్యాచ్ మధ్య జరిగాయి. ఇందులో నెల్లూరు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది.కడప టీమ్ 68/10 (20).తరువాత బాటింగ్ చేసిన నెల్లూరు -71/6 సాధించింది నెల్లూరు విజయం సాధించింది.నెల్లూరు మనోహర్ 5 వికెట్స్ తీసుకొని మీవీ సాధించాడు. కార్యక్రమంలో ూజూ డిఫరెంట్లీ ఏబుల్డ్ క్రికెట్ కమిటీ సభ్యులు యడ్లపల్లి సూర్యనారాయణ, అనంతపురం దివ్యాంగుల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు డా. శంకర్ నారాయణ, డా. కుమార్, డా. సాయి, మాజీ వార్డు మెంబర్ సుభద్రమ్మ, ణజజ× సౌత్ ఇండియా కోఆర్డినేటర్ మధుసూదన్ నాయక్, ణజజూూ జాయింట్ సెక్రటరీ గండా కైలాసరెడ్డి, కొండా సత్య వరప్రసాద్, ణజూూూ అడ్మిన్ దీ. నాగరాజు, సూరుల్ హుదా, +. తేజ తదితరులు పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో దివ్యాంగ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీసి, రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపిక చేసే లక్ష్యంతో ఛాంపియన్‌షిప్ నిర్వహించినట్లు అనంతపురం జిల్లా దివ్యాంగుల క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి వెన్నపూస రోషిరెడ్డి తెలిపారు.

కరెంటు షాక్ తో మృతి చెందిన సాత్విక్ తల్లిదండ్రులకు 50 వేలు ఆర్థిక సహాయం అందజేసిన

-రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 30 :



ఉరవకొండలోని ఇంద్ర నగర్ కాలనీకి చెందిన సోము, మౌనిక గారి కుమారుడు సాత్విక్ ఈనెల 20వ తేదీ ఆదివారం కరెంట్ షాక్ తో మృతి చెందాడు. సాత్విక్ తల్లిదండ్రులకు బుధవారం రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ గారు ఉరవకొండలోని తమ కార్యాలయం నందు 50వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ కరెంట్ షాక్ తో మృతి చెందిన సాత్విక్ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందన్నారు.

ప్రజా సేవకై నిరంతరం పాటుపడుతున్న కంబాల

-రోజురోజుకు పెరుగుతున్న కంబాల క్రేజ్

-బీజేపీకి భారీ ఓటు బ్యాంక్ సంపాదిస్తున్న వైనం

-ప్రజాక్షేత్రంలో దూసుకుపోతున్న కంబాల

జగ్గంపేట సెప్టెంబర్ 30 (కదిలించే వార్త):





కంబాల శ్రీనివాసరావు జగ్గంపేట, రాజానగరం, పోలవరం, రాజమహేంద్రవరం నియోజకవర్గాలలో పరిచయం అవసరం లేని పేరు. విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ, రామసేన అధ్యక్షుడు గా సుపరిచితులు కంబాల శ్రీనివాసరావు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ని ఆదర్శంగా తీసుకోని కంబాల శ్రీనివాసరావు చేస్తున్న సేవాకార్యక్రమాలు కోకొల్లలు. కంబాల సాయం చేస్తే కన్నీరు మాయమైనట్టే. సేవ చేసే ఆ చేతికి అలుపు లేదు. భారతీయ జనతా పార్టీ తరపున రాష్ట్ర స్థాయిలో పదవి చేపట్టిన గర్వాన్ని దరిదాపులలోకి రానియ్యని నైజం ఆయనకే చెల్లింది. జగ్గంపేట, రాజానగరం, పోలవరం, రాజమహేంద్రవరం పలు నియోజకవర్గాలలో భారతీయ జనతా పార్టీకి ఓటు బ్యాంక్ పెంచిన సత్తా కంబాల శ్రీనివాసరావు కి దక్కుతుంది. హిందూ దేవాలయాలకు అధిక మొత్తంలో విరాళాలు ఇచ్చిన ఘనత కూడా కంబాల కు దక్కుతుంది. పలు వ్యాధుల బారిన పడిన కుటుంబాలకు కంబాల ఆసరా ఆ కుటుంబాలలో నూతన వెలుగుని నింపేదిగా ఉంటుంది.మహిళామణులను ఒక తోబుట్టువుగా చూసుకొంటూ,మహిళలకు ఒక అన్నగా ఒక తమ్ముడిగా అండగా ఉంటూ పట్టు చీరలు పంపిణి, శ్రావణమాసంలో వరలక్ష్మి బంగారు రూపులను సైతం అక్క చెల్లమ్మలకు ఉచితంగా పంపిణీ చేసే అయన మనుస్యులందు నీ కధ మహర్షి లాగా మారదా. ఈ మాసంలో జరిగిన వినాయక చవితి పర్వదినానికి గణేష్ మండపాల నిమిత్తం కంబాల శ్రీనివాసరావు ఇచ్చిన విరాళాలతో సరికొత్త రికార్డు సృష్టించారు. ఇలా అందరిని తన వారిగా అనుకోని అక్కున చేర్చుకోవడం ఒక్క కంబాల శ్రీనివాసరావుకే దక్కింది.ఆయన ఇంటి పేరు లోని మొదటి అక్షరం కం మాదిరిగానే ఆపద సమయంలో నా దగ్గరికి రండి... నా సహాయం పొందండి అని తెలియజేస్తుంది. ఇన్ని సేవకార్యక్రమాలు చేస్తున్న కంబాల తన మార్క్ రాజకీయం ప్రజలను విశేషంగా ఆకట్టుకొంటుంది. ఇలాంటి నాయకుడే కదా మనకు కావాల్సింది అని జనం అనుకొనేలా తన ముద్ర చూపిస్తున్నారు.భారతీయ జనతా పార్టీ తరపున అయన జగ్గంపేట, రాజానగరం, పోలవరం, నియోజకవర్గాలలో అయన విస్తృతంగా పర్యటిస్తున్నారు, సేవకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.వీటిలో ఏ నియోజకవర్గంలో ఆయనకు అవకాశం వచ్చిన సరిలేరుతన కెవ్వరు.. వేట నాదే ఆట నాదే...గెలిచే చోటు నాదే అనే విధంగా ఉంటుంది అయన విజయం... విజయడంక మొగిస్తారు.. ఢిల్లీ స్థాయిలో చక్రం తిప్పే స్థాయిలో ఉంటారు..

భారత ప్రభుత్వం, దక్షిణ ప్రాంత వ్యవసాయ యంత్రాల శిక్షణ, పరీక్షా సంస్థ, గార్లదిన్నె, అనంతపురం హిందీ పక్షోత్సవాల ఘనమైన ముగింపు వేడుకలు







అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 30 :

29 సెప్టెంబర్, న సంస్థలో హిందీ వక్షోత్సవాల ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి భారత ప్రభుత్వ సహకార మంత్రిత్వ శాఖకు చెందిన హిందీ సలహా కమిటీ సభ్యులు శ్రీ ఎన్. గైబువలి ముఖ్య అతిథిగా ఆహ్వానించబడ్డారు. సరస్వతీ దేవి ప్రార్థన మరియు సంప్రదాయ దీప ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. ముగింపు వేడుకలో భాగంగా హిందీలో వక్తృత్వము మరియు పాటల పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో మొత్తం 13 మంది అధికారులు మరియు ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. హిందీ మాట్లాడేవారి కోసం ఒకటి, మరొకటి హిందీ మాట్లాడనివారి కోసం గా విభజించి, ఈ పోటీలను రెండు వేర్వేరు విభాగాలుగా నిర్వహించారు. వేదికపై ఉన్న అధికారులు శ్రీ ప్రమోద్ యాదవ్, వ్యవసాయ ఇంజనీర్, శ్రీ రోహిత్ శ్రీవాస్తవ, వరిపాలనా అధికారి మరియు డాక్టర్ సందీప్ చుగ్, జూనియర్ అనువాద అధికారి ముఖ్య అతిథికి స్వాగతం వలికారు. సంస్థలో అధికార భాషకు సంబంధించిన పనులను ముఖ్య అతిథి ఎంతగానో ప్రశంసించారు. భారత ప్రభుత్వం హిందీలో పనిచేయడానికి వివిధ ప్రోత్సాహక పథకాలను అమలు చేస్తోందని, ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకొని వీలైనంత వరకు హిందీలోనే తమ అధికారిక కార్యకలాపాలు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర అధికారులలో శ్రీ డి.కె. నాథ్, ఫార్మ్ సూపరింటెండెంట్, శ్రీ ప్రణిత్ కిరణ్ గైకర్, వ్యవసాయ ఇంజనీర్, శ్రీ డి. వాసుకి కృష్ణ, ఆఫీస్ సూపరింటెండెంట్, ఉద్యోగులు మరియు శిక్షణార్థులు ఉన్నారు. కార్యక్రమం ముగింపులో, హిందీ పక్షోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి ముఖ్య అతిథి బహుమతులు అందజేసి, విజేతలందరినీ అభినందించారు.



స్థానిక ఎన్నికల్లో 2024 ఫలితాలను మించి విజయాలు సాధించాలి

-కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా సమష్టిగా పనిచేయాలి

-వైసీపీ ఫేక్ ప్రచారాన్ని గ్రామస్థాయి నుంచే తిప్పికొట్టాలి.. టిడిపి జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 30 :





రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాలను మించి తెలుగుదేశం పార్టీ, ఎన్డీఏ కూటమి అభ్యర్థులు ఘన విజయాలు సాధించేలా పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, బండారు శ్రావణిశ్రీ, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ప్రతినెల నాలుగో బుధవారం నిర్వహించే జిల్లా పార్టీ కార్యవర్గ సమావేశాన్ని బుధవారం అనంతపురంలోని టీడీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, బండారు శ్రావణి శ్రీ, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొని పార్టీ సంస్థాగత బలోపేతం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రతి గ్రామం, ప్రతి మండలం, ప్రతి క్లస్టర్ స్థాయిలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కూటమి అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు విభేదాలకు తావులేకుండా ఐక్యంగా పనిచేయాలని అన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన మద్దతును మరింత బలోపేతం చేసుకుని, స్థానిక సంస్థల ఎన్నికల్లో అంతకంటే మెరుగైన ఫలితాలు సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పార్టీ జిల్లా నాయకత్వం స్పష్టం చేసింది. ప్రతి నియోజకవర్గంలో స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. అదేవిధంగా వైసీపీ నేతలు చేస్తున్నారని టీడీపీ నాయకత్వం పేర్కొన్న తప్పుడు, ఫేక్ ప్రచారాన్ని గ్రామస్థాయి నుంచే సమర్థవంతంగా తిప్పికొట్టాలని సూచించారు. వాస్తవాలను ప్రజలకు వివరించడంతో పాటు, సోషల్ మీడియా వేదికగా కూడా తప్పుడు ప్రచారానికి దీటుగా సమాధానం ఇవ్వాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో పార్టీ కార్యకర్తలు చురుకుగా వ్యవహరిస్తూ ప్రజలతో నిరంతరం మమేకం కావాలని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని నాయకులు సూచించారు. స్థానిక ఎన్నికల నాటికి పార్టీ యంత్రాంగాన్ని పూర్తిస్థాయిలో సిద్ధం చేసి కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని పూల నాగరాజు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు విజి లాలెప్ప, వేలూరు రంగయ్య, బండి ఆదినారాయణ, పి కృష్ణకుమార్, కెబి మల్లిస్వామి, అధికార ప్రతినిధులు వసుపులేటి నాగరాజు, హెచ్‌డి కొల్లాపురప్ప, కాయల అనిల్‌కుమార్ యాదవ్, వై భూలక్ష్మి, మీడియా కో ఆర్డినేటర్ దబ్బర కుమారస్వామి నాయుడు, కార్యనిర్వాహక కార్యదర్శులు కంఠా దేవి, నూతేటి వెంకటేశులు, బోయ కవితా బొజ్జమ్మ, ఎస్ ఆనంద్ గోపాల్, చుక్కలూరు విజయలక్ష్మి, కార్యదర్శులు షామీర్ సాబ్, వేణుగోపాల్, కోసంకి గంగారాం, శింగాడి దేవదేవకి, చవ్వా కులశేఖరరెడ్డి, చాకలి ప్రకాష్, కార్యాలయ కార్యదర్శి వైఎండి తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

యువ క్రికెటర్లను గుర్తించడమే లక్ష్యం

-గుంతకల్ మొదటి నుంచీ అభివృద్ధి చెందుతున్న కేంద్రం -

-మచ్చా రామలింగారెడ్డి, చైర్మన్, ఆర్‌డిటి క్రికెట్ అభివృద్ధి కమిటీ

-గుంతకల్‌లో ఆర్‌డిటి గ్రామీణ క్రికెట్ ప్రతిభాన్వేషణ: 151 మంది ఎంపిక

గుంతకల్, కదిలించే వార్త, సెప్టెంబర్ 30 -





ఉమ్మడి అనంతపురం జిల్లా లో ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లను గుర్తించడమే లక్ష్యంగా ఆర్డిటి రూరల్ క్రికెట్ టాలెంట్ లక్ష్యమని జిల్లాలో ఎంతోమంది ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లు ఉన్నారని వారికి జాతీయస్థాయిలో ఉత్తమ క్రికెట్ శిక్షణను అందించి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి క్రికెటర్లు చేయాలన్న లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మచ్చా రామలింగారెడ్డి అన్నారు రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గుంటకల్ పట్టణంలోని రైల్వే మైదానం నందు రూరల్ క్రికెట్ టాలెంట్ కార్యక్రమం బుధవారం ఉదయం జరిగింది గుంతకల్ మొదటి నుంచీ అభివృద్ధి చెందుతున్న క్రికెట్ కేంద్రం అని ఆర్‌డిటి క్రికెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ మచ్చా రామలింగారెడ్డి అన్నారు. బుధవారం గుంతకల్ రైల్వే గ్రౌండ్‌లో అండర్-15 మరియు అండర్-18 వయసుల వారికి ఆర్‌డిటి గ్రామీణ క్రికెట్ ప్రతిభాన్వేషణ నిర్వహించగా, మొత్తం 151 మంది క్రీడాకారులు నమోదు చేసుకుని ఎంపికకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ, చిన్న వయసులోనే ప్రతిభను గుర్తించి, ఆర్‌డిటి అనంతపురంలోని ప్రత్యేక శిక్షకులచే వారికి శిక్షణ ఇస్తామని తెలిపారు. ఇప్పటివరకు మేము రెండు జిల్లాల్లో 10 కేంద్రాలకు చేరుకున్నాము, ఇంతమంది యువ క్రీడాకారులు ఎంపికకు హాజరవడం చూసి మేము చాలా ఉత్సాహంగా, సంతోషంగా ఉన్నాము. ముఖ్యంగా గుంతకల్‌లో ఆట అభివృద్ధికి మాకు సహాయం చేస్తున్న గుంతకల్ రైల్వే విభాగానికి మేము ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. గుంతకల్‌లో గులాం, శశావళి, దాదా ఖలందర్, కామిల్, షోయబ్, సలీం మాలిక్ వంటి ఎంతో మంది ప్రతిభావంతులైన ఆటగాళ్లు ఉన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని యువ ఆటగాళ్లను అభివృద్ధి చేయడం దీని లక్ష్యం. ఆటగాళ్లు ఉప కేంద్రాలకు వచ్చి క్రమం తప్పకుండా సాధన చేస్తారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిటి కోఆర్డినేటర్ కె. ప్రవీణ్, సీనియర్ ఆటగాడు దాదా ఖలందర్, సెలెక్టర్లు అహ్మద్ రఫీ, నరేంద్ర, విజయ్, ప్రశాంత్ రెడ్డి, ఏసీఏ కోచ్ షోయబ్, ఆర్‌డిటి కోచ్ ఇనాయతుల్లా తదితరులు పాల్గొని ప్రతిభాన్వేషణను ప్రారంభించారు.

గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ అరికట్టాలి.... టీకాల అధికారి ప్రసన్న భారతి

అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, సెప్టెంబర్ 30 :



సర్వైక్స్ క్యాన్సర్ నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు బాలికలు అందరికీ హెచ్ పి వి టీకా ఆవశ్యకత వివరించి, టీకాలు వేయాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాలు అధికారి డాక్టర్ ప్రసన్న భారతి పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని నాయక్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో బుధవారం క్యాన్సర్ అవగాహనకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హెచ్ పి వి టీకా ప్రాముఖ్యతను, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో టీకా కీలక పాత్రను వివరించారు. బాలికలకు సకాలంలో హెచ్ పి వి టీకా అందించడం ద్వారా భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ముప్పును తగ్గించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. టీకా తీసుకునే సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, టీకా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై వైద్యాధికారి బి. సుకుమార్ రెడ్డి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ సునీత, జిల్లా నర్సింగ్ అధికారి ప్రమీలా దేవి, సిబ్బంది, , ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే జెసి అష్మిత్ రెడ్డి







-ఎన్నికల్లో నిలబడే ప్రతి ఒక్కరి గెలుపు కోసం జెసి కుటుంబం కృషి చేస్తుంది
-మన తెలుగుదేశం పార్టీని ప్రతి గ్రామంలో ఎగురవేసేలా పనిచేద్దాం
-రాబోయే మూడేళ్లలో తాడిపత్రి నియోజకవర్గాన్ని కలిసి కట్టుగా పనిచేసి ఆదర్శంగా తీర్చిదిద్దుదాం ..
-గత వైసీపీ ప్రభుత్వంలో పెట్టిన అక్రమ కేసులను తీసివేయిస్తున్నాం

-తాడిపత్రి నియోజకవర్గం రాష్ట్రంలోనే ప్రత్యేకం : జిల్లా ఎన్నికల ఇంచార్జ్ ఏరాసు ప్రతాప్ రెడ్డి
-అభివృద్ధి సంక్షేమం టీడీపీతోనే సాధ్యం.. టీడీపీ జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు
-నియోజకవర్గంలోని అన్ని పంచాయతీలు, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీ, కౌన్సిలర్, చైర్మన్ అన్ని గెలవాలి: మాజీ ఎమ్మెల్యే జెసి

-తాడిపత్రి, కదిలించే వార్త, సెప్టెంబర్ 30 :

తెలుగుదేశం పార్టీ కోసం, జెసి కుటుంబం కోసం అహర్నిశలు పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలకు అభివృద్ధి చేయగలను అని నన్ను నమ్మి గెలిపించిన ప్రతి ఒక్కరికి ఋణపడి ఉండటమే కాకుండా ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే జెసి అష్మిత్ రెడ్డి పేర్కొన్నారు.. నేడు తాడిపత్రి నియోజకవర్గ స్థానిక ఎన్నికల విస్తృత స్థాయి సమావేశాన్ని తాడిపత్రి పట్టణంలోని జెసి స్వగృహం నందు నిర్వహించగా ముఖ్యఅతిథులుగా జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జ్, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు పాల్గొన్నారు. సమావేశం ముందు నాయకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు కి విగ్రహానికి పూలమాల నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు కౌన్సిలర్లు, టిడిపి కార్యకర్తలు నాయకులు జెసి అభిమానులు, అనుచరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసంపూర్తిగా ఉన్న స్టేడియం భవనాన్ని పరిశీలించిన మంత్రి





-ఇండోర్ స్టేడియంలో అప్పుడున్న ప్రభుత్వం 2017 సంవత్సరంలో పనులు ప్రారంభమయ్యాయని కానీ గత ప్రభుత్వంలో పనులను చేపట్టకుండా పూర్తిగా నిలిపి వేశారన్నారు. ఇప్పుడు పునర్నిర్మాణం చేపట్టేందుకు ఇండోర్ స్టేడియం భవన నిర్మాణాలను పరిశీలించారు
-క్రీడా మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది
-ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, కదిలించే వార్త, సెప్టెంబర్ 30:-

ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసంపూర్తిగా ఉన్న స్టేడియం భవనాన్ని బుధవారం రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ బుధవారం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు....జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో కలిసి ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్టేడియం, అలాగే అసంపూర్తిగా ఉన్న భవనాన్ని పరిశీలించారు. స్టడియం ప్రస్తుత పరిస్థితి, అసంపూర్తిగా ఉన్న నిర్మాణ పనులు, క్రీడాకారులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్రీడా రంగానికి అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరిచి, యువతకు మరింత ప్రోత్సాహం అందించే దిశగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అధికారులకు సూచించారు. ఉరవకొండ ప్రాంతంలో క్రీడాకారులకు మెరుగైన వసతులు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా, స్టేడియం నిర్మించడం జరిగిందన్నారు. యువతలో క్రీడా ప్రతిభను వెలికితీసి, గ్రామీణ ప్రాంతాల నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయికి క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో స్టేడియాన్ని పరిశీలించామన్నారు. కావున అధికారులు స్టేడియం లో జరుగుతున్న పనులు తృతీయ గతన పూర్తయ్యేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రివర్యులు వారికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఇండోర్ స్టేడియంలో 2017 సంవత్సరంలో పనులు ప్రారంభమయ్యాయని కానీ గత ప్రభుత్వంలో పనులను చేపట్టకుండా పూర్తిగా నిలిపి వేశారన్నారు. ఇప్పుడు పునర్నిర్మాణం చేపట్టేందుకు ఇండోర్ స్టేడియం భవన నిర్మాణాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎన్.ఎం. మంజుల, క్రీడా ప్రాధికార సంస్థ డీఈ, క్రీడా శిక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కృషి పట్టుదలతో ముందుకు వెళితే జీవితంలో విజయాలు సాధిస్తారు









-అధ్యాపకుడిగా మారిన మంత్రి పయ్యావుల కేశవ్
-అవమానాలను అవకాశాలుగా మలుచుకుంటే విజయాన్ని అందుకోవచ్చు..
-గ్రామీణ విద్యార్థులలో అపారమైన ప్రతిభ దాగి ఉంది మంత్రి పయ్యావుల కేశవ్
-యువత భవిత కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన మంత్రి

ఉరవకొండ, కదిలించే వార్త, సెప్టెంబర్ 30:-

విద్యార్థులు కృషి పట్టుదలతో ముందుకు వెళితే జీవితంలో విజయాలు సాధిస్తారని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు

గురువారం రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ గారు యువత భవిత కార్యక్రమం సందర్భంగా ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు....బీకాం ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల తరగతి గదిలోకి వెళ్లి మంత్రి పయ్యావుల కేశవ్... కొంతసేపు అధ్యాపకుడిగా మారి విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు జీవితానికి ఉపయోగపడే విలువైన విషయాలను బోధించారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని...వాటిని సాధించాలన్న కసి, పట్టుదల, కృషి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని మంత్రి సూచించారు. జీవితంలో ఎదురయ్యే అవమానాలు అపజయాలతో కుంగిపోకుండా... వాటినే విజయానికి మెట్లుగా మార్చుకోవాలని విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు. తాను కూడా పాఠశాల స్థాయిలో ఒక సందర్భంలో అవమానాన్ని ఎదుర్కొన్నానని... అయితే ఆ సంఘటనను సవాలుగా తీసుకుని కేవలం మూడు నెలల్లోనే తన సత్తా చాటుకున్నానని మంత్రి పయ్యావుల కేశవ్ విద్యార్థులతో తన అనుభవాలను పంచుకున్నారు."మనల్ని ఎవరైనా తక్కువగా అంచనా వేసినప్పుడు నిరుత్సాహపడకూడదు.అదే మనలోని ప్రతిభను నిరూపించుకునే అవకాశంగా భావించాలి" అంటూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు సైతం ప్రతిభలో ఎవరికీ తీసిపోరని... సరైన లక్ష్యం, కష్టపడే తత్వం ఉంటే జీవితంలో ఉన్నత శిఖరాలనుఅధిరోహించవచ్చని మంత్రి తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవసరమైన తాగునీరు, మరుగుదొడ్లు, ఇతర మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. మంత్రి పయ్యావుల కేశవ్ స్వయంగా తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మమేకమై...పాఠ్యాంశాలతో పాటు జీవిత పాఠాలను బోధించడం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపింది.విజయం అనేది అదృష్టంతో వచ్చేది కాదు... లక్ష్యం, కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో సాధించేది...అనే సందేశాన్ని విద్యార్థులకు అందిస్తూ మంత్రి పయ్యావుల కేశవ్ చేసిన ఈ ప్రేరణాత్మక బోధన ప్రత్యేకంగా నిలిచింది.

ఎస్సీ, ఎస్టీ ల సమస్యలు పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలి





-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్
-రెవెన్యూ అధికారులు ఎస్సీ, ఎస్టీల భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
-ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ
-ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోవాలి
-ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్

అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 30 :

జిల్లాలో ఎస్సీ, ఎస్టీ ల సమస్యలు పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధ్యక్షతన జిల్లా నిఘా మరియు పర్యవేక్షణ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో ఎస్సీ ఎస్టీల సమస్యలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. జిల్లాలో సామాజిక రుగ్మతలను సమూలంగా తొలగించడమే లక్ష్యంగా అధికారులు పారదర్శకంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించి ఎస్సీలకు ఎక్కడా అన్యాయం జరగకుండా చూడాలన్నారు. ఎస్సీల అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని రకాల అవకాశాలను కల్పిస్తోందని ఎక్కడ వారు అన్యాయానికి గురి కాకుండా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలన్నారు. పోలీస్, రెవెన్యూ, ప్రాసిక్యూషన్ విభాగాలు సమన్వయంతో పనిచేసి ఎస్సీ, ఎస్టీ వర్గాలపై నమోదయిన కేసుల్లో జాప్యాన్ని నివారించి సత్వర న్యాయం అందించాలన్నారు. అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వరం న్యాయం జరిగేలా పోలీసులతోపాటు సంబంధిత శాఖల అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబందించిన కేసులలో బాధితులకు న్యాయంతో పాటు త్వరితగతిన పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ...రెవెన్యూ అధికారులు ఎస్సీ, ఎస్టీల భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలన్నారు. జిల్లాలో ఎంతోమంది ఎస్సీలకు చెందిన పేదలు వున్నారు వీరికి సంబంధించిన భూ సమస్యలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గాల వారీగా రివ్యూ నిర్వహించి ఎస్సీల భూ సమస్యలు పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక కృషి చేయాలన్నారు. చిన్నచిన్న భూ సమస్యలు అధికారులు పరిష్కరించినట్లయితే బాధితులు ఎటువంటి గొడవలకు దిగే అవకాశం ఉండదన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ.... ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో సామాజిక రుగ్మతలను సమూలంగా తొలగించడమే లక్ష్యంగా అధికారులు పారదర్శకంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలన్నారు. ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని రకాల అవకాశాలను కల్పిస్తోందని ఎక్కడ వారు అన్యాయానికి గురి కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.

జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ.. జిల్లాలో నమోదైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి ఎలాంటి పక్షపాతం, జాప్యం లేకుండా విచారణ చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించిన ఎలాంటి సమాచారం అయినా తమ దృష్టికి తీసుకురావాలని సభ్యులను కోరారు. పలువురు డివిఎంసి సభ్యులు మాట్లాడుతూ.... జిల్లాలో డప్పు కళాకారులకు ఇచ్చే విధంగా ఉరుముల కళాకారులకు కూడా పెన్షన్ మంజూరు చేయాలన్నారు. నెలలో ఒకరోజు ఎస్సీ, ఎస్టీ పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించాలి. జిల్లాలో కొన్నిచోట్ల ఎస్సీలను దేవాలయాలలోకి ప్రవేశింపచేయలేదు ఈ సమస్య పరిష్కరించాలి. అంబేద్కర్ గురుకుల పాఠశాలలలో విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు కల్పించాలి. గ్రామపంచాయతీలలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు సక్రమంగా నెల నెల జీతాలు ఇవ్వాలి. ఎస్సీ మహిళలు అత్యాచారానికి గురైతే ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి పరిహారం ఇవ్వాలని డివిఎంసి సభ్యులు కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా గత సమావేశంలో వచ్చిన అంశాలు యాక్షన్ టేకెన్ రిపోర్టుపై కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, ఎస్సీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ అధికారులు, డివిఎంసి సభ్యులు చిన్నపెద్దన్న, గడ్డం ముత్యాలప్ప, వెంకటేష్, తిరుపాల్, ముసలయ్య, కృష్ణమూర్తి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటల సాగు పై అవగాహన కార్యక్రమం





అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 30 :

జిల్లాలో ఉద్యాన పంట సాగుపై అవగాహన పెంపొందించుకోవాలన్న ఉద్దేశంతో బుధవారం ఉదయం స్థానిక ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా మైదానం నుండి సప్తగిరి సర్కిల్ వరకు జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ట్రాక్టర్ ర్యాలీ ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి బిసి ధనుంజయ , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సాలు రెడ్డి, ఏపీ ఎమ్ఐపి ప్రొజెక్టర్ రఘునాథరెడ్డి , జిల్లా సమాచారశాఖ అధికారి బాలకొండయ్య, వలువురు రైతులు, విద్యార్థులు వ్యవసాయ మరియు ఉద్యాన అధికారులు గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు మైక్రో ఇరిగేషన్ ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారి ధనుంజయ మాట్లాడుతూ అక్టోబర్ 2న గౌరవ గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు శ్రీమతి నిర్మల సీతారామన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మదనపల్లిలో ప్రారంభిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో అవగాహన కార్యక్రమం లో భాగంగా గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్ట్ ఈ రాయలసీమ ప్రాంతంలో 10 జిల్లాలలో మొదలు కాబోతున్నదని ఈ కార్యక్రమం రైతులకు ఎంతగానో ఉపయోగపడివారు లబ్ధి పొందే అవకాశం ఉంటుందన్నారు. సుమారు లక్ష కోట్ల అభివృద్ధి ప్రణాళికతో రాయలసీమకు మంచి భవిష్యత్తు రానున్నట్లు పేర్కొన్నారు.

అక్టోబర్ 10లోగా రేషన్ కార్డుల వ-ఖ్జ, మొబైల్ నంబర్ నవీకరణ పూర్తి చేయాలి

- జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



శ్రీ సత్యసాయి జిల్లా జాయ

పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త,సెప్టెంబర్,30:

శ్రీ సత్యసాయి జిల్లాలోని రేషన్ కార్డుదారులు తమ వ-ఖ్జ నమోదు మరియు ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ నంబర్ అప్‌డేట్ ప్రక్రియను అక్టోబర్ 10వ తేదీలోగా తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు 16,31,524 యూనిట్లకు వ-ఖ్జ పూర్తవ్వగా, ఇంకా 50,736 (2.93%) యూనిట్లు పెండింగ్‌లో ఉన్నాయి. కార్డుదారులు తమ సమీపంలోని రేషన్ డిపో (FP Shop) లేదా సచివాలయం ఎంప్లాయ్ మొబైల్ యాప్ ద్వారా అక్టోబర్ 10లోగా వ-ఖ్జ పూర్తి చేసుకోకపోతే రేషన్ కార్డు రద్దవుతుందని హెచ్చరించారు. అలాగే జిల్లాలో ఉన్న 5,81,543 రైస్ కార్డులలో కేవలం 2,18,830 కార్డులకు మాత్రమే మొబైల్ నంబర్ లింక్ అయిందని, ఇంకా 3,62,713 (62.37%) కార్డులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. లబ్ధిదారులు తమ ఆధార్‌కు లింక్ అయిన యాక్టివ్ మొబైల్ నంబర్‌ను రేషన్ డీలరుకు లేదా తహసీల్దార్ కార్యాలయంలోని సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ (CSDT) కు అందించాలని సూచించారు. సమస్యలు ఉంటే 085552 88566 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చని తెలిపారు.

హిందూపురంలో ఘనంగా 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్ -- రాయలసీమ రైజింగ్' ట్రాక్టర్ ర్యాలీ

- పాల్గొన్న శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



హిందూపురం, కదిలించే వార్త,సెప్టెంబర్,30:

రాయలసీమ ప్రాంతాన్ని ఉద్యాన పంటల ఉత్పత్తి, ప్రాసెసింగ్, విలువ జోడింపు,కోల్డ్‌చైన్ మరియు అంతర్జాతీయ ఎగుమతులకు ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా చేపట్టిన "గ్లోబల్ హార్టికల్చర్ హబ్ -- రాయలసీమ రైజింగ్" కార్యక్రమంపై రైతుల్లో, ప్రజల్లో సమగ్ర అవగాహన కల్పించేందుకు బుధవారం హిందూపురం పట్టణంలో భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై, ఎంజీఎం (వీ+వీ) గ్రౌండ్ నుంచి ర్యాలీని ప్రారంభించారు. ఉద్యాన శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్న ఈ ర్యాలీ పట్టణ వీధుల గుండా ఉత్సాహంగా సాగింది. రాయలసీమలో ఉన్న అనుకూలమైన వాతావరణం, ఉద్యాన పంటల సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుని రైతులకు స్థిరమైన, లాభదాయకమైన ఆదాయం అందించడం.మైక్రో ఇరిగేషన్ (బిందు, తుంపర సేద్యం), రక్షిత సాగు (పాలీహౌస్/షేడ్‌నెట్) మరియు ఉద్యాన రంగంలో సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా అందుబాటులోకి తెవడం.పంటల అనంతర నిర్వహణ, కోల్డ్‌చైన్ నెట్‌వర్క్, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు ద్వారా ఉత్పత్తులను దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానించడం. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... "రాయలసీమ ఉద్యాన రంగ సామర్థ్యాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లడమే గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రధాన ఉద్దేశం. విత్తనం నాటిన దగ్గర నుంచి పంట మార్కెటింగ్, ప్రాసెసింగ్, విలువ జోడింపు వరకు ప్రతి దశలోనూ రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది. రైతులు పాత పద్ధతులను వదిలి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకుని ఉద్యాన రంగ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి జయకుమార్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య, మండల ఉద్యాన అధికారి మహేష్ నాయక్, మండల వ్యవసాయ అధికారి సురేంద్ర నాయక్, ఆర్.ఎస్.కే సిబ్బంది మరియు స్థానిక రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఉద్యాన పంటల సాగుపై కళాజాత చైతన్య ప్రచార కార్యక్రమాలు

పుట్టపర్తి, కదిలించే వార్త, సెప్టెంబర్ 30:-

రాయలసీమ ,ప్రకాశం, మార్కాపురం ప్రాంతాలను భారతదేశంలోనే అత్యంత కీలకమైన గ్లోబల్ హార్టికల్చర్ హబ్ గా (ప్రపంచ ఉద్యాన కేంద్రం) రూపాంతరం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ బృహత్తర ప్రాజెక్టు ప్రాముఖ్యతను, ప్రతిపాదిత ప్రణాళికలను ప్రజలు, రైతులు, యువతకు విస్తృతంగా అవగాహన కల్పించేందుకు రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాలు శాఖ ఆధ్వర్యంలో ఉద్యాన శాఖ సమన్వయంతో కళాజాత బృందాల ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో క్షేత్రస్థాయి లో ప్రణాళిక బద్ధంగా రూపొందించిన ఆయా గ్రామాలలో ప్రజా చైతన్య అవగాహన కార్యక్రమాలు రోజువారీగా చేవట్టడం జరిగింది. సత్య సాయి జిల్లా వ్యాప్తంగా అక్టోబర్ 01 నుండి అక్టోబర్ 10 వరకు ప్రతిరోజు సాయంత్రం ఉద్యాన శాఖ క్లస్టర్లలోని గ్రామాలలో కార్యక్రమాలు జరుగుతాయి. అందువల్ల ఈ ప్రచార అవగాహన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరడమైనది. ఈ నేపథ్యంలో జిల్లాలో హార్టికల్చర్ హబ్ అభివృద్ధి చెందే దిశగా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఉద్దేశంతో జిల్లాలోని అన్ని నియోజకవర్గ పరిధిలో ఆయా మండలాలలో ప్రతిరోజు రెండు గ్రామాలు చొప్పున కళాబృందాలు పర్యటించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. 1-10-2026 వ తేదీ బుల్లసముద్రం, హలుకూరు 2-10-2026 కోడిపల్లి, కొంకల్లు 3-10-2026 కల్లూరు, వీరాపురం 4-10-2026 రామాపురం, పోలే పల్లె 5-10-2026 ప్యాదిండి,తగరకుంట 6-10-2026 సిద్దరాంపురం, బండ్లపల్లి 7-10-2026 గొట్లూరు, సంజీవపురం 8-10-2026 జోన్నలకొత్తపల్లి, తాడిమర్రి 9-10-2026 మొహమ్మదాబాద్, కలసముద్ర 10-10-2026 మర్రికోమ్మదిన్నె, తలవుల పై గ్రామాలలో ఉద్యాన పంటల సాగుపై కళాజాత చైతన్య ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ ప్రచార అవగాహన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరడమైనది.

బిజినెస్

కేంద్రం కీలక నిర్ణయం...
చిన్న పొదుపు పథకాలపై వడ్డీ రేట్లు యథాతథం



చిన్న మొత్తాల పొదుపు పథకాలపై పెట్టుబడి పెట్టే వారికి కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. 2026-27 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికి (అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31, 2026 వరకు) వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దీంతో గత త్రైమాసికంలో అమలైన వడ్డీ రేట్లే మరో మూడు నెలల పాటు కొనసాగనున్నాయి. ఈ నిర్ణయంతో పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్)పై వడ్డీ రేటు 7.1 శాతం వద్ద స్థిరంగా ఉండనుంది. ఇక సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ (ఎస్‌సీఎస్ఎస్), సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎస్వై) పథకాలపై అత్యధికంగా 8.2 శాతం వడ్డీ లభించనుంది. అదేవిధంగా, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ (ఎన్ఎస్‌సీ)పై 7.7 శాతం, కిసాన్ వికాస్ పత్ర (కేవీపీ)పై 7.5 శాతం వడ్డీ రేటు కొనసాగుతాయి. వీటితో పాటు పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లపై కూడా పాత వడ్డీ రేట్లే వర్తించనున్నాయి. ప్రభుత్వ సెక్యూరిటీల (+-ంపఎం) రాబడులకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ప్రతి త్రైమాసికానికోసారి ఈ వడ్డీ రేట్లను సమీక్షిస్తుంది. అయితే, దీనిపై తుది నిర్ణయం తీసుకునే అధికారం ప్రభుత్వం వద్దే ఉంటుంది. గతేడాది డిసెంబర్‌లో కొన్ని పథకాలపై వడ్డీ రేట్లను స్వల్పంగా సవరించినప్పటికీ, అప్పటి నుంచి మెజారిటీ పథకాలపై రేట్లను స్థిరంగానే కొనసాగిస్తున్నారు. ఎటువంటి రిస్క్ లేకుండా స్థిరమైన, ప్రభుత్వ హామీ కలిగిన రాబడిని ఆశించే పెట్టుబడిదారుల నుంచి ఈ చిన్న మొత్తాల పొదుపు పథకాలకు విశేష ఆదరణ లభిస్తోంది.

వండర్‌ఫుల్‌గా వర్క్‌ప్లేస్‌లు.. హ్యాపీ స్పేసెస్ ఇండియాకు పదేళ్లు

ముంబై: హ్యాపీ స్పేసెస్ ఇండియా డిజైన్ స్టూడియో.. దేశవ్యాప్తంగా తన ప్రత్యేకత చాటుకుంటున్నది. ఎన్నో సంస్థలకు వర్క్‌ప్లేస్‌లను అందంగా రూపొందించిన ఆ సంస్థకు ఇప్పుడు పదేళ్లు నిండాయి. వివిధ రకాల కంపెనీలను ఆకర్షణీయంగా మార్చిన ఘనత ఆ కంపెనీకి దక్కుతోంది. పని ప్రదేశాలను కొత్త అందాలతో తీర్చిదిద్దతూ.. ఆయా కంపెనీ ఉద్యోగుల్లో తమ కళాత్మక సందేశాలతో ఉత్తేజాన్ని నింపుతోంది. సుమారు 16 నగరాల్లోని దాదాపు 2.5 మిలియన్ల చదరపు అడుగుల విస్తీర్ణంలోని వర్క్‌ప్లేస్‌లను సుందరీకరణ చేసింది ఆ సంస్థ. ఎన్నో ప్రఖ్యాత కంపెనీలకు వర్క్‌ప్లేస్‌లను డిజైన్ చేసింది హ్యాపీ స్పేసెస్ ఇండియా. టాటా కెమికల్స్, రోల్స్ రాయ్స్, డీ బీర్స్, క్రిసెల్, జైడస్, గోద్రేజ్, ఆంబిట్, ఎస్కేఎఫ్, గ్రీవ్స్ కాటన్, ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్, ఆమ్‌డాకన్, బ్రిడ్జ్‌స్టోన్ లాంటి కంపెనీలు హ్యాపీ స్పేసెస్ ఇండియా డిజైన్ చేసిన వర్క్‌ప్లేస్‌లనే వాడుతున్నాయి. హ్యాపీ స్పేసెస్ ఇండియా డిజైన్ స్టూడియోను ఎలిగ్జిర్ ఇంటిగ్రేటెడ్ బ్రాండ్‌కామ్ స్థాపించింది. 2016లో గణేశ్ గడ్కే ఆ సంస్థను స్థాపించారు. కో ఫౌండర్‌గా పల్లవి గడ్కే కొనసాగుతున్నారు.

ఏటీఎం లావాదేవీల నుంచి ఎల్పీజీ సబ్సిడీ వరకు..
అక్టోబర్ 1 నుంచి కొత్త రూల్స్

అక్టోబర్ 1 నుంచి అమల్లోకి రానున్న పలు ఆర్థిక మార్పులు

రూ.2000 దాటిన వ్యాపార యూపీఐ లావాదేవీలపై కొత్త ఫ్రేమ్‌వర్క్

సబ్సిడీ ఎల్పీజీ సిలిండర్ కోసం బయోమెట్రిక్ ఆధార్ తప్పనిసరి

ఎస్‌బీఐ శాలరీ ఖాతాదారులకు ఏటీఎం ఉచిత లావాదేవీల పరిమితిలో కోత

పన్ను చెల్లింపుదారులకు గడువు పొడిగించిన సీబీడీటీ



అక్టోబర్ నెల గురువారం నుంచి ప్రారంభం కానుండగా, సామాన్యుల ఆర్థిక కార్యకలాపాలపై ప్రభావం చూపే పలు కీలక నిబంధనలు అమల్లోకి రానున్నాయి. బ్యాంకింగ్, పన్నులు, పొదుపు పథకాలు, వంటగ్యాస్ వంటి అనేక రంగాల్లో ఈ మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఈ నేపథ్యంలో వినియోగదారులు, పన్ను చెల్లింపుదారులు ఈ కొత్త నియమాలపై అవగాహన కలిగి ఉండటం చాలా అవసరం.

యూపీఐ, పన్నుల విధానాల్లో మార్పులు

ఈ మార్పులలో ముఖ్యంగా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ)కి సంబంధించి కొత్త నిబంధన అమల్లోకి వస్తోంది. రూ.2,000 మించిన వ్యాపార (మర్చంట్) లావాదేవీలపై కొత్త 'మర్చంట్ డిస్కౌంట్ రేట్' (ఎండీఆర్) ఫ్రేమ్‌వర్క్‌ను వర్తింపజేయనున్నారు. అయితే, ఈ ఛార్జీలను వినియోగదారుల నుంచి వసూలు చేయబోరని, వ్యక్తిగత లావాదేవీలు యథావిధిగా ఉచితంగానే కొనసాగుతాయని స్పష్టతనిచ్చారు. మరోవైపు, పన్ను చెల్లింపుదారులకు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) ఊరట కల్పించింది. 2026-27 అసెస్‌మెంట్ సంవత్సరానికి గాను, ట్యాక్స్ ఆడిట్ రిపోర్ట్ దాఖలు గడువును అక్టోబర్ 21కి, ఆదాయపు పన్ను రిటర్నుల (ఐటీఆర్) ఫైలింగ్ గడువును నవంబర్ 21కి పొడిగించింది.

ఎల్పీజీ, ఎస్‌బీఐ ఏటీఎం నిబంధనలు

గృహ వినియోగదారులకు సంబంధించి ఎల్పీజీ సిలిండర్ బుకింగ్‌లో కీలక మార్పు రాబోతోంది. అక్టోబర్ 1 నుంచి సబ్సిడీ ధరపై గ్యాస్ సిలిండర్ పొందాలంటే తప్పనిసరిగా బయోమెట్రిక్ ఆధార్ అథెంటికేషన్ పూర్తి చేయాలి. ఈ ప్రక్రియ పూర్తి చేయని వారు మార్కెట్ ధరకు సిలిండర్‌ను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) కూడా తన నిబంధనలను సవరించింది. శాలరీ ప్యాకేజీ ఖాతాదారులకు ఇతర బ్యాంకుల ఏటీఎంలలో అందించే నెలవారీ ఉచిత లావాదేవీల సంఖ్యను 10 నుంచి 5కి తగ్గించింది. ఈ పరిమితి ఆర్థిక, ఆర్థికేతర లావాదేవీలు రెండింటికీ వర్తిస్తుంది. 'బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్' (బీఎస్‌బీడీ) ఖాతాలకు నెలకు నాలుగు ఉచిత నగదు విత్‌డ్రాలు కొనసాగుతాయి. ఆ తర్వాత చేసే ప్రతి విత్‌డ్రాపై రూ.15తో పాటు జీఎస్‌టీ విధిస్తారు.

ఇతర కీలక మార్పులు

వీటితో పాటు, ప్రవాస భారతీయుల నుంచి ఆస్తులు కొనుగోలు చేసేవారు టీడీఎస్ కోసం ప్రత్యేకంగా ఫారం బదులు ఫారం ఉపయోగించుకోవచ్చు. 'నేషనల్ పెన్షన్ సిస్టమ్' (ఎన్‌పీఎస్)లో కొత్తగా చేరేవారికి రూ.200 ఆన్‌బోర్డింగ్ ఛార్జీ అమల్లోకి వస్తుంది. కాగా, ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ సమావేశం అక్టోబర్ 5 నుంచి 7 వరకు జరగనుంది. వడ్డీ రేట్లపై నిర్ణయాన్ని అక్టోబర్ 7న ప్రకటించనున్నారు. గత సమావేశంలో రెపో రేటును 5.25 శాతం వద్ద యథాతథంగా ఉంచిన విషయం తెలిసిందే.° వస్తుంది. కాగా, ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ సమావేశం అక్టోబర్ 5 నుంచి 7 వరకు జరగనుంది. వడ్డీ రేట్లపై నిర్ణయాన్ని అక్టోబర్ 7న ప్రకటించనున్నారు. గత సమావేశంలో రెపో రేటును 5.25 శాతం వద్ద యథాతథంగా ఉంచిన విషయం తెలిసిందే.

నో 'నో యూపీఐ డే'.. అక్టోబర్ 2న ఎప్పట్లాగే యూపీఐ సేవలు..!

యూపీఐ లావాదేవీలపై ప్రతిపాదించిన ఎండీఆర్ ఛార్జీకి వ్యతిరేకంగా అక్టోబర్ 2న చేపట్టతలపెట్టిన 'నో యూపీఐ డే రద్దయ్యింది. వ్యాపార సంఘాలు తమ నిరసన కార్యక్రమాన్ని విరమించుకున్నాయి. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో బుధవారం జరిగిన సమావేశం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు 20 మంది వ్యాపార ప్రతినిధులు నిర్మలా సీతారామన్‌ను కలిశారు. రూ.2,000 కు మించిన మర్చంట్ యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం ఫీజు విధించే ప్రతిపాదనపై వారు ఆందోళన వ్యక్తంచేశారు. ఈ ఛార్జీతో చిన్న, మధ్య తరహా వ్యాపారాలపై భారం పెరుగుతుందని తెలిపారు. డిజిటల్



చెల్లింపుల వినియోగం కూడా ప్రభావితమయ్యే అవకాశం ఉందని చెప్పారు. చాందినీ చౌక్ ఎంపీ, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ఖండేల్‌వాల్ నేతృత్వంలో ఈ ప్రతినిధి బృందం సమావేశమైంది. ప్రతిపాదిత ఛార్జీపై స్పష్టత ఇవ్వాలని ఆ ప్రతినిధి బృందం కోరింది. వ్యాపారుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. సమావేశం తర్వాత ఖండేల్‌వాల్ మాట్లాడుతూ.. కేంద్రంతో చర్చలు సానుకూలంగా జరిగాయని తెలిపారు. వ్యాపారులు లేవనెత్తిన అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తుందన్న భరోసా లభించిందన్నారు. దాంతో అక్టోబర్ 2న తలపెట్టిన నిరసనను ఉపసంహరించుకున్నట్లు చెప్పారు.

స్పోర్ట్స్

నాలుగొందలు సరిపోలె..
గిల్ డబుల్ సెంచరీతో టీమిండియా అలవోక విజయం..!

గువాహటిలో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్(223 నాటౌట్) రికార్డు డబుల్ సెంచరీతో రెచ్చిపోయాడు. వెస్టిండీస్ నిర్దేశించిన 406 పరుగుల భారీ ఛేదనలో ఓపెనర్ రోహిత్ శర్మ(101) శతకంతో కదంతొక్కగా.. సారథి గిల్ ద్విశతకంతో విరుచుకుపడ్డాడు. విండీస్ బౌలర్లకు వణుకుపుట్టిస్తూ బౌండరీలతో చెలరేగిన అతడితో రుతురాజ్ గైక్వాడ్(31 నాటౌట్) ఆఖరి దాకా నిలబడ్డాడు. కొండంత లక్ష్యాన్ని కరిగించి.. 8 వికెట్ల తేడాతో గెలుపొందిన టీమిండియా మరో మ్యాచ్ ఉండగానే సిరీస్‌ను కైవసం చేసుకుంది. వెస్టిండీస్‌తో మూడు వన్డేలసిరీస్‌లో అదిరే బోణీ కొట్టిన టీమిండియా రెండో మ్యాచ్‌లో రికార్డు లక్ష్యాన్ని ఉఫ్‌మనిపించింది. టాపార్డర్‌లో ముగ్గురు సెంచరీలో భారత్‌కు 406 పరుగులతో సవాల్ విసిరిన విండీస్ బౌలర్ల వైఫల్యంతో కంగుతిన్నది. రికార్డు ఛేదనలో ఓపెనర్ రోహిత్ శర్మ(101) బ్యాట్ ఝుళిపిస్తూ శతకంతో మెరవగా.. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(223 నాటౌట్) శివతాండవం చేశాడనుకో. దొరికిన బంతిని దొరికినట్టు బౌండరీకి పంపిన గిల్, హిట్‌మ్యాన్ తొలి వికెట్‌కు ఏకంగా 255 పరుగులతో గెలుపు పునాది వేశారు. ఈ ఫార్మాట్లో 35వ శతకం తర్వాత రోహిత్ ఔటయ్యాక విరాట్ కోహ్లీ(29 నాటౌట్)తో ఇన్నింగ్స్ నిర్మించిన సారథి.. వన్డేల్లో రెండో డబుల్ సెంచరీ సాధించాడు. 117 బంతుల్లోనే రెండో ద్విశతకం సాధించిన అతడు.. ఇషాన్ కిషన్ పేరిట ఉన్న రికార్డును బద్దలు కొట్టాడు. కోహ్లీ వెనుదిరిగినా ఆఖరి వరకూ క్రీజులో నిలిచిన



గిల్ భారత్‌కు 8 వికెట్ల విజయాన్ని కట్టబెట్టాడు. వన్డే చరిత్రలో ఐదు సెంచరీలు నమోదైన మ్యాచ్‌లో భారీ విజయంతో మరో గేమ్ ఉండగానే టీమిండియా సిరీస్‌ను ఒడిసిపట్టింది.

టాపార్డర్ శతకోత్సవం

స్వదేశంలో వరసగా రెండో వన్డేలోనూ భారత బౌలర్లు తేలిపోయారు. గువాహటిలో వెస్టిండీస్ బ్యాటర్లను నిలువరించలేక భారీగా పరుగులు సమర్పించుకున్నారు. భీకర ఫామ్ కొనసాగిస్తూ ఓపెనర్ జాన్ క్యాంప్‌బెల్(101) వేగంతమైన సెంచరీతో దడ పుట్టించగా.. ఆపై కెప్టెన్ షాయ్ హోప్(104), అమిర్ జంగూ(114)లు సైతం ధనాధన్ ఆటతో సెంచరీలు సాధించారు. క్రీజునంటుకున్న ఈ జోడీ వికెట్ తీసే టీమిండియా బౌలర్ కరువవ్వగా విండీస్ స్కోర్ బోర్డు పరుగులు పెట్టింది. ఈ ముగ్గురి వీరకొట్టుడుతో విండీస్ స్కోర్ 38 ఓవర్లకే మూడొందలు దాటింది. ఆఖర్లో రోస్టన్ ఛేజ్(29 నాటౌట్) మెరుపులతో పర్యాటక జట్టు శు

వన్డేల్లో రోహిత్ మరో ఘనత..
12వేల పరుగులతో మూడో ర్యాంక్..!



భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ మరో ఘనత సాధించాడు. గువాహటి వన్డేల్లో అర్ధశతకంతో మెరిసిన హిట్‌మ్యాన్ వన్డేల్లో 12వేల పరుగుల క్లబ్‌లో చేరాడు. ఈ ఫార్మాట్‌లో అత్యధిక పరుగులు సాధించిన మూడో ఇండియన్‌గా రోహిత్ రికార్డు నెలకొల్పాడు. ఈ డాషింగ్ ఓపెనర్ 282 ఇన్నింగ్స్‌ల్లో ఈ మైలురాయికి చేరుకోగా.. విరాట్ కోహ్లీ 242తో అతడి కంటే ముందున్నాడు. వచ్చే ఏడాది వరల్డ్‌కప్ ఆడడమే లక్ష్యంగా సాగుతున్న రోహిత్ శర్మ వన్డేల్లో కీలక మైలురాయిని అందుకున్నాడు. తన ఫామ్‌పై వస్తున్న విమర్శలను తిప్పికొడుతూ గువాహటి వన్డేలో అర్ధ శతకంతో కదం తొక్కిన రోహిత్ 12వేల పరుగులు పూర్తి చేసుకున్నాడు. వెస్టిండీస్ బౌలర్లను ఉతికేసి.. 73 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద హిట్‌మ్యాన్ ఈ ఘనత సొంతం చేసుకున్నాడు. తద్వారా వన్డేల్లో సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ అనంతరం అత్యధిక పరుగులు చేసిన మూడో భారతీయుడిగా రోహిత్ గుర్తింపు సాధించాడు. తిరువనంతపురంలో కోహ్లీ 15వేల పరుగుల వీరుడిగా అవతరించగా.. ఇప్పుడు రోహిత్ 12వేల రన్స్‌తో అభిమానులను అలరించాడు. ఇన్నింగ్స్‌ల పరంగా చూస్తే.. రోహిత్ 282 తీసుకోగా.. కోహ్లీ 242 ఇన్నింగ్స్‌ల్లో ఈ మైలురాయిని అధిగమించాడు. వన్డేల్లో పన్నెండు వేల రన్స్ కొట్టేందుకు మాస్టర్ బ్లాస్టర్ సచిన్‌కు 300 ఇన్నింగ్స్‌లు, రికీ పాంటింగ్(ఆస్ట్రేలియా)కు 314, కుమార సంగక్కర(శ్రీలంక)కు 336 ఇన్నింగ్స్‌లు పట్టింది. ఇన్నింగ్స్‌ల పరంగా చూస్తే.. రోహిత్ 282 తీసుకోగా.. కోహ్లీ 242 ఇన్నింగ్స్‌ల్లో ఈ మైలురాయిని అధిగమించాడు. వన్డేల్లో పన్నెండు వేల రన్స్ కొట్టేందుకు మాస్టర్ బ్లాస్టర్ సచిన్‌కు 300 ఇన్నింగ్స్‌లు, రికీ పాంటింగ్(ఆస్ట్రేలియా)కు 314, కుమార సంగక్కర(శ్రీలంక)కు 336 ఇన్నింగ్స్‌లు పట్టింది.

అంతర్జాతీయ క్రికెట్‌కు ఐర్లాండ్ ఆల్‌రౌండర్ వీడ్కోలు..!

ఐర్లాండ్ ఆల్‌రౌండర్ సిమి సింగ్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. భారత్ నుంచి వలస వెళ్లి ఐరిష్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన సిమి.. 39 ఏళ్ల వయసులో రిటైర్మెంట్ ప్రకటించాడు. రెండేళ్ల క్రితం తీవ్ర అనారగ్యంతో బాధపడిన అతడు.. ఈమధ్యే పూర్తిగా కోలుకున్నాడు. కానీ, కుర్రాళ్ల నుంచి పోటీ ఎక్కువవ్వడం, వయసు పైబడడంతో పునరాగమనం అసాధ్యమని తెలిసి మంగళవారం హఠాత్తుగా ఆటకు అల్విదా చెప్పేశాడు. అంతర్జాతీయ క్రికెట్ నుంచి ఐర్లాండ్ ఆటగాడు సిమి సింగ్ రిటైరయ్యాడు. భారత్ నుంచి 19 ఏళ్ల వయసులో ఆ దేశం వెళ్లిన సిమి.. క్రికెటర్‌గా రాణించాడు. 2017లో అరంగేట్రం చేసిన సిమి.. వీడ్కోలు మ్యాచ్ లేకుండానే తొమ్మిదేళ్ల కెరీర్‌ను ముగించాడు. నాలుగేళ్ల క్రితం టీ20 వరల్డ్‌కప్ ఆడిన ఆ ఆల్‌రౌండర్ 2021లో ఐసీసీ పురుషుల వన్డే జట్టులో చోటు



సంపాదించాడు. 29 ఏళ్లకు డెబ్యూ క్యాప్ అందుకొని న్యూజిలాండ్‌పై తొలి మ్యాచ్ ఆడిన సిమి.. ఐర్లాండ్ తరఫున 88 మ్యాచ్(35 వన్డేలు, 53 టీ20లు)లు ఆడాడు. బంతితో రాణించి 83 వికెట్లు తీసిన అతడు 2021లో దక్షిణాఫ్రికా అజేయ శతకం సాధించాడు. ఆ మ్యాచ్‌లో సఫారీలపై ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన వన్డే సెంచరీ బాదిన తొలి ఆటగాడిగా సిమి చరిత్ర సృష్టించాడు. క్రికెట్ కెరీర్ కొనసాగుతున్న సమయంలోనే సిమి సింగ్ అనారోగ్యానికి గురయ్యాడు. 2024లో అతడు కాలేయ మార్పిడి చేయించుకున్నాడు. ఇటీవలే పూర్తిగా కోలుకున్నాడు. ప్రస్తుతం అతడికి 39 ఏళ్లు. దాంతో.. ఇక పునరాగమనం కష్టమే అనుకున్న